ప్రతినిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గుతేలుస్తూ సమకాలిన అంశాలను విశ్లేషణతో ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు(అడ్వర్టైస్‌మెంట్స్ ) కొరకు సంప్రదించండి.

Publisher & Editior:9391690609,office:7893003409

aksharamtsnews@gmail.com https://www.facebook.com/aksharamnewspaper/ https://epaper.aksharamtelugudaily.com/

www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 21 నవంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12+12 సంపుటి : 06 సంచిక : 244 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఆటోలకు పర్మిట్ ఫీజులు రద్దు

ప్రభుత్వ ఉద్యోగులుగా ఆర్టీసీ కార్మికులు

ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్

2లో..



## కాంగ్రెస్‌కు ఓటేస్తే కటిక చీకట్లే

అన్నదాతల ఆత్మహత్యలు, నీళ్ల కోసం బాధలు

కరెంట్‌కు గోస.. వ్యవసాయానికి తండ్లాట

దవాఖానల్లోకి పందులు, పందికొక్కులు

మందులు కూడా దొరకని దుస్థితి వస్తది

ఉప్పునీళ్ల గజ్వేల్‌లో ఇప్పుడు గోదావరి నీళ్లు

నాడు కాన్పుకు 50 వేలు..నేడు ఉచిత కాన్పు

జయశంకర్ సారును కించపరిచిన రేవంత్

దుబ్బాక, గజ్వేల్ రోడ్‌షోలో మంత్రి హరీశ్



## కాంగ్రెస్‌ది భూమాతనా.. భూ మేతనా?

ఆటోలకు ఫిట్‌నెస్ చార్జీలు రద్దు

ఆటో కార్మికుల పర్మిట్ ఫీజులూ మాఫీ చేస్తాం..

రాష్ట్రంలో4.5 లక్షల మందికి తొలగనున్న భారం

గవర్నర్ కారణంగానే ఆర్టీసీ బిల్లులో జాప్యం

గెలువంగనే కార్మికుల రెగ్యులరైజేషన్ పూర్తి

పేదలందరికీ ఇండ్లు.. మా తదుపరి టాస్క్

100శాతం రైతురుణాల మాఫీ: సీఎం కేసీఆర్

ధరణిని తీసేస్తమంటున్నది దోసుకుతినడానికే..

కాంగ్రెస్‌ను నమ్మితే డిజిటల్ రికార్డులు మాయం

రాత పుస్తకాలు మళ్లీ తెచ్చి భూములు మింగుతరు

అనుభవదారు కాలమ్‌తో అన్నదాతలు ఆగమవుడే

లంచమిస్తే రాత్రికిరాత్రే హక్కుదార్ల పేర్లు గాయబ్

ఇందిరమ్మ రాజ్యమంటే మళ్లీ బజార్లపడుడే

బలిసినోడు బలిసిండు.. లేనోడు లేకనే ఉన్నడు

అనాలోచితంగా ఉంటే ఓటే మనల్ని కాటేస్తది!

ప్రజాఆశీర్వాద సభల్లో ముఖ్యమంత్రి కేసీఆర్






ఉప్పల్, నవంబర్ 20 (అక్షరం న్యూస్)

ధరణిని తీసేసి భూమాతను తీసుకొస్తామని కాంగ్రెస్ నాయకులు అంటున్నారని.. అసలు అది భూమాతనా? లేక భూ'మేత'నా అని సీఎం కేసీఆర్ చురకలంటించారు. కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే ధరణి పోతదని, మళ్లీ పాత రాత పుస్తకాలు ప్రత్యక్షమవుతాయని అన్నదాతలను హెచ్చరించారు. ఇందిరమ్మ రాజ్యం తెస్తాం అని మాట్లాడేందుకు కాంగ్రెస్ నేతలకు సిగ్గుండాలని నిప్పులు చెరిగారు.

ఇందిరమ్మ రాజ్యమంటే మళ్లా బజార్ల పడుడే

## తొలి ఏడాది నుంచే జాబ్ క్యాలెండర్

-టీఎస్‌పీఎస్సీని పూర్తి ప్రక్షాళన చేస్తాం

-శాశ్వత ఉద్యోగులతో బోర్డు బలోపేతం

-ఔట్‌సోర్సింగ్ సిబ్బందితోనే ఇబ్బందులు

-వెయ్యి కోట్లతో వరద నియంత్రణ వ్యవస్థ

-వెయ్యి పడకలతో సూపర్ స్పెషాలిటీ దవాఖాన

-ఈసీఐఎల్, పెద్ద అంబర్‌పేట వరకు మెట్రో విస్తరణ

-ఈస్ట్ హైదరాబాద్‌కూ ఐటీ కంపెనీలు

-బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్

-ఉప్పల్, ఎల్బీనగర్ నియోజకవర్గాల్లో రోడ్ షోలు

ఉప్పల్, నవంబర్ 20 (అక్షరం న్యూస్)

బీఆర్ఎస్ ప్రభుత్వం గెలిచిన తొలి ఏడాది నుంచే టీఎస్‌పీఎస్సీలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. ఔట్‌సోర్సింగ్ సిబ్బంది చేసిన ఇబ్బందుల వల్లే నియామకాల్లో జాప్యం జరిగిందని, బోర్డును పూర్తి స్థాయి ప్రక్షాళనతో పాటు శాశ్వత ఉద్యోగులతో బలోపేతం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. శనివారం ఉప్పల్, ఎల్బీనగర్ నియోజకవర్గాల్లో జరిగిన రోడ్ షోలలో పాల్గొన్న మంత్రి కేటీఆర్, కార్నర్ మీటింగ్‌లలో మాట్లాడారు.

మిగతా 2లో..



## గుజరాత్ జడ్జీల బదిలీకి నో!

హైకోర్టు న్యాయమూర్తుల బదిలీకి ఆమోదం

తెలుపని కేంద్ర ప్రభుత్వం

బీజేపీ సర్కార్‌పై సుప్రీం ఆగ్రహం

ఈ వైఖరి సరికాదని హితవు

'పిక్ అండ్ చూజ్' మంచిది కాదు

ఏం సంకేతం ఇస్తున్నారు?

కేంద్రంపై సర్వోన్నత న్యాయస్థానం అసహనం



## ముస్లింలకు రేవంత్ దొంగ హామీలు

ఆ మాటలు నమ్మి మోసపోవద్దు

మహమూద్ ఆలం పెద్ద కబ్జాకోరు,

నంబర్‌వన్ లోఫర్

సీఎం కేసీఆర్ పాలనలోనే

ముస్లింలకు పెద్దపీట

హోం మంత్రి మహమూద్ అలీ

ఉప్పల్, నవంబర్ 20 (అక్షరం న్యూస్)

ముస్లిం నాయకులకు ఎమ్మెల్సీ ఇస్తానంటూ రేవంత్‌రెడ్డి ప్రలోభ పెడుతున్నాడని, ఆ మాటలు నమ్మొద్దని హోం మంత్రి మహమూద్ అలీ పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి ఎక్కడికి వెళ్లినా.. అక్కడి ముస్లిం నేతలకు ఎమ్మెల్సీలు ఇస్తానని దొంగ హామీలు ఇస్తున్నారని విమర్శించారు. రేవంత్ మోసపూరిత మాటలు నమ్మిన మహబూబ్ ఆలం బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పంచన చేరారని చెప్పారు. తెలంగాణ భవన్‌లో హోం మంత్రి సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. నిన్నటిదాకా బీఆర్ఎస్‌లో ఉన్న మహబూబ్ ఆలం ఇప్పుడు దేవుడిలాంటి కేసీఆర్‌పై ఆరోపణలు చేయడం బాధాకరం అని అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ పాలనలోనే వక్ఫ్ భూములు ఆక్రమణకు గురయ్యాయని ఆరోపిస్తున్న మహబూబ్ అలం పెద్ద కబ్జాకోరు, నంబవర్‌వన్ లోఫర్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మలక్‌పేట, మల్లేపల్లి, చంచల్‌గూడ వంటి ఐదు ప్రాంతాల్లో వక్ఫ్ భూములు కబ్జా చేసి, కాలేజీలు కట్టాడని ఆరోపించారు.

మిగతా 2లో..



## విచారణకు రాని కాంగ్రెస్ నేతలు!

7.4 కోట్ల ఘటనలో నోటీసులకు వివరణ ఇవ్వలేక ఇరుక్కున్న హస్తం పార్టీ నాయకులు

ఖమ్మం, కొడంగల్,కామారెడ్డి, మల్కాజిగిరికి

పెద్దమొత్తంలో డబ్బు తరలించేందుకే యత్నం?

మిగతా 2లో..

ఉప్పల్, నవంబర్ 20 (అక్షరం న్యూస్)

ఇటీవల హైదరాబాద్ శివారు అజీజ్‌నగర్‌లో పట్టుబడిన రూ.7.4 కోట్ల నగదు ఘటనలో కాంగ్రెస్ ఖమ్మం అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వర్గీయులకు పోలీసులు జారీచేసిన 41 సీఆర్‌పీసీ నోటీసులకు వివరణ ఇవ్వలేక ఇరుక్కుపోయినట్టు తెలుస్తున్నది. రూ.7.4 కోట్ల నగదును అక్రమంగా తరలిస్తుండగా ఈ నెల 18న అజీజ్‌నగర్‌లో సైబరాబాద్ పోలీసులు పట్టుకున్నారు. ఆరు కార్లలో క్యాష్ కాన్వాయ్ నిర్వహించిన 10 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. వారికి ఆదివారం 41 సీఆర్‌పీసీ నోటీసులు జారీచేసిన విషయం తెలిసిందే. నోటీసులు అందుకున్నవారిలో డబ్బును



## భవనం కూలి ఇద్దరు కార్మికుల దుర్మరణం



# కాంగ్రెస్‌ది భూమాతనా.. భూ మేతనా?

ఇందిరమ్మ రాజ్యం అంటే దొంగల రాజ్యం, దోపిడీ రాజ్యం, కరువు కాటకాలు, ఉపాసాలు తప్ప ఇందిరమ్మ రాజ్యంలో ఏముంది?' అని నిలదీశారు. మళ్లా ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని, ఉన్నది నాశనం చేయడానికే వస్తున్నారని మండిపడ్డారు. సోమవారం మానకొండూర్, స్టేషన్‌ఘన్‌పూర్, నకిరేకల్, నల్లగొండలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాదసభల్లో సీఎం కేసీఆర్ పాల్గొని, ప్రసంగించారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధితోపాటు రాబోయే రోజుల్లో చేపట్టనున్న కార్యక్రమాలను వివరించారు. ఇవి ఎన్నికలు కావు.. తెలంగాణ బతుకు పోరాటమని, అనాలోచితంగా ఉంటే ఓటే కాటేస్తదని, దళారులు, పైరవీకారుల రాజ్యమే వస్తుందని హెచ్చరించారు.

ఇందిరమ్మ రాజ్యమంటే ఆత్మహత్యలే!

కాంగ్రెస్ పార్టీ 50 ఏండ్లు పరిపాలించి ఏం చేసిందనేది ప్రజలందరికీ తెలుసునని కేసీఆర్ పేర్కొన్నారు. వారి పాలనలో పత్తికాయలు పగిలినట్టు రైతులు గుండెలు పగిలి చచ్చిపోయారని, అప్పులపాలయ్యారని ధ్వజమెత్తారు. ఇప్పుడు సిగ్గులేకుండా కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ రాజ్యం తెస్తామంటున్నారని, ఆ రాజ్యంలో ఏం జరిగిందో మనకు తెలియదా? అని ప్రశ్నించారు. 'ఇందిరమ్మ రాజ్యం పొడుగూతా అన్నమే లేకుండె. తిన్నోడు తిన్నడు, ఎండినోడు ఎండిండు. ఇందిరమ్మ రాజ్యమే బాగుంటే ఎన్టీరామారావు ఎందుకు పార్టీ పెట్టాల్సి వచ్చింది? రూ.2కు కిలో బియ్యం ఎందుకు పెట్టాల్సి వచ్చింది?' అని నిలదీశారు. ఇందిరమ్మ రాజ్యమే సక్కగ ఉంటే మనోళ్లు ఎందుకు బొంబాయి, హైదరాబాద్‌కు ఎక్కడెక్కడికో వలస పోయి కూలినాలి చేసుకుని బతకాల్సి వచ్చిందని నిప్పులు చెరిగారు. 'తెలంగాణలో రోడ్లు కూడా సక్కగలేవు.. ఎవుసమే చేయరాదు.. జొన్నలు పండించుకోవాలి.. వడ్లు పండయని మాట్లాడిన్రు. మరి ఇవాళ 3 కోట్ల టన్నుల వడ్లు ఎక్కడి నుంచి వచ్చినయ్. ఎవరు పండిస్తున్నారు? కాంగ్రెసోడి అయ్య పండిస్తున్నాడా? అని సీఎం కేసీఆర్ నిలదీశారు.

ఉన్నది నాశనం చేసేందుకా మళ్లా వచ్చేది?

ప్రజలు వద్దు మొర్రో అంటున్నా వినకుండా జబర్దస్తీగా తెలంగాణను తీసుకుపోయి ఆంధ్రల కలిపిందే కాంగ్రెస్ పార్టీ అని సీఎం కేసీఆర్ మండిపడ్డారు. 'ఎంత గోసపడ్డాం. మళ్లా 58 ఏండ్లు పట్టింది బయటపడటానికి. అక్కడితో ఆగిందా.. 1969లో ఉద్యమిస్తే కాంగ్రెసోళ్లు మన బిడ్డలను పిట్టలను కాల్చినట్టు కాల్చి చంపిండ్రు. గులాబీ జెండా ఎత్తిన తర్వాత తెలంగాణ ఇస్తామని చెప్పి పొత్తుకు వచ్చిన్రు. రాష్ట్రంలో, కేంద్రంలో అధికారం చేపట్టిన తర్వాత మాట నిలుపుకోకుండా మళ్లా ధోకా చేసిన్రు. ఉద్యమాన్ని కూడా నీరు గార్చే కుట్రలు చేసిండ్రు. మళ్లా తెలంగాణ అంతా ధూంధాంలు పెట్టి, పక్షులు తిరిగినట్టు తిరిగి కొట్లాడితే, పార్టీల మద్దతు కూడగట్టి, ఆమరణ దీక్షకు దిగి మొండిగా నిలబడితే తప్పనిసరి పరిస్థితుల్లో దిగి వచ్చి తెలంగాణ ఇచ్చిన్రు' అని కేసీఆర్ గుర్తుచేశారు. కాంగ్రెస్ నేతలు ఇప్పటికీ అదేవిధంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ కరెంటు 24 గంటలు ఇచ్చి వృథా చేస్తున్నామని, 3 గంటలు ఇస్తే సరిపోతుందని అంటున్నాడని ఫైర్ అయ్యారు. 'ఏ రైతు దగ్గరైనా 10 హెచ్‌పీ మోటర్ ఉంటుందా? నూట్లకు ఒకరి దగ్గర 7.5 హెచ్‌పీ మోటర్ ఉంటది. అంతకు మించి ఉండదు. ఒకవేళ ఉన్నా రాష్ట్రంలో 30 లక్షల పంపు సెట్లు ఉన్నయ్. మరి అవి ఎవరు కొనియ్యాలె. డబ్బులు ఎవరు ఇయ్యాలె. బాధ్యతారహితంగా మాట్లాడతరు. నోట్ల గల్లె మాటలు' అని నిప్పులు చెరిగారు. కొలుపు చెప్పి అదే చెప్తున్నారని, వాళ్లకు ఓటేస్తే అదే చేసి తీరుతారని ప్రజలను హెచ్చరించారు. కాంగ్రెస్ వస్తే మళ్ల మన బతుకు బజారేనని, ధర్నాలు, బాలకిషన్ పాటలు, బతుకే ఉద్యమమా? అని ప్రశ్నించారు. అందుకే ఇది రైతుల జీవన్మరణ సమస్య అని, ఓట్లంటే మాములు విషయం కాదని, తలరాత రాస్తుందని, ఐదేండ్ల భవిష్యత్తును నిర్ణయిస్తదని చెప్పారు.

విజయవంతంగా తెలంగాణ ప్రగతి

తొమ్మిదిన్నరేండ్ల కాలంలో తెలంగాణ ప్రగతి ప్రయాణం విజయవంతంగా సాగుతున్నదని సీఎం కేసీఆర్ తెలిపారు. స్వరాష్ట్రంలో పింఛన్ పెంచి అసహాయులు, నిస్సహాయులకు ఆసరాగా నిలిచామని చెప్పారు. ట్రాఫిక్ పోలీసులకు కూడా దేశంలో ఎక్కడా లేనివిధంగా 30శాతం అలవెన్స్ అందిస్తున్నామని, హోంగార్డులకు అత్యధిక వేతనాలను చెల్లిస్తున్నామని తెలిపారు. సంక్షేమం తర్వాత వ్యవసాయరంగం స్థిరీకరణపై దృష్టి సారించామని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేశామని, నీటి తీరువాలను రద్దు చేశామని గుర్తుచేశారు. 24 గంటల కరెంటు ఇస్తున్నామని, రైతుబంధు ఇస్తున్నామని తెలిపారు. రూ.5 లక్షల బీమా ఇస్తున్నామని, రైతులు పండిస్తున్న ధాన్యం మొత్తాన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నష్టం వస్తున్నా భరించి మద్దతు ధర కల్పించి ప్రభుత్వమే కొంటున్నదని వివరించారు. ఫలితంగానే భూముల రక్షణకు ధరణి తీసుకొచ్చామని తెలిపారు.వడ్లే పండవని చెప్పిన చోట ఇవాళ 3 కోట్ల టన్నుల వడ్లు పండుతున్నాయని కేసీఆర్ సంతోషం వ్యక్తం చేశారు.

కడియం శ్రీహరి ఉత్తమమైన వ్యక్తి

బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి గురించి ఎక్కువ చెప్పాల్సింది ఏమీ లేదని, ఎమ్మెల్యే రాజయ్యను కూడా చిన్నచూపు చూడబోమని, మంచి హోదాలో ఉంటారని కేసీఆర్ హామీ ఇచ్చారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో శ్రీహరి చరిత్ర పెద్దదని, మంత్రిగా ఉన్నప్పుడు, లేనప్పుడు కూడా అభివృద్ధికి ఎట్ల తండ్లాడాడో, ఎంత పనిచేసిండో? అందరికీ తెలిసిందేనని వివరించారు. శ్రీహరి ఎమ్మెల్యేగా గెలిస్తే ఘనపురం బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతుందని వివరించారు. డియం శ్రీహరి మంచి, ఉత్తమమమైన నాయకుడని, మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

కమ్యూనిస్టులు బీఆర్ఎస్‌కే ఓటెయ్యాలి..

నల్లగొండ జిల్లా వట్టికోట ఆళ్వార్‌స్వామి పుట్టిన జిల్లా అని, నల్లా రాఘవరెడ్డి ఉద్యమాలు చేసిన గడ్డ అని, బాగా చైతన్యవంతమైన ప్రాంతమని సీఎం కేసీఆర్ వివరించారు. నకిరేకల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కోరిన విధంగా నీళ్ల ప్రాజెక్టులతోపాటు అయిటిపాముల ఎత్తిపోతల తదితర పనులు పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. నకిరేకల్ నియోజకవర్గంలో ప్రస్తుతం కమ్యూనిస్టులు పోటీలో లేనందున మీ ఓట్లు ఎవరికో వేసి మోరీలో వేయవద్దని, ప్రగతికాముకమైన బీఆర్ఎస్‌కే వేయాలని విజ్ఞప్తిచేస్తున్నట్టు చెప్పారు. రోడ్లపై ఉన్న జనాలను చూశాక లింగయ్య భారీ మెజార్టీతో గెలిచినట్టు నిర్ధారణ అవుతున్నదని, గెలుపును ఎవ్వరూ ఆపలేరని ధీమా వ్యక్తంచేశారు.

ప్రజలమనిషి భూపాల్‌రెడ్డి గెలవాలె

నల్లగొండ నియోజకవర్గాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానని చెప్పానని, కరోనాతో ఏడాది ఆలస్యమైనా అభివృద్ధికి పూనుకున్నామని కేసీఆర్ వెల్లడించారు. భూపాల్‌రెడ్డి ప్రత్యేకంగా తనను, మున్సిపల్ శాఖ మినిస్టర్‌ను తీసుకొచ్చి ఒక్క నల్లగొండ పట్టణానికే రూ.1400 కోట్లు మంజూరు చేయించుకొని అభివృద్ధి చేస్తున్నారని గుర్తుచేశారు. 'కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రగల్భాలు మీకు తెలుసు. వాళ్ల డబ్బు అహంకారంతోని ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నరు. ఇంతకు ముందే నాకు నకిరేకల్‌లో చెప్తున్నారు. నకిరేకల్‌లో గెలిచిన తర్వాత రామన్నపేట నుంచి నకిరేకల్ దాకా అందర్నీ పండవెట్టి తొకుతం అని మాట్లాడుతున్నరు కోమటిరెడ్డి. ఈ పండవెట్టి తొకేటోళ్లే కావాల్నా ఎమ్మెల్యేలు? వీళ్లేనా మనకు కావాల్సింది. భూపాల్‌రెడ్డి ఓడినా, గెలిచినా ప్రజల్లో ఉన్న వ్యక్తి' అని పేర్కొన్నారు. 'పొద్దున్నే లేస్తే మీ మధ్యలో తిరిగేటోళ్లు కావాల్నా? గెలిచిన తెల్లారే హైదరాబాద్‌లో పడేటోళ్లు కావాల్నా? ఆలోచించాలి. మళ్ల భూపాల్‌రెడ్డిని గెలిపియ్యండి' అని సీఎం కేసీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు.

కాంగ్రెసోళ్లందరూ కట్టగట్టుకుని మాట్లాడుతున్నరు. ధరణిని తీసి బంగాళాఖాతంలో వేస్తరట. మరి ఏం తెస్తరట అంటే భూమాత పెడతరంట. మరి అది భూమాతనా? భూమేతనా? అర్థం కాదు. మళ్లా వీఆర్వోలను తీసుకొత్తం. పాస్‌బుక్కుల మళ్లా 34 కాలమ్స్ పెడుతం. కౌలుదార్ల కాలమ్ పెడుతం.. అంటే రైతులకు, కౌలుదార్లకు జుట్లు, జుట్లు ముడేసుడా? కచీర్ల చుట్టూ, కోర్టుల చుట్టూ తిప్పుడా? నోరులేని అమాయకపు రైతుల భూములను కబ్జా పెట్టేందుకా? –సీఎం కేసీఆర్

ఇందిరమ్మ రాజ్యమంటే ఎమర్జెన్సీ. అందరినీ పట్టుకపోయి జైళ్ల వేసుడు.. ప్రభుత్వాలు కూలగొట్టుడు.. గదేనా ఇందిరమ్మ రాజ్యమంటే. ఉన్నోడు ఉండి ఉండె. లేనోడు లేకనే ఉండె. మళ్లా ఇందిరమ్మ రాజ్యం తెస్తామని మాట్లాడుతరు. ఎవలను గోల్ చేయడానికి? –సీఎం కేసీఆర్

ఎవరుంటే మంచిది? ఆలోచించాలె. రైతుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ అనేక విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నది. నీటితీరువాను రద్దు చేసినం. 24 గంటల కరెంటు ఉచితంగా ఇస్తున్నం. రైతుబంధు ఇస్తున్నం. అదృష్టం బాగాలేక రైతు చనిపోతే బీమా ఇస్తున్నం. 7,500 కొనుగోలు కేంద్రాలుపెట్టి ప్రతి ధాన్యం గింజనూ కొంటున్నం. ఇవన్నీ మీ కండ్లముందే జరుగుతున్నయి. కానీ కాంగ్రెస్ పార్టీ 50 ఏండ్ల పాలనలో కనీసం మంచినీళ్లుకూడా ఇయ్యలే. అందుకే అధికారంలో ఎవరుంటే మంచిదో ప్రజలే ఆలోచించి ఓటెయ్యాలె.

ఆనాడు ఎట్లుండే? ఏం గతి ఉండే అసలు.. ఆ మోటరు కాలితే సర్పంచ్‌ల గోస ఎట్లుండె. రోజుకు రెండు మోటర్లు కాలుతుండె. భయంకరమైన బాధలు పడ్డాం. కాంగ్రెసోళ్లకు కనీసం మంచినీళ్లు కూడా ఇయ్య చాత కాలేదా. ఆలోచన చేయాలె. మళ్లా ఏ మొఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నరు.

ధరణి తీసేస్తే రైతుబంధు డబ్బులు ఎట్ల రావాలె? అసలు వస్తయా? వీఆర్వోలు, అగ్రికల్చర్ ఆఫీసర్ల దగ్గరకు పోతే లంచమియ్యి అంటరు. లేకుంటే సంతకంపెట్టరు. అంటే మళ్లా దళారుల రాజ్యం. వీఆర్వోల రాజ్యం వస్తది. మల్లయ్యభూమి ఎల్లయ్యకు చేసి, మల్లయ్యభూమి పుల్లయ్యకు చేస్తరు. పట్టా భూములపై రైతులకు ఇప్పుడు కల్పించిన అధికారాలను, పెత్తనాన్ని మళ్లా అధికారులకు కట్టబెడ్తరు. మరి ప్రభుత్వం ఇచ్చిన అధికారాన్ని ఉంచుకుంటారా? పోడగొట్టుకుంటారా? –సీఎం కేసీఆర్

తెలంగాణకు బీజేపీ ధోకా

తెలంగాణకు కేంద్రంలోని బీజేపీ సర్కారు అన్నింటా ధోకా చేసిందని సీఎం కేసీఆర్ మండిపడ్డారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా 150 మెడికల్‌కాలేజీలు పెడితే, తెలంగాణకు ఒక్కటి కూడా ఇయ్యలేదని ధ్వజమెత్తారు. జిల్లాకు ఒక నవోదయ పాఠశాల పెట్టాలని చట్టంలో ఉన్నా ఒక్కటి కూడా ఇయ్యలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. చట్టాన్ని కూడా ఉల్లంఘించారని అన్నారు. రైతుల బోర్లకు మీటర్లు పెట్టాలని కండిషన్ పెట్టారని.. అలా చేయనందుకు ఏటా రూ.5 వేల కోట్ల చొప్పున 25 వేల కోట్లు తెలంగాణను ముంచారని మండిపడ్డారు. ఇప్పుడు ఆ బీజేపీ సిగ్గులేకుండా ఎట్లా ఓట్లు అడుగుతున్నదని ప్రశ్నించారు. 'బీజేపీకి ఒక్క ఓటైనా ఎందుకు వేయాలి? బీజేపీకి ఓటేస్తే మోర్లె వేసినట్టే. మనల కాననోనికి ఎందుకు ఓటేయాలె?' అని ప్రశ్నించారు.

ఇల్లంతకుంట చుట్టూ నీళ్లే

'ఇల్లంతకుంటలో నా క్లాస్‌మెట్లు, సిద్దిపేటల చదివిన మిత్రులు ఎందరో ఉన్నారు. ఎన్నోసార్లు ఇల్లంతకుంటలో పెండ్లిళ్లకు వచ్చిన. ఎటుచూసినా దుబ్బలే ఉండె. బతుకే లేకుండె. దేవుని దయతో పండితే వానకాలం. చివరకు గడ్డిలేక పశువులను కూడా అమ్ముకునే ఘోరమైన పరిస్థితి. ఇప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిన తర్వాత ఇల్లంతకుంట వద్ద అన్నపూర్ణ రిజర్వాయర్ వచ్చింది. 35 వేల ఎకరాలు పారుతున్నది. ఇప్పుడు ఇల్లంతకుంట చుట్టూ నీళ్లే కనిపిస్తున్నయ్' అని కేసీఆర్ పేర్కొన్నారు. ఎన్నో సమస్యలు పరిష్కరించానని, మరికొన్ని ఉన్నాయని అన్నారు. 'అన్నపూర్ణ, రంగనాయక్‌సాగర్, మిడ్‌మానేరు, తోటపల్లి రిజర్వాయర్ల పనులు మన కండ్ల ముందే జరిగినయ్. బెజ్జంకి మండలంలో ఎంతటి కరువుండె. ఎంత దెబ్బతిన్నం. ఎంత అవస్థ ఉండె. రేపు ఇంకా నీళ్లు రావాలె. ఇంకా జరగాలె. అవన్నీ కూడా చేసుకుందాం' అని భరోసా ఇచ్చారు. బాలకిషన్ ఎమ్మెల్యే అయినంక, కాకముందు మానకొండూరు, ఇల్లంతకుంట, బెజ్జంకి ఎట్ల ఉండే? ఇయ్యాల ఎట్ల ఉన్నయ్, మళ్లా ముందుకు తీసుకుపోదామా? వెనకకుపోదామా? అనేది ఆలోచించాలని ప్రజలను కోరారు. బాలకిషన్‌కు ఓటేస్తే బ్రహ్మాండమైన అభివృద్ధి కొనసాగుతుందని హామీ ఇచ్చారు. 70–80వేల మెజార్టీతో మరోసారి గెలిపిస్తే మానకొండూర్ నియోజకవర్గం మొత్తం దళిత కుటుంబాలకు దళితబంధు ఇచ్చే బాధ్యత తనదేనని కేసీఆర్ హామీ ఇచ్చారు. చెప్పుడు మాటలు వినకుండా.. అభివృద్ధి జరుగుతున్నది నిజమా? అబద్ధమా? అని ఆలోచించి ఓటేయాలని పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే కటిక చీకట్లే

**ఉప్పల్, నవంబర్ 20 (అక్షరం న్యూస్)**

'కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు కోతలు, చీకటి రోజులు వస్తాయి. దవాఖానల్లోకి పందులు, పందికొక్కులు వస్తాయి. ఖాళీ నీళ్ల బిందెలతో కొట్లాడుకొనే పరిస్థితి వస్తుంది' అని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆ పార్టీకి ఓటేస్తే మనవి కష్టాల బతుకులేనని చెప్పారు. సోమవారం సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్‌లో విశ్వకర్మ ఆత్మీయ సమ్మేళనానికి హరీశ్ హాజరయ్యారు. గజ్వేల్, వర్గల్, ములుగు మండలకేంద్రాల్లో నిర్వహించిన రోడ్‌షోల్లో పాల్గొన్నారు. దుబ్బాకలో సీఎం కేసీఆర్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని నమ్మి ఆ పార్టీకి ఓటేస్తే నిండా మోసపోతామని ప్రజలను హెచ్చరించారు. అలా నమ్మి ఓటేసిన కర్ణాటక రైతుల పరిస్థితి పెనం మీది నుంచి పొయ్యిలో పడ్డట్టు తయారైందని గుర్తుచేశారు. ఇప్పుడు ఎందుకు గెలిపించాం అని లబోదిబో మొత్తుకుంటున్నారని వెల్లడించారు. కాంగ్రెస్ వ్యవసాయాన్ని దండగ అంటే, కేసీఆర్ పండుగ చేశారని తెలిపారు. మన వద్ద కరెంట్ సమస్య వస్తే 24 గంటల్లోపలే కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను అందిస్తున్నామని అన్నారు. ఒకప్పుడు రాత్రిపూట బావుల వద్దకు పోయి మోటర్ పెట్టడానికి కటిక నేల మీద కునుకు తీసిన రోజులు ఉండేవని గుర్తుచేశారు. కాంగ్రెస్ పాలనలో కాన్పుకు పోతే రూ.40 వేల నుంచి రూ.50 వేల దాకా ఖర్చు అయ్యేదని, కానీ, ఇప్పుడు ప్రభుత్వ దవాఖానలు కార్పొరేట్ స్థాయిలో మారాయని, రూపాయి ఖర్చు లేకుండా ప్రసూతి చేసి కేసీఆర్ కిట్ ఇచ్చి తల్లీబిడ్డలను క్షేమంగా ఇంటివద్దకు పంపిస్తున్నామని వివరించారు.

కాంగ్రెస్ నేతలది సుతిలేని సంసారం

రాష్ట్రంలోని కాంగ్రెస్ నేతలది సుతిలేని సంసారం అని, ఎవరికి వారే సీఎం అభ్యర్థులు, వాళ్లలో వాళ్లే తన్నుకోనేందుకు సరిపోతుంది అని హరీశ్ ఎద్దేవా చేశారు. 'కాంగ్రెస్ ఎండ్రికాయల పార్టీ. ఒకరి కాళు ఇంకొకరు గుంజుతరు. ఎవరూ ముందుకు పోరు. ఇగ, ఇప్పుడొచ్చి బీజేపోడు సుట్టరికం కలుపుతున్నాడు. బీజేపీవాడు ఒక్క మంచిపని చేసిండా? రూ.400 ఉన్న సిలిండర్‌ను రూ.1,000 చేసిండు. పాల మీద, చేనేత పరిశ్రమ మీద జీఎస్టీ వేసిండు. బాయికాడ మీటర్ పెట్టుమన్నాడు. మీ ఇంటికాడికి బిల్లుపంపుతానన్నాడు. బీజేపీ, కాంగ్రెస్‌వాళ్లకు చేసింది చెప్పుకునే ముఖం లేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. అమలు కానీ హామీలు ఇస్తున్నారు. ఈ రెండు పార్టీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి' అని పిలుపునిచ్చారు. సిగ్గులేకుండా వస్తున్న ఆ పార్టీవాళ్లను అక్కాచెల్లెళ్లు పొలిమేరదాకా చీపురు కట్టలతో తరిమికొట్టాలని అన్నారు. 'ఈటల రాజేందర్ ఇక్కడి ప్రజల కష్టసుఖాల్లో ఉన్నారా? కరోనా సమయంలో అందరు భయపడితే నేను మొదటి కరోనా పేషెంట్ ఇంటికి వెళ్లి ధైర్యం చెప్పాను. ప్రజల కష్టసుఖాల్లో మనమే ఉన్నాం. అప్పుడు ఈటల రాజేందర్ వచ్చాడా?' అని నిలదీశారు.

గజ్వేల్‌లో నీళ్ల గలగలలు

పదేండ్లలో సీఎం కేసీఆర్ హయాంలో గజ్వేల్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని మంత్రి హరీశ్ అన్నారు. నాడు చుక్క నీరు లేని గజ్వేల్ ప్రాంతాన్ని, నీళ్ల గజ్వేల్‌గా మార్చారని చెప్పారు. బోరు నీళ్ల గజ్వేల్‌కు గోదావరి నీళ్లు వచ్చాయని తెలిపారు. కాళేశ్వరం నీళ్లతో చెరువుల, చెక్‌డ్యాంలను నింపుకుంటున్నామని వెల్లడించారు. ఎండాకాలంలో హల్దివాగులో నీళ్లు నింపి జీవనదిగా మార్చారని, తాగు, సాగు నీటికష్టాలను తీర్చారని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రంలో తొలి సీఎం ఎవరు అంటే గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ అంటారని, గజ్వేల్‌కు అంత గొప్ప పేరున్నదని చెప్పారు. కేసీఆర్ హ్యాట్రిక్‌గా గెలిస్తే గజ్వేల్ పేరు మరోసారి మారుమోగుతుందని తెలిపారు. ఇందుకోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు.

కర్ణాటకలో ప్రజల గగ్గోలు

5 గ్యారంటీల పేరిట కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ మోసం చేయటంతో అక్కడి ప్రజలు గగ్గోలు పెడుతున్నారని హరీశ్‌రావు అన్నారు. మెడికల్, పీజీ చదివే విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల్లో 80 శాతం కోత పెట్టిందని, ఇక రైతుల పరిస్థితి అధ్వానంగా మారిందని వెల్లడించారు. అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి 357 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారని వివరించారు. ఇచ్చే 3 గంటల కరెంట్ 30 సార్లు ట్రిప్ అవటంతో మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయని అన్నారు.

బీజేపీది మేకపోతు గాంభీర్యం

'రాష్ట్రంలో బీజేపీకి ఒకటో, రెండో సీట్లు.. దానికే మేకపోతు గాంభీర్యం. సొంత పార్టీ నాయకులకే ఆ పార్టీపై నమ్మకం లేదు. ప్రజలకైతే అసలే నమ్మకం లేదు. ఆ పార్టీ ప్రజలకు ఏమీ చేయలేదని రోజుకో నాయకుడు బయటకు వస్తున్నారు. విజయశాంతి, వివేక్, రాజగోపాల్‌రెడ్డి, చంద్రశేఖర్ ఇలా రోజుకొక్కరు రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు రాజీనామా చేసి వెళ్తున్నారు. బీజేపీ మాటలన్నీ నీటిమీది రాతలు. వాళ్ల మ్యానిఫెస్టో ఓ ఫాల్స్. తమను తాము మభ్యపెట్టుకుంటూ ప్రజలను మోసపుచ్చడమే బీజేపీ లక్ష్యంగా మారింది' అని హరీశ్‌రావు విమర్శించారు. కార్యక్రమాల్లో ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ మాదాస్ శ్రీనివాస్, ఎంపీపీ, జడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు పాల్గొన్నా

## భవనం కూలి ఇద్దరు కార్మికుల దుర్మరణం

మొయినాబాద్, నవంబర్20: నాణ్యతా లోపం.. ఇంజినీరింగ్, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల నిర్మాణంలో ఉన్న భవనం కూలి ఇద్దరు వలస కార్మికులు దుర్మరణం చెందారు. మరో ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సురంగల్ గ్రామ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది.

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండల పరిధిలోని సురంగల్ గ్రామ రెవెన్యూ లో ఉన్న ఫైర్ ఫాక్స్ క్లబ్‌లో ఓ భవన నిర్మాణం చేపడుతున్నారు. క్లబ్ యాజమాని ఓ నిర్మాణ సంస్థకు పనులను అప్పగించారు. సుమారుగా 40 ఫీట్ల ఎత్తులో, 200 ఫీట్ల వెడల్పుతో షెడ్డు మాదిరిగా నిర్మాణం చేపట్టారు. ఇనుప స్తంభా ల మీద ఇనుప షీట్లు పైకప్పుగా వేశారు. ఆ షీట్ల మీద ఆర్‌సీసీ స్లాబ్ వేశారు.

## గుజరాత్ జడ్జీల బదిలీకి నో!

న్యూఢిల్లీ, నవంబర్ 20: పలు హైకోర్టుల న్యాయమూర్తులకు బదిలీలకు సంబంధించి కొలీజియం చేసిన సిఫార్సుల్లో కేంద్ర ప్రభుత్వం కొన్ని పేర్లకు ఆమోదం తెలుపకపోవడం తాజాగా చర్చనీయాంశంగా మారింది. మోదీ సర్కార్ జడ్జీల బదిలీకి ఆమోదం తెలుపని పేర్లలో గుజరాత్ హైకోర్టుకు చెందిన నలుగురు న్యాయమూర్తులు ఉండటం ప్రాధాన్యం సంతరించుకొన్నది. ఈ విషయంలో సుప్రీంకోర్టు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ తీరుపై సోమవారం మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. న్యాయమూర్తుల బదిలీలకు సంబంధించిన కొలీజియం సిఫారసు చేసిన పేర్లపై కేంద్రం అనుసరిస్తున్న 'పిక్ అండ్ చూజ్' విధానం సరికాదని, ఆమోదనీయం కాదని, ఇది మంచి సంకేతం పంపదని జస్టిస్ సంజయ్ కిషన్‌కౌల్, జస్టిస్ సుధాంశు ధులాయ్ కూడిన ధర్మాసనం అభిప్రాయపడింది.

ఈ విధమైన విభజన విధానానికి వెంటనే స్వస్తి పలకాలని సూచించింది. పలు హైకోర్టుల్లోని 11 మంది న్యాయమూర్తులను బదిలీ చేయాలని కొలీజియం సిఫారసు చేయగా.. అందులో ఐదు పేర్లకు మాత్రమే ఆమోదం తెలిపిన కేంద్ర ప్రభుత్వం, మరో ఆరుగురి పేర్లను పెండింగ్‌లో పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేసింది. బదిలీలు పెండింగ్‌లో ఉన్న న్యాయమూర్తుల్లో గుజరాత్ హైకోర్టు జడ్జీలు నలుగురు, అలహాబాద్, ఢిల్లీ హైకోర్టుల నుంచి ఒక్కరు చొప్పున ఉన్నారు. 'గుజరాత్ హైకోర్టు నుంచి నలుగురు జడ్జీల బదిలీకి కూడా ఆమోదం తెలుపలేదు. దీని ద్వారా మీరు ఏం సంకేతం పంపాలనుకొంటున్నారు?' అని ధర్మాసనం అటార్నీ జనరల్ ఆర్ వెంకట రమణిని ప్రశ్నించింది. 'చూడండి, ఒక దశలో ఏం జరుగుతుందంటే.. ఆయా కోర్టుల నుంచి మేం బదిలీ చేయాలనుకొనే న్యాయమూర్తులను మీరు అక్కడనే పనిచేయించలేరు. ఇది సరికాదు. దీని పర్యావసానాలను మీరు అర్థం చేసుకోవాలి. అదే జరిగితే న్యాయమూర్తులు ఇబ్బంది పడుతారు, అధికారం పలుచన అవుతుంది. దయచేసి అలా జరుగకుండా చూడండి' అని కేంద్రానికి హితవు పలికింది.

గతంలోనూ ఇలాగే..

ఇటీవల హైకోర్టుల్లో న్యాయమూర్తుల నియామకం కోసం సిఫారసు చేసిన వాటిలో ఎనిమిది మంది పేర్లను కేంద్రం క్లియర్ చేయలేదని, వీరిలో కొంతమంది ఇప్పటికే నియామకం పొందిన వారి కంటే సీనియర్లు కూడా ఉన్నారని ధర్మాసనం ఈ సందర్భంగా ప్రస్తావించింది. దీంతో పాటుగా కొలీజియం పలుమార్లు సిఫారసు చేసిన మరో ఐదు పేర్లకు కూడా కేంద్రం స్పందన తెలపకపోవడాన్ని గుర్తుచేసింది. ఇంకా, జూలైలో పంపిన మూడు పేర్లకు సంబంధించి కొలీజియంకు ప్రభుత్వం నుంచి ఎటువంటి ఇన్‌పుట్స్ రాలేదని, టైమ్‌లైన్ గడువు ముగిసినందుకు వీటిని ప్రస్తావిస్తున్నానని జస్టిస్ కౌల్ పేర్కొన్నారు. ఈ విధమైన 'పిక్ అండ్ చూజ్' విధానంపై గతంలో కూడా ఇదేవిధంగా అభ్యంతరం వ్యక్తం చేశామని, ఇది ఎంతమాత్రం ఆమోదనీయం కాదని సుప్రీంకోర్టు కొలీజియంలో సభ్యుడిగా కూడా ఉన్న జస్టిస్ కౌల్ అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణికి స్పష్టం చేశారు.

## తొలి ఏడాది నుంచే జాబ్ క్యాలెండర్

హైదరాబాద్‌లో మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించేందుకు మెట్రోరైలును ఈసీఐఎల్, పెద్ద అంబర్‌పేట వరకు విస్తరిస్తామని చెప్పారు. రూ. 1000 కోట్లతో వరద నియంత్రణ వ్యవస్థను పటిష్టం చేసుకున్నామని, అలాగే కొత్తపేటలో వెయ్యి పడకలతో సూపర్ స్పెషాలిటీ దవాఖానను నిర్మిస్తున్నట్లు చెప్పారు. మూసీ సుందరీకరణతో ప్రజలకు మెరుగైన సదుపాయాలతోపాటు, ఈస్ట్ హైదరాబాద్‌లో ఐటీ కంపెనీలను ఏర్పాటు చేస్తామన్నారు. స్థిరమైన ప్రభుత్వం, బలమైన నాయకత్వం కోసం వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు. మంత్రి కేటీఆర్ రోడ్ షోలకు భారీ సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు హాజరై తమ అభిమానాన్ని చాటుకున్నారు.

గ్రేటర్‌లోని ఉప్పల్, ఎల్బీనగర్ నియోజకవర్గాల్లో సోమవారం మంత్రి కేటీఆర్ నిర్వహించిన రోడ్‌షోకు జనం నీరాజనం పట్టారు. యువనేతకు ప్రజలు, గులాబీ శ్రేణులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. మంత్రి కేటీఆర్ ప్రసంగాన్ని ఆద్యంతం ఆసక్తిగా విన్నారు. అభివృద్ధి కోసం బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునివ్వగా.. జనం చెయ్యెత్తిజై కొట్టారు. జై బీఆర్ఎస్.. జై తెలంగాణ అంటూ.. ముక్తకంఠంతో నినదించారు.

టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళన

కొందరు అవుట్ సోర్సింగ్ సిబ్బంది తీరు వల్ల ఎంతో మంది నిరుద్యోగులు ఇబ్బంది పడ్డారని, దీని వల్ల నియామకాల భర్తీ కొంత జాప్యం జరిగిందని మంత్రి కేటీఆర్ అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి మద్దతుగా మన్సురాబాద్ రోడ్ షోలో మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ వచ్చాక.. టీఎస్‌పీఎస్సీలో జాబ్ క్యాలెండర్ ప్రతిపాదికన నియామకాలు చేపడుతామన్నారు. బోర్డు ప్రక్షాళనతో పాటు శాశ్వత ఉద్యోగులతో బలోపేతం చేస్తామన్నారు. ఇక నియోజకవర్గంలో 42 కాలనీలు ఎదుర్కొంటున్న వరద ముంపు సమస్యను తొలగించేలా బీఆర్ఎస్ కృషి చేసిందన్నారు. రూ. 1000 కోట్లతో వరద నియంత్రణ వ్యవస్థను పటిష్టం చేసినట్లు చెప్పారు. కొత్తపేట నుంచి ఫ్రూట్ మార్కెట్ తరలించి, 1000 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను నిర్మించుకుంటున్నామని వెల్లడించారు.

సీఎం కేసీఆర్ నాయకత్వంలో హైదరాబాద్ శాంతియుతంగా ఉందన్నారు. ఎలాంటి ప్రాంతాల గొడవలు లేకుండా.. జనాలు ప్రశాంత జీవనం గడుపుతున్నారని వివరించారు. కరెంట్ కష్టాలు లేవని, తాగునీళ్లు వస్తున్నాయన్నారు. మెట్రోను నాగోల్ నుంచి ఎల్బీ నగర్ వరకు విస్తరించి.. అక్కడి నుంచి పెద్ద అంబర్‌పేట్ వరకు పొడిగించే బాధ్యత బీఆర్ఎస్‌పైనే ఉందన్నారు. ఎల్బీ నగర్ నియోజకవర్గాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుకునే ప్రణాళికలు ఉన్నాయని, ఇవన్నీ జరగాలంటే కేసీఆర్ పాలనలోనే సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు తప్పుడు మాటలతో జనాలను మోసగించేందుకు వస్తున్నారని, పెట్టుబడులు వస్తున్నాయంటే మెరుగైన వసతులు, స్థిరమైన ప్రభుత్వంతోనే సాధ్యం అనే విషయాన్ని జనాలు గుర్తించాలన్నారు. సంక్షేమ పథకాలను అమలు చేసుకోగలిగామని, ఉచిత మంచి నీరు, అన్నపూర్ణ సెంటర్లు, బస్తీ దవాఖానలు, మెరుగైన శాంతి భద్రతలను ఏర్పాటు చేసుకోగలిగామని వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో గెలిచి కేసీఆర్ నాయకత్వంలో ప్రజారవాణా, వరద నీటి నిర్వహణ వ్యవస్థ, మెట్రో విస్తరణ చేపడుతామన్నారు. బీఆర్ఎస్ గెలిచినప్పుడే హైదరాబాద్ అభివృద్ధి సాధ్యమని, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి బీఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకురావాలన్నారు.

## విచారణకు రాని కాంగ్రెస్ నేతలు!

తరలిస్తూ పట్టుబడిన ఆరుగురు డ్రైవర్లుసహా నగదు వెంట ఉన్న ఇద్దరు వ్యక్తులు, శ్రీనిధి విద్యాసంస్థల అధినేత కేటీ మహితోపాటు మరో కాంగ్రెస్ నేత ఉన్నట్టు సమాచారం. కానీ, పోలీసులు మాత్రం అధికారికంగా నోటీసులు ఎవరికి జారీచేశారనేది ధ్రువీకరించలేదు. నోటీసులు అందుకున్న వారు వివరణ ఇచ్చేందుకు సోమవారం పోలీసుల ముందుకు రావాల్సి ఉండగా ఎవరూ రాలేదని విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. డబ్బు రవాణా అంశంలో ఇప్పటికే పోలీసులు కాల్‌డాటా, వాట్సాప్ చాటింగ్, జీపీఎస్ లొకేషన్, డబ్బు రవాణా చేసిన కార్ల యజమానుల వివరాలతో కూడిన పక్కా ఆధారాలను పోలీసులు సేకరించి ఐటీ అధికారులకు సమర్పించినట్టు తెలిసింది. డబ్బును ముఖ్యంగా ఖమ్మం, కొడంగల్, కామారెడ్డి, మల్కాజిగిరి తదితర నియోజకవర్గాలకు తరలించేందుకు పథకం పన్నినట్టు పోలీసుల విచారణలో తేలిందని సమాచారం. రెండు మూడు రోజుల్లో పట్టుబడిన నగదుకు సంబంధించి స్పష్టత వస్తుందని పోలీసువరా

## ఆటోలకు పర్మిట్ ఫీజులు రద్దు

**హైదరాబాద్, నవంబర్ 20 :**

తెలంగాణ రాష్ట్రంలోని ఆటోరిక్షా కార్మికులకు సీఎం కేసీఆర్ తీపికబురు అం దించారు. సోమవారం నాలుగు నియోజకవర్గాల్లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభల్లో ఆయన పలు హామీలు ఇచ్చారు. 'ఆటో రిక్షా కార్మికులకు వచ్చే ఆదాయమే తక్కువ. మోదీ సర్కారు డీజి ల్ ధర పెంచడం వల్ల విపరీతంగా దెబ్బతిన్నరు. దేశవ్యాప్తంగా ఆటో రిక్షాల నుంచి ముక్కుపిండి వసూలు చేస్తున్న పన్నులు రద్దు చేశాం. రూపాయి పన్ను కూడా లేదు. వాళ్లకు ఇంకో బాధ ఉన్న ది. ఏడాదికి ఒకసారి రూ.700 పెట్టి ఫిట్‌నెస్ చేయించుకోవాలి. సర్టిఫికెట్ కోసం రూ.500 మొత్తంగా రూ.1200 చెల్లించాల్సి ఉంది. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రాగానే ఆటోరిక్షాలకు ఫిట్ నెస్, సర్టిఫికెట్ చార్జీలను మాఫీ చేస్తాం' అని కేసీఆర్ ప్రకటిం చారు. కరీంనగర్‌కు తనకు ఏదో సుతి ఉన్నదని, ఇక్కడ ఏదో స్కీమ్‌ను ప్రకటిస్తున్నానని, అదే తరహాలోనే ఆటోరిక్షా కార్మికుల కు ప్రకటిస్తున్నానని హామీ ఇచ్చారు. తక్కువ ఆదాయమున్న ప్రతి ఒక్కరికీ సాయం చేసుకుంటూ పోతామని భరోసా ఇచ్చారు.

# కేంద్ర మంత్రి పదవి ఇస్తానంటే వద్దని చెప్పిన, ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నా

-భూకబ్జాలు, లంచాలతో కోట్లు దండుకున్న నువ్వా నా గురించి మాట్లాడేది - బండి సంజయ్
-మంత్రిగా ఉంటూ రేషన్ కార్డులు, ఇండ్లు ఇవ్వలేని దద్దమ్మవి, కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు నయీం బ్రదర్స్
-మీకోసం జైలుకు పోయిన చరిత్ర నాది, కేటీఆర్ సీఎం అయితే, హరీష్, కవిత, సంతోష్ ఔట్
-బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ సీఎం పక్కా, మోదీ మాట ఇస్తే ఎస్సీ వర్గీకరణ తథ్యం
-కరీంనగర్ లో మార్పు వస్తేనే మీకు న్యాయం జరుగు తుంది, కాంగ్రెస్, బీఆర్ఎస్ మోసాలను నమ్మకండి
-కరీంనగర్ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ వినతి
-సంజయ్ కు ఘన స్వాగతం పలికిన ప్రజలు, బండి సమక్షంలో చేరిన 200 మంది విశ్వకర్మలు





**కరీంనగర్ జిల్లా బ్యూరో,20 నవంబర్ (అక్షరం న్యూస్):**
కమలాకర్.. నీలెక్క అవినీతి చేయడానికి నేనేమైనా అధికారంలో ఉన్నానా? నీ లెక్క భూకబ్జాలు చేసి ప్రజలను దోచుకున్నానా? 4 ఏళ్లు పోరాటాలు చేసిన. ప్రజల కోసం జైలుకు పోయిన. నాకు కేంద్ర మంత్రి పదవి ఇస్తానంటే వద్దని ప్రజల కోసం పోరాడుతున్నా నువ్వా నా గురించి మాట్లాడేది? అంటూ కరీంనగర్ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ధ్వజమెత్తారు. మంత్రి గా ఉంటూ రేషన్ కార్డులు, ఇండ్లు, ఉద్యోగాలు ఇవ్వని గంగుల కమలాకర్ ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడగడానికి వస్తున్నారో నిలదీయండి, అంటూ పిలుపునిచ్చారు. నేను పోరాడుతుంటే ,నాపై పదేపదే అవినీతి మరక వేస్తురీ బీఆర్ఎస్ నేతలు బూతులు తిడుతున్నారని చెప్పిన బండి సంజయ్ అసలు తాను చేసిన పాప మేంటని ప్రశ్నించారు. పేదల కోసం పోరాడి జైలుకు పోవడమే తప్పా? కరీంనగర్ కు రూ.9 వేల కోట్లు తేవడమే తప్పా? అని అన్నారు. కరీంనగర్ ఎమ్మెల్యేగా ఒక్క ఛాన్స్ ఇవ్వాలని ఆయన అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ లోని సుభాష్ నగర్ లో ప్రచారం చేసిన బండి సంజయ్ గాంధీ విగ్రహం వద్దకు తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. విశ్వకర్మ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ ఆధ్వర్యంలో సుమారు 200 మంది విశ్వకర్మ సంఘం నాయకులు బండి సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా హాజరైన భారీ జనసందోహాన్ని ఉద్దేశించి బండి సంజయ్ ప్రసంగించారు.

ముఖ్యాంశాలు

ఎంపీగా ఉంటూ 9 వేల కోట్ల నిధులు తీసుకొచ్చిన. స్మార్ట్ సిటీ, ఆర్వోబీ, రోడ్లకు నిధులు తెచ్చిన. దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమా? నేను అభివృద్ధి గురించి మాట్లాడుతుంటే, నేను అవినీతికి పాల్పడుతున్నానట, అందుకే ఎంపీ టిక్కెట్ ఇవ్వలేదని చెబుతున్నడు. గంగులను చూస్తే నవ్వొస్తుంది. నేనేమైనా అధికారంలో ఉన్నానా? పేదల కోసం కొట్లాడిన. నాకు మోదీ కేంద్ర మంత్రి పదవి ఇస్తానంటే వద్దన్నా. ఎంపీ టిక్కెట్ ఇస్తానంటే వద్దని చెప్పి, ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నా. ప్రజా సమస్యలపై నేను పోరాడుతుంటే, కేసీఆర్, గంగుల కమలాకర్ కలిసి నాపై దాడి చేసి జైలుకు పంపారు. నేను మీ కోసం కొట్లాడితే, పేదల కోసం సర్కార్ ను నిలదీస్తే కేసీఆర్ నాకిచ్చిన గిఫ్ట్ 74 కేసులు. కరీంనగర్ ప్రజలను నేను కోరేదొక్కటే, మీకోసం కొట్లాడేది ఎవరో మిమ్ముల్ని మోసం చేసి దోచుకునే దెవరో ఆలోచించి ఓటేయండి, పువ్వు గుర్తుపై ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నా అని అన్నారు.

# జిల్లాను నెంబర్ వన్ లో ఉంచాలి సభ్యత్వం పెంచాలి...

## జీఎస్టీ కోఆర్డినేటర్ శ్యాంబాబు

**ఖమ్మం/ వైరా నవంబర్ 20 (అక్షరంన్యూస్)**

లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320 ఈ ఖమ్మంజిల్లా నల్గొండ జిల్లా సెకండ్ క్యాబినెట్ మీటింగ్ జిల్లా గవర్నర్ శివప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా మల్టిపుల్ చైర్మన్ తీగల మోహన్ రావు సమక్షంలో 8 రీజియన్ల సభ్యత్వ వివరాలను కొత్త సభ్యుల వివరాలను జిఎంటి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు అందించారు జిల్లాలో మొత్తం సభ్యత్వాలు 3959 అని 320 కొత్త సభ్యులు జిల్లాలో ఐదు క్లబ్బులు పదిమంది కొత్త సభ్యులను చేర్పించార ని భద్రాచలం మునగాల నల్లగొండ ఎలైట్ నల్గొండ గెలాక్సీ నలగొండ స్టార్స్ లు కొత్త సభ్యులను చేర్పించారని అన్నారు.ఐదుగురు కొత్త సభ్యులను నల్గొండ ఆదర్శ నల్లగొండ డైమండ్ నల్గొండ పాల్వంచ కిన్నెరసాని కొత్త సభ్యులు చేర్పించారని తెలిపారు.ఆయా క్లబ్బులకు డయాబెటిక్ కిట్టులను అందించారు 8 రీజియన్లలో రీజియన్ వన్ లో 8 క్లబ్లు ఉన్నాయని 356 మంది సభ్యులు లో మంది సభ్యులు జోన్ వన్ లో 142 మంది జోన్ 2 లో 41 మంది , జోన్ 3 లో 173 మంది సభ్యులు ఉన్నారని అలాగే రీజన్ టు లో ఏడు క్లబ్ లు 271 సభ్యత్వాలు ఉన్నాయని జోన్ వన్ లో 173 జోన్ 2 లో 98 సభ్యులు ఉన్నారని అలాగే రీజియన్-3లో 11 క్లబ్బులు 556 సభ్యులు ,జోన్ వన్ లో 207 టూలో 163 జోన్ 3 లో 186 మంది ఉన్నారని తెలిపారు జోన్ ఫోర్ లో 346 సభ్యులు 9 క్లబ్బుల్లో జోన్ 1లో 213 జోన్ 2లో 133, ఉన్నారని తెలిపారు అదే విధంగా జోన్ ఫిఫ్త్ లో 656 మంది సభ్యులు 12 క్లబ్లు ఉన్నాయని జోన్ వన్ లో 369 రెండులో 127 మందిసభ్యులు ఉన్నారని తెలిపారు జోన్ సిక్స్ లో 762 మంది సభ్యులు 11 క్లబ్బులు ఉన్నాయని , జోన్ వన్ లో 395 మంది జోన్ 2 లో 212 త్రీ లో 155 మంది ఉన్నారని తెలిపారు. జోన్ ఏడులో 631 మంది సభ్యులు తొమ్మిది క్లబ్బులు ఉన్నాయని జోన్1లో 168 2లో 361 3లో 102 సభ్యత్వాలు ఉన్నాయని తెలిపారు అదేవిధంగా జోన్ 8లో 361 మంది సభ్యులు 9 క్లబ్బులు ఉన్నాయని జోన్ వన్ లో 113 మంది జోన్ 2 లో 188 మంది జోన్ 3లో 60 మంది ఉన్నారని శ్యాం బాబు పేర్కొన్నారు అదేవిధంగా జిల్లాలో సభ్యత్వాలు పెంచాలని జిల్లా నెంబర్ వన్ స్థానంలో ఉంచాలని క్లబ్ ల రీజన్ చైర్మన్లు జోన్ చైర్మన్ జిల్లాలో ఉన్న క్లబ్బు ప్రెసిడెంట్ కు సూచించారు. డిసెంబర్ 31 లోపు అన్ని క్లబ్బులు సభ్యత్వాలు పెంచాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఘాట్ అంబాసిడర్లు డాక్టర్ కాపా మురళీకృష్ణ, మోత్కూరి మురళీధర్ రావు, ధారా కృష్ణారావు, ఆచవరపు రాఘవరెడ్డి, వైస్ డిస్టిక్ గవర్నర్ వన్ యారాల ప్రభాకర్ రెడ్డి, జిల్లా సెక్రెటరీ సాతులూరి సత్యనారాయణ, రీజియన్ సెక్రెటరీ రామారావు, జోన్ చైర్మన్లు రీజియన్ చైర్మన్లు వైస్ డిస్టిక్ గవర్నర్ 2 నంబూరి మధుసూదన్ రావు, జిఎంటి కోఆర్డినేటర్లు జి ఎల్ టి కోఆర్డినేటర్ కొండపల్లి రేణుక, ధనుంజయ్, డిస్టిక్ మహిళా కోఆర్డినేటర్ ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## వీర్నపల్లి మండల కేంద్రంలో ర్యాలీ ప్రచారం..



**రాజన్న సిరిసిల్ల జిల్లా /వీర్నపల్లి మండలం/ నవంబర్ 20 (అక్షరం న్యూస్):**
మండల కేంద్రంలో బూత్ అధ్యక్షుడు మాడుగుల లింబాద్రి శక్తి కేంద్రం ఇంచార్జ్ పిట్ల నాగరాజు ఆధ్వర్యంలో బిజెపి పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ అభ్యర్థి రుద్రమ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ర్యాలీ ప్రచారాన్ని సోమవారం నిర్వహించారు ఈ సందర్భంగా బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ సిరిసిల్ల నియోజకవర్గ అభ్యర్థి రాణి రుద్రమ రెడ్డిని కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు మల్లేశం, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నరేష్ ,సీనియర్ నాయకులు కాజీబాబు, వినోద్, ప్రవీణ్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## కార్తీకమాసం రోజున ఖమ్మం గుంటు మల్లేశ్వర స్వామి దేవస్థానంలో ఎంపీ నామ నాగేశ్వరరావు దంపతులు ప్రత్యేక పూజలు...

**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 20 (అక్షరంన్యూస్)**
కార్తీక సోమవారం సందర్భంగా ఖమ్మం గుంటు మల్లేశ్వర స్వామి దేవస్థానం లో బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు - చిన్నమ్మ దంపతులు , వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. దేవస్థానం సిబ్బంది, అర్చకులు ఆలయ మర్యాదలతో వారికి ఘన స్వాగతం పలికి, స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు అందజేసి, గౌరవించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.



## నరేంద్ర మోడీ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం..

### -బూత్ అధ్యక్షుడు బండారి మహేష్



**రాజన్న సిరిసిల్ల జిల్లా /వీర్నపల్లి మండలం/ నవంబర్ 20 (అక్షరం న్యూస్):**
మద్దిమల్ల గ్రామంలో బూత్ అధ్యక్షులు బండారి మహేష్ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బూత్ అధ్యక్షుడు బండారి మహేష్ మాట్లాడుతూ 10 సంవత్సరాల పాలనలో అభివృద్ధి చేస్తానని చెప్పి ఏమాత్రం కూడా చేయలేదు డబ్బులు బెడ్ రూమ్ లో ఇచ్చిన దాఖలాలు లేవు కుటుంబ పాలన తప్పించి చేసింది ఏమీ లేదు. కేంద్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు అందిస్తుంది. నరేంద్ర మోడీ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం కాబట్టి ఒక్కసారి అవకాశం ఇచ్చి బిజెపి అభ్యర్థి రాణి రుద్రమ రెడ్డికి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యువకులు మహిళలు గ్రామస్తులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ఓటు హక్కు అవగాహన ర్యాలీ

**రాజన్న సిరిసిల్ల/ టౌన్/ నవంబర్ -20(అక్షరం న్యూస్):**
పట్టణంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు ఓటు హక్కు ప్రాముఖ్యతను ఓటుకు ఉన్న పవర్ గుర్తు చేస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకొని సరైన నాయకున్ని ఎన్నుకోవాలని ఉపాధ్యాయులు విద్యార్థులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఫ్లాకార్డ్స్ తో విద్యార్థులు నేతన్న చౌక్, అంబేద్కర్ చౌక్ గాంధీ మీదుగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజు రెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## అన్నారుగూడెంలో కాంగ్రెస్ నాయకులు మారెళ్ళ లక్ష్మణరావు ఇంటింట ప్రచారం...



**ఖమ్మం/తల్లాడ నవంబర్ 20 ( అక్షరంన్యూస్)**
తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారెళ్ళ లక్ష్మణరావు సోమవారం రాత్రి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికితిరిగి చేతి గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మట్టా రాగమయి దయానంద్ కి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్, మారెళ్ళ మల్లికార్జునరావు,సొసైటీ డైరెక్టర్ గోవింద్ శ్రీనివాసరావు, పొన్నం కృష్ణయ్య, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, దుగ్గిన్ని గోపయ్య,దొడ్డ వెంకటయ్య ట్రాక్టర్ శీను,కొమ్మినేని వెంకటేశ్వరరావు లోకల్ కె.వి, గోర్ల ఇస్సాక్,టిడిపి నాయకులు గొర్ల రవి,కొత్తపల్లి దానయ్య,గుమ్మవలరాజు, ఎల్లంకి వెంకటయ్య,షేక్ యాకుబ్ పాషా, దావీదు, అగస్టీన్,సుధ నరసింహారావు, నున్న సందీపులు, కాటయ్య, ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షులు తరుణ్, దొడ్డ సత్యం, మారెళ్ళ శ్రీహర్ష, ఇసనపెల్లి పిచ్చయ్య, పెద్ద ఎత్తున యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## పల్లాను కలిసిన రెడ్డి సంఘం సభ్యులు...



**బచ్చన్నపేట/నవంబర్20/అక్షరం న్యూస్:**
జనగామ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డిని బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డి పల్లి సిద్దేశ్వర రెడ్డి సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. రెడ్డి సంఘం పక్షాన తనకు పూర్తి మద్దతు ఇస్తామని సభ్యులు తెలిపారు. అనంతరం పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... రెడ్డి సంఘం అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చాడు. కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దేశ్వర రెడ్డి సంఘం అధ్యక్షులు ఇమ్మడి మధుసూదన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాపర్తి హరిప్రసాద్, బీఆర్ఎస్ నాయకులు మల్లవరం వెంకటేశ్వర్ రెడ్డి, ఇమ్మడి జితేందర్ రెడ్డి, రెడ్డి సంఘం సభ్యులు ఆగం రెడ్డి, రమేష్ రెడ్డి, నర్రా దామోదర్ రెడ్డి, యాకం రెడ్డి, చల్ల అనిల్ రెడ్డి, మల్లవరం ఎల్లారెడ్డి, తిరుపతి రెడ్డి, సుదర్శన్ రెడ్డి, అజయ్ రెడ్డి, లక్ష్మారెడ్డి, సిద్దారెడ్డి, రాజేందర్ రెడ్డి, మాధవరెడ్డి, వేణు, చంద్ర మోహన్ రెడ్డి, బందెల రాజు, మహేందర్ రెడ్డి, మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం...



**రాజన్న సిరిసిల్ల జిల్లా/ వీర్నపల్లి మండలం /నవంబర్ 20 అక్షరం న్యూస్**
ఎర్రగడ్డ తండా గ్రామంలో భారతీయ జనతా పార్టీ నాయకులు శక్తి కేంద్రం ఇంచార్జి బానోత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు ఈ సందర్భంగా బూత్ అధ్యక్షులు మాట్లాడుతూ నిన్నటి రోజున భారతీయ జనతా పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలు రైతులకు పెద్దపీట వేసే విధంగా ఉన్నాయి బిజెపి అధికారంలోకి వస్తే వారికి మద్దతు ధర 3000 ఒక 100 రూపాయలు ప్రకటించడం చాలా సంతోషకరమైన విషయం ఇప్పుడు ఎరువులపై ఇస్తున్న 18 వేల రూపాయల సబ్సిడీతో పాటు చిన్న సన్నకారు రైతులకు ఎరువులు విత్తనాల విషయంలో 2005నంగా సబ్సిడీ ప్రకటించింది అని అన్నారు రైతులకు మద్దతుగా నిలబడిన భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి రాణి రుద్రమ నీ భారీ మెజారిటీతో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బానోత్ విష్ణు నాయక్, బానోత్. రాజు,బానోత్. సంతోష్ భూక్య చిన్య.నాయక్,భూక్య నరేష్, బానోత్ హంస భాయ్. భూక్య ఐలా బాయ్ బానోతు నిర్మలబాయ్,మాలోత్ కిషోర్. మాలోత్.సాయికుమార్,బానోత్ సుధాకర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా ప్రచార కార్యక్రమం



**రాజన్న సిరిసిల్ల జిల్లా/ వీర్నపల్లి మండలం /నవంబర్ 20 (అక్షరం న్యూస్):**
మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో గొడుగు సంజీవ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర అభ్యర్థి లగిశెట్టి శ్రీనివాస్ ను గెలిపించాలని ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గొడుగు సంజీవ్ మాట్లాడుతూ 10 సంవత్సరాల కాలంలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది స్వతంత్ర అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న లగిశెట్టి శ్రీనివాస్ ను గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తారని తెలియజేశారు ఒక్కసారి అవకాశం ఇచ్చి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారితో గెలిపించండి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శేఖర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాష్ గౌడ్ ను గజమాలతో సత్కరించిన శ్రావణ్, రాఘవేందర్

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 20/ అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీ పుప్పల్‌గూడలో రోడ్ షోలో పాల్గొన్న బీ ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాష్ గౌడ్ ను గజమాలతో సత్కరించిన రాజేంద్రనగర్ బీఆర్ఎస్వీ నియోజకవర్గం ఇంచార్జి శ్రావణ్ కుమార్, మణికొండ బీ.ఆర్.ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాఘవేందర్



# అభివృద్ధి చేశాము కనుకనే ఓటు అడిగే హక్కు మాకే ఉంది..

-మాయ మాటలు చెప్పే వారిని ప్రజలు నమ్మొద్దు.
-అన్ని వర్గాల మద్దతు బీఆర్ ఎస్ కే ఉంది..
-బీజేపీ హామీలకు విశ్వసనీయత లేదు..
-తెలంగాణా లో బీఆర్ఎస్ ప్రభంజనం ఖాయం..
-వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..
-మూడోసారి సీఎం అయ్యేది కేసీఆరే...
-విలేకరుల సమావేశంలో ఎంపీ నామ నాగేశ్వరరావు స్పష్టీకరణ..

**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 20 (అక్షరంన్యూస్)**

దేశంలోనే తెలంగాణాను నెంబర్ వన్ గా అభివృద్ధి చేశాము కనుకనే మళ్లీ ప్రజల్ని ఓటు అడుగుతున్నామని, ఓటు అడిగే హక్కు మాకు మాత్రమే ఉందని, మాయ, మోసపు మాటలు చెప్పే వారికి లేదని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు అన్నారు. మధిర లో రేపు జరిగే సీఎం ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను సోమవారం పరిశీలించిన అనంతరం ఎంపీ నామ నాగేశ్వరరావు విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ ప్రభంజనం కొనసాగుతుందని అన్నారు. సీఎం సభలకు అమితమైన ప్రజా ఆదరణ లభిస్తుందని, రాష్ట్రంలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని , మూడోసారి సీఎం అయ్యేది కేసీఆరేనని నామ అన్నారు. మధిరలో లింగాల కమలరాజును మంచి మెజార్టీతో గెలిపించాలని కోరారు. వారు పాలించిన కాలంలో ప్రజలకు చేసింది శూన్యమని, పైగా ఆరు గ్యార%శీ%టీలంటూ వారంటీ లేని మాయ మాటలు చెబుతూ ప్రజల్ని నమ్మించే ప్రయత్నం చేస్తూ బురిడీ కొట్టిస్తున్నారని, అటువంటి వారి పట్ల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని అన్నారు.వారిని ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదన్నారు. బీఆర్ఎస్ చేసేదే చెబుతుందని,



మూడోసారి ప్రభుత్వం ఏర్పడగానే మేనిఫెస్టో ను బ్రహ్మాండంగా అమలు చేసుకుందామని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలు, రైతులు, మహిళలు, దళితులు, గిరిజనులు బీఆర్ ఎస్ పక్షంగానే ఉన్నారని తెలిపారు. వీరంతా బీఆర్ఎస్ కే పట్టం గడతారని అన్నారు. ఏమాత్రం ప్రజల్ని పట్టించుకోని వారిని ప్రజలు నమ్మి ఓటేసే ప్రసక్తే లేదని నామ స్పష్టం చేశారు. రాష్ట్ర బాగోగులు ఏనాడు పట్టని బీజేపీ ని ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మరని అన్నారు. రాష్ట్రానికి ఒక్క మెడికల్ కాలేజీ, ప్రాజెక్టు, ఒక్క రూపాయి ఇవ్వని బీజేపీ మాటలు , హామీలను ప్రజలు ఎంత మాత్రం విశ్వషించరని అన్నారు. లింగాల కమలరాజు ను మంచి మెజార్టీతో గెలిపించి, అసెంబ్లీకి పంపాలని నామ నాగేశ్వరరావు ఓటర్లను కోరారు. విలేకరుల సమావేశంలో పార్టీ మధిర అభ్యర్థి లింగాల కమల్ రాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ కొండబాల కోటేశ్వ రరావు, డీసీసీబీ వైస్ చైర్మన్ దొండపాటీ వెంకటే శ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు రావూరి శ్రీనివాస్ రావు, మొండితోక జైకర్ , రంగిశెట్టి కోటేశ్వరరావు, కనుమూరి వెంకటేశ్వరరావు,చావా వేణు,అరిగె శ్రీనివాస రావు, చిత్తారు నాగేశ్వరావు,వాసిరెడ్డి నాగేశ్వరరావు,కొఠారి రాఘవరావు,బండారు అంజనరావు,చింతనిప్పు కృష్ణ చైతన్య,టీఏసీ సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, తన్నీరు రవి, చీకటి రాంబాబు, హరీష్ తాళ్లూరి తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఎన్నికలు తెలంగాణ దశాదిశా మార్చే ఎన్నికలు

- కమ్యూనిస్టుల మద్దతు కాంగ్రెస్ కే
- ఆత్మ బలిదానాలతో తెలంగాణ ఏర్పడింది
- బహుజన తెలంగాణ, బతుకు తెలంగాణ కావాలి
- చాడ వెంకట రెడ్డి, కేకే మహేందర్ రెడ్డి



**రాజన్న సిరిసిల్ల బ్యూరో/నవంబర్ 20 (అక్షరం న్యూస్):**
సిరిసిల్ల పట్టణంలోని స్థానిక పద్మశాలి కళ్యాణ మండపంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జనరల్ బాడీ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి హాజరయ్యారు. కమ్యూనిస్టుల మద్దతు కాంగ్రెస్ నేతైన కేకే మహేందరెడ్డి కి ఉంటుందని ఆయన తెలిపారు.సిపిఐ జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ.. ఈ ఎన్నికలు తెలంగాణ దశాదిశా మార్చే ఎన్నికల అని అన్నారు. నీళ్లు నిధులు నియామకాల పేరుతో ఏర్పడ్డ తెలంగాణ ఆ దశగా అడుగులు వేయలేదనీ అన్నారు. కెసిఆర్ కు ఉద్యమ సమయంలో ఇద్దరు ఎంపీలు మాత్రమే ఉండేవారని, అన్ని పార్టీలు కలిస్తేనే తెలంగాణ ఏర్పడిందని అన్నారు. 1200 వందల మంది ఆత్మ బలిదానాల తో తెలంగాణ ఏర్పడిందని అన్నారు. గత ప్రభుత్వాలు కట్టిన నాగార్జునసాగర్ లాంటి ఎన్నో కట్టడాలు రిజర్వాయర్లు ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉన్నాయని కెసిఆర్ హయంలో నిర్మించిన మేడిగడ్డ ప్రాజెక్టు ఎలా ఉందో అర్థం ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. నాణ్యతా ప్రమాణ లోపాలతో ప్రాజెక్టులు నిర్మించా రని తెలిపారు. ఆత్మగౌరవ తెలంగాణ అబాసపాలైందని ప్రజాస్వామ్యం కెసిఆర్ హయాంలో అపహాస్యం అయిందని అన్నారు. కమ్యూనిస్టు పార్టీలు మాట ఇస్తే మాటకు కట్టుబడి ఉంటాయని ఈసారి కాంగ్రెస్ అభ్యర్థి కే కే మహేందర్ రెడ్డికే తమ పూర్తి మద్దతని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు సీపీఐ కు ఏలాగైతే పనిచేస్తారో, కాంగ్రెస్ పార్టీ కూడా అలాగే పని చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.
అనంతరం కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సిరిసిల్ల ప్రాంతం చైతన్య గల ప్రాంతమని అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమాలు, దేశ స్థాయి ఉద్యమాలు ,సిరిసిల్లలో పురుడుపోసుకున్నాయని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయం లో పార్టీలకు అతీతంగా అందరూ రోడ్ల పైకి వచ్చి ఉద్యమాలు చేశారని అన్నారు. ఎందరో ఆత్మబలిదానాలతో తెలంగాణ ఏర్పడిందని, త్యాగాలు తెలంగాణ ప్రజలకు అయితే, భోగాలు మాత్రం కేసీఆర్ కుటుంబానికి చెందిదనీ ఏద్దేవా చేశారు. భౌగోళికంగా తెలంగాణ ఏర్పడిందే కానీ తెలంగాణ అసలు ఆశ యాలు పూర్తి కాలేదని తెలిపారు. ఇక్కడి ప్రజలకు కావలసింది బహుజన తెలంగాణ, బతుకు తెలంగాణ అని అన్నారు. రాజకీయ భవిష్యత్తు సైతం లెక్కచేయకుండా సోనియాగాంధీ తెలంగాణ ఏర్పాటుకు కృషి చేస్తే కెసిఆర్ కుటుంబం తెలంగాణను పట్టిపీడిస్తుందని అన్నారు. తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లు అయ్యిందని అన్నారు. కెసిఆర్ కేటీఆర్ లు పంచభూతాలను చేపట్టారని తెలిపారు. సిరిసిల్లలో సాండ్ మాఫియా, ల్యాండ్ మాఫియా, బతుకమ్మ చీరల మాఫియా, నడుస్తుందని వీరందరికీ కేటీఆర్ నాయకుడు లాగా వ్యవహరిస్తు న్నారని అన్నారు. నేరెళ్ల ఘటన ఇంకా కళ్ళ ముందు మెదలాడుతూనే ఉందని, అక్రమ ఇసుక రవాణా అడ్డుకున్న యువ కులను సంసారానికి పనికి రాకుండా పోలీసులతో థర్డ్ డిగ్రీ చేయించారని అన్నారు. రాజకీయ భవిష్యత్తు కోసం తెలంగాణను అడ్డం పెట్టుకున్న కేసీఆర్ కు తెలంగాణ ప్రజలు రెండుసార్లు అవకాశం ఇచ్చారని తెలంగాణ ఏర్పాటుకు కోసం రాజకీయ భవిష్యత్తును కూడా లెక్కచే యని కాంగ్రెస్ కు ఒకసారి అవకాశం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగుల సత్యనారాయణ గౌడ్, చక్రధర్, గడ్డం నర్సయ్య, కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ మాజీ కౌన్సిలర్ యేల్లే లక్ష్మీనారాయణ, పంతం రవి ,గుంటి వేణు, చక్రధర్ రెడ్డి, సామల మల్లేశం , గోలి వెంకటరమణ ,గోనె ఎల్లప్ప ,కమ్యూనిస్టు లీడర్లు తదితరులు పాల్గొన్నారు

# ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలి

క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు సందర్శన
సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్

**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/నవంబర్ 20 (అక్షరం న్యూస్)**
ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేల జిల్లా లో పకడ్బంది భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అన్నారు. సోమవారం రోజున గంబిరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు అయిన నాగంపేట,ముస్తఫానగర్, గంబిరావుపేట,కొత్తపల్లి గ్రామాలను సందర్శించి క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవలసిన భద్రత చర్యల మీద అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. జిల్లాలో క్రిటికల్ గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునెల తగిన బందోబస్తు చర్యలను తీసుకోనున్నట్లు తెలిపారు. పోలీస్ సిబ్బంది విసిబుల్ గా ఉంటూ క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను నిరంతరం సందర్శిస్తూ అక్కడి ప్రజలకు ప్రశాంత వాతావరణంలోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎటువంటి గొడవలు లేకుండా ఎన్నికలను సజావుగా నిర్వహించేలా తోడ్పాటు అందించాలని అవగాహన కల్పించాలన్నారు. క్రిటికల్ ప్రాంతాల్లో వీలైనంత ఎక్కువగా ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్, వాహన తనిఖీలు, లు నిర్వహించి ఓటర్ల కు భద్రతా భావాన్ని కలిగించాలన్నారు. ఎన్నికల పోలింగ్ తేదీ దగ్గర పడుతున్న సందర్భంగా రెట్టించిన ఉత్సాహంతో పనిచేయాలని, ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున విధుల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే శాఖపరమైన చర్యలు తప్పవన్నారు.



పెద్దమ్మ చేక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ.
అనంతరం పెద్దమ్మ చెక్ పోస్ట్ తనిఖీ చేసి వాహన తనిఖీలు చేసి వాహనాలను నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతో పాటు, ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహారించందంతో పాటు, వాహనాలను క్షుణ్ణముగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు.
ఎస్పీ వెంట ఎల్లారెడ్డిపేట సి.ఐ శశిధర్ రెడ్డి, గంభీరావుపేట ఎస్.ఐ మహేష్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# చేయి చేయి కలుపుదాం బీజేపీని గెలిపిద్దాం : బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 20/ అక్షరం న్యూస్ :**
అందరం చేయి చేయి కలిపి రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని భారతీయ జనతా పార్టీ నియోజకవర్గం అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆరాంఘర్ లో ఆత్మీయ సమ్మేళనంను తోకల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. లక్ష్మీనారాయణ విల్లా అపార్ట్మెంట్ వాసులతో తోకల శ్రీనివాస్‌రెడ్డి సమావేశమయ్యారు. అపార్ట్మెంట్ లలో కలియ తిరుగుతూ ప్రజలను తోకల శ్రీనివాస్‌రెడ్డి పలకరించారు. అపార్ట్మెంట్ వాసుల కష్టసుఖాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానని భరోసా ఉందన్నారు. మన పాలన వస్తుందని, కష్టాలు తొలగిపోతాయని హామీ ఇచ్చారు. తోకల శ్రీనివాస్ రెడ్డి భరోసాపై అపార్ట్మెంట్ వాసులు హర్షాతిరేకలు వ్యక్తం చేశారు. గెలుపు పై ఎలాంటి అనుమానాలు ప్రజలు పెట్టుకోవద్దన్నారు. గెలిచిన తర్వాత థాంక్స్ మీటింగ్ లో పండుగ చేసుకుందామని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నరేందర్ రెడ్డి, శ్రీనాథ్, బుచ్చి రెడ్డి, స్థానిక యువత పాల్గొన్నారు.



## తెలంగాణలో ప్రభుత్వ ఏర్పాటు లో బీజేపీ దే కీలక పాత్ర

– మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర రెడ్డి

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 20/ అక్షరం న్యూస్ :**
అత్తాపూర్ లో మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో బీజేపీలో భారీగా చేరారు. సీనియర్ నేత రేసు మల్లారెడ్డితో కలిసి కాషాయ కండువాను వందలమంది యువకులు కప్పుకున్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే బీఆర్ఎస్‌కు వేసినట్లే అన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేసి వృథా చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికారులకు కూడా మాట్లాడే అవకాశం లేదన్నారు. దళిత ముఖ్యమంత్రి, రేషన్ కార్డులు, దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగ భృతి, ఇంటికో ఉద్యోగం అని చెప్పిన ముఖ్యమంత్రి ఏ హామీలనూ నెరవేర్చలేదన్నారు. చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 4 సీట్లను బీజేపీ గెలుచుకోవడం ఖాయమన్నారు. కేసీఆర్ కు, మోదీకి నక్కకు, నాగ లోకానికి ఉన్నంత తేడా ఉందని వ్యాఖ్యానించారు. సర్వేల పేరుతో హడావుడి తప్ప కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలలో సరుకు లేదన్నారు. లిక్కర్ స్కామ్ లో కవిత అరెస్టు ఖాయమని జోష్యం చెప్పారు. ఓటుకు రూ.6 వేల వరకు ఇవ్వడానికి కూడా బీఆర్ఎస్ రెడీ అవుతోందన్నారు. రాజేంద్ర నగర్ లో తోకల శ్రీనివాస్ రెడ్డి గెలుపు ఖాయమన్నారు. బీజేపీ కార్యకర్తలు 10 రోజులు విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తోకల శ్రీశైలం రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, కార్పొరేటర్ సంగీత, బీజేపీ కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ లోకి చేరికలు

కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యంసిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి



**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/నవంబర్ 20 (అక్షరం న్యూస్)**
గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో టిఆర్ఎస్ ఇతర పార్టీల నుండి సుమారు 20 మంది నాయకులు కార్యకర్తలు గ్రామ శాఖ అధ్యక్షులు ఓరగంటి నర్సింలు ఆధ్వర్యంలో, కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి వారికీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నర్మాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో కేకే మాట్లాడుతూ, అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని టిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో నాయకులు చేరుతున్నారన్నారు. 6 గ్యారంటీలతో ప్రచారం నిర్వహిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ గెలిచిన తర్వాత 90 రోజులలో ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తామన్నారు. తెలంగాణను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు మరువకూడదని, స్థానికుడైన నన్ను భారీ మెజారిటీతో గెలిపించాలని, నవంబర్ 30న చేతి గుర్తుపై ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హమీద్, పట్టణాధ్యక్షులు పాపగారి రాజు, నిమ్మల తిరుపతి గౌడ్, నాగయ్య, చాత్ర బోయిన చిన్నమల్లయ్య, చాత్ర బోయిన పెద్ద మల్లయ్య, చాత్రబోయిన తిరుపతి, బత్తిని శ్రీహరి, కన్నెబోయిన లింగం, లచ్చయ్య, రాజయ్య, బాలయ్య, మండల నాయకులతో పాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రకాష్ గౌడ్ ను గజమాలతో సత్కరించిన బషీర్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 20/ అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పుప్పాలగూడ పాషా కాలనీ లో రోడ్ షో లో పాల్గొన్న బీ ఆర్ ఎస్ పార్టీ ప్రకాష్ గౌడ్ ను గజమాలతో సత్కరించిన గండిపేట్ మండల్ మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ బషీర్

## కాంగ్రెస్ లో చేరిన సర్పంచ్, మాజీ సర్పంచ్



**కోహెడ/సిద్దిపేట,నవంబర్ 20(అక్షరం న్యూస్)**
మండలం సముద్రాల, బత్తులవానిపల్లి, నాగసముద్రాల, లక్ష్మీపూర్, బస్వాపూర్ గ్రామాల్లో హుస్నాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నకిరేకొమ్ముల సర్పంచ్ సతీష్ మరియు బస్వాపూర్ మాజీ సర్పంచ్ తాటిపాముల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సానాది లక్ష్మణ్, మాజీ బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బూరుగుల శ్రీనివాస్, ముదిరాజ్ అధ్యక్షుడు చామంతుల మీనయ్య లు పొన్నం ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిజేపి, బీఆర్ఎస్ పార్టీలను పారద్రోలండి.

–తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన పొన్నం ప్రభాకర్ ను గెలిపించండి.
– రైతు రక్షణ సమితి అధ్యక్షులు పాకాల శ్రీహరి రావు



**హుస్నాబాద్/సిద్దిపేట,నవంబర్ 20(అక్షరం న్యూస్)**
కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిజెపి, బీఆర్ఎస్ పార్టీలను పూర్తిగా భారత్ లోని రైతు రక్షణ సమితి అధ్యక్షులు పాకాల శ్రీహరి రావు అన్నారు. సోమవారం హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ కు మద్దతు తెలుపుతూ రైతు సంఘాల నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాకాల శ్రీహరి రావు మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతన్నను చులకనగా చూస్తూ, రైతుల పట్ల వివక్షత చూపే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలైన బిజెపి, బీఆర్ఎస్ లను ఓడించాలని అన్నారు. పంట నష్టం వాటిల్లి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే పంట బీమాను, అనేక రకాల రుణాలను ప్రభుత్వాలు తొలగించాయని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరితో ఏ రైతు సంతోషంగా లేదని, అంత పెట్టుబడి కోసం అప్పులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నెరవేరుస్తామన్న హామీల్లో రైతు భరోసా పథకం రైతన్నకు లాభం చేకూరుస్తుందని పేర్కొన్నారు. ఏకకాలంలో రూ. 2 లక్షల ఋణ మాఫీ పథకం ద్వారా చిన్న సన్నకారు రైతన్న గోసలు తీరుతాయని పేర్కొన్నారు. హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ తెలంగాణ కోసం కొట్లాడిన నాయకుడని, అవకాశం ఇస్తే హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు కూడా తీరుస్తారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ మెంబర్, తెలంగాణ జేఏసీ నాయకులు కవ్వ లక్ష్మారెడ్డి, రైతు రక్షణ సమితి అధ్యక్షులు బాలకృష్ణారెడ్డి, రైతుల ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ముదిగంటి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజి జిల్లా కన్వీనర్ వెన్న రాజు, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ హుస్నాబాద్ మండల అధ్యక్షులు హనుమండ్ల శ్రీకాంత్ రెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్ష్నులు భీక్యా నాయక్, కోయడ కొమురయ్య, ఉప్పుల కుమారస్వామి, మేకల వీరన్న యాదవ్,చెప్యాల ప్రభాకర్ డా. ఎదులాపురం తిరుపతి, మడప యాదవ రెడ్డి, ఉప్పుల కుమార స్వామి, బొడుషెట్టి ప్రసాద్ , రైతు సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఇంటింటి ప్రచారం

**ఓదెల/పెద్దపల్లి నవంబర్ 20(అక్షరం న్యూస్)**



ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామంలో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం చేసిన సర్పంచ్ పిట్టల సరిత రవికుమార్ ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పోవాలంటే అదే విధంగా వరి ధాన్యం నిలువు దోపిడీ పోయి రైతులకు న్యాయం జరగాలంటే అధికార పార్టీ అక్రమాలు అరికట్టాలంటే కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# పెద్దపల్లిలో గెలుపు ఎవరిది రెండు పార్టీలకు చుక్కలు చూపిస్తున్న బిఎస్ పి




**ఓదెల/పెద్దపల్లి నవంబర్ 20(అక్షరం న్యూస్)**

పెద్దపల్లి నియోజకవర్గంలో ప్రధానంగా రెండు పార్టీలకు చుక్కలు చూపిస్తున్న బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి ఉష నీ నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి ఎలాగైనా ముచ్చటగా మూడోసారి అధికారం చేపట్టాలని విపరీత ప్రయత్నాలు చేస్తున్నారా! తాము చేపట్టిన సంక్షేమ పథకాలు తమను ఎలాగైనా గెలిపిస్తాయని అదే విధంగా గ్రామాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని ప్రతి ఇంటికి ఏదో ఒక సంక్షేమ పథకం అందించిన ఘనత మా పార్టీని ఆ ధీమతోటే ప్రజలంతా తమ వైపు ఉన్నారని తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు అదే విధంగా కొన్ని గ్రామాలలో నిరసన వ్యక్తమైన పట్టు విడవని విక్రమార్కుడిలా తమ ప్రయత్నాలను సాగిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు తప్పకుండా ఈసారి ముచ్చటగా మూడోసారి మళ్లీ ఎమ్మెల్యేగా గెల్పొందుతానని దీమతో వెళ్తున్నారు

ఇక దాసరి ఉష బీఎస్పీ పార్టీ అభ్యర్థి ఈపాటికి ఈ నియోజకవర్గంలో కనీసం ఒక్క వ్యక్తి కూడా పరిచయం లేదు కానీ అలాంటి పరిస్థితి నుండి రెండు పార్టీలకు ముచ్చమటలు పుట్టిస్తున్న స్థాయికి తీసుకువచ్చిన ఘనత ఒక దాసరి ఊసకే చెందుతుందని పలువురు చర్చించుకుంటున్న సంగతి తెలిసిందే అదే విధంగా ఇతర పార్టీల లాగా సంక్షేమ పథకాలు ఇంకెవ పథకాలను ఆశ చూపి ఆమె ప్రచారం చేయడం లేదు గ్రౌండ్ లెవెల్లో ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఇంటిలో నిరుద్యోగ సమస్య ఎలా ఉందో తెలుసుకొని తనకున్న కొన్ని కంపెనీల వల్ల నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తానని భరోసా కల్పించుకుంటూ ప్రజల రూపాయి రూపాయి జమ చేసి ఆ డబ్బుతోనే నామినేషన్ వేసిన సంగతి అందరికీ తెలిసిందే అదే విధంగా ప్రతి మహిళ బహుజన సమాజ్ పార్టీ వెంటనే నడుస్తుందని



ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు అదే స్ఫూర్తితో ప్రచారంలో దూసుకు వెళ్తుంది అదేవిధంగా నిరుద్యోగ విద్యార్థిని విద్యార్థుల విషయంలో తల్లిదండ్రులు కూడా కొంత సమాలోచన చేస్తున్నట్లు సమాచారం ఈ రెండు రాజకీయ పార్టీలు కేవలం మా పిల్లలను తాగుబోతులను తిరుగుబోతులను చేస్తున్నారు తప్ప పిల్లల భవిష్యత్తు ఆలోచించడం లేదని బహుజన సమాజ్ పార్టీ ఒక్కటే పిల్లల భవిష్యత్తు కోసం వాళ్ళ కాళ్ళ మీద వాళ్ళు నిలబడే విధంగా చర్యలు తీసుకుంటుందని వారికి ఒక నమ్మకం కలిగిందని ఈ యొక్క నమ్మకంతోటే బీఎస్పీ పార్టీకి అనేక ఆదరణ కలుగుతుందని కొంతమంది వాదన ఆ వాదనే బహుజన సమాజ్ పార్టీ రెండు పార్టీలకు చుక్కలు చూపిస్తుందని చర్చ జరుగుతుంది అదే కనుక నిజమైతే బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి దాసరి ఉష గెలుపొందిన ఆశ్చర్యపడవలసిన అవసరం లేదని కొంతమంది చర్చించుకుంటున్నారు అందుకోసమే బహుజన సమాజ్ పార్టీకి మహిళల ఆదరణ ఎక్కువ ఉందని కొంతమంది వాదన ఆ వాదన ద్వారానే ఈ నియోజకవర్గంలో ఇంత స్థాయి ఆదరణ ఉందని తెలుస్తుంది ఇక

కాంగ్రెస్ అభ్యర్థి చింతకుంట విజయ రమణారావు మొదటి నుండి విజయ రమణారావుకు విపరీతమైన అభిమానంతో రెండు సార్లు ఓడిపోయిన సానుభూతితో ప్రజలంతా కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని కొంత సమాచారం అదేవిధంగా ఇటీవలనే విపరీతమైన చేరికలతో పార్టీ ఫుల్లుగా అయిపోయిందని దీని ద్వారానే కాంగ్రెస్ పార్టీ ఫుల్ జోష్ మీద ఉందని తెలుస్తుంది అధికార పార్టీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి చేసిన అన్యాయాలను మోసాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లి పూర్తిగా సక్సెస్ అయ్యాడనే చెప్పచ్చు కానీ ఈ నేపథ్యంలో ఈ మధ్యకాలంలో 85% ఉన్న విజయ రమణ గ్రాఫ్ కొంత తగ్గుతుందని కొంతమంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ నేపథ్యంలో బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి ఉష కేవలం కాంగ్రెస్ పార్టీ ఓట్లను మాత్రమే ఎస్సీ ఎస్టీ మైనార్టీ బీసీ ఓట్లను తమ వైపు తిప్పుకుంటుందని మరో వాదన ఈ వాదనతో. బిఆర్ఎస్ పార్టీ కి కలిసి వస్తుందని బిఆర్ఎస్ నాయకుల వాదన వినిపిస్తుంది చివరికి ఓటరు దేవుళ్ళు ఎవరికి తీర్పిస్తారో చేసిన సంక్షేమ పథకాలతో మనోహర్ రెడ్డిని గెలిపిస్తారో రెండుసార్లు ఓడిపోయిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని సానుభూతితో గెలిపిస్తారో నిరుద్యోగులకు భరోసా కల్పిస్తున్న బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి ఉషకు అవకాశం ఇస్తారు వేసి చూడాల్సిన పరిస్థితి

## గ్యాస్ సిలిండర్ పేలి పూరి గుడిసె పూర్తిగా దగ్ధం



**దుబ్బాక/సిద్దిపేట్,నవంబర్ 20, (అక్షరం న్యూస్ )**

గ్యాస్ సిలిండర్ పేలి పూరి గుడిసె పూర్తిగా దగ్ధమైన ఘటన దుబ్బాక మండలంలో చోటుచేసుకుంది. ఎవరు లేని సమయంలో ప్రమాదం జరగడంతో ప్రాణాపాయం తప్పింది. సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని 13 వ వార్డులో చెక్కపల్లి రాజు తన నివాస గుడిసెలో గ్యాస్ సిలిండర్ పేలి అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఇంట్లో ఎవరు లేని సమయంలో ప్రమాదం చోటు చేసుకోవడంతో గమనించిన స్థానికులు వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. రాజు నూతన ఇంటి నిర్మాణం కోసం తీసుకువచ్చిన రెండు లక్షల రూపాయలతో పాటు నిత్యవసర సరుకులు సర్టిఫికెట్స్ పూర్తిగా కాలిపోవడం జరిగిందని కన్నీటిపర్యంతమయ్యారు. సుమారు ఐదు లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని వాపోయారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# సామాన్యుడు స్థానిక ఎమ్మెల్యే ను కలవాలంటే కష్టం

**నన్ను గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే హుస్నాబాద్ గౌరవాన్ని పెంచుతా**

**హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్.**



**కోహెడ/సిద్దిపేట,నవంబర్ 20(అక్షరం న్యూస్)**

హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ పాలనలో దళారీలదే రాజ్యం అని, సామాన్యుడు ఎమ్మెల్యే ను కలవాలంటే కష్టమని, హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పొన్నం ప్రభాకర్ సోమవారం కోహెడ మండలంలోని సముద్రాల, బత్తుల వానిపల్లి, నాగసముద్రాల, లక్ష్మీపూర్, పోరెడ్డిపల్లి, బస్వాపూర్, జ్యోతిరామ్ తండా, గద్దలపల్లి , ముత్తన్నపేట ఆరేపల్లి, చంద్ర నాయక్ తండ, ధర్మసాగర్ పల్లి , వెంకటేశ్వర్ల పల్లి, సోమారం పల్లి, తీగలకుంటపల్లి , వెల్దండపల్లి, కోహెడ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ ముఖ్యమంత్రి కి సన్నిహితుడు అయి ఉండి కూడా హుస్నాబాద్ నియోజక వర్గాన్ని సతీష్ కుమార్ అభివృద్ధి చేయ లేదని , దగ్గరున్న దలారిలదే రాజ్యమని అన్నారు. నియోజక వర్గంలోని సామాన్యులు ఎమ్మెల్యే ను కలవాలంటే కష్టమని అన్నారు. మాటి మాటికి గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి కావడానికి కాంగ్రెస్ పార్టీ అడ్డు పడిందని బీఆర్ఎస్ వాళ్ళు అంటున్నారని, గౌర వెల్లి ప్రాజెక్టు ను కాంగ్రెస్ హయం లోనే 70 శాతం పూర్తి చేశామని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 30 శాతం పూర్తి చేయలేక పోయారన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన లో పేద వాళ్లకు ఒరిగింది శూన్యమని అన్నారు.



ఊరికో డబుల్ బెడ్ రూం ఇవ్వలేదు కానీ, బెల్టు షాపులు మాత్రం వెలిశాయి అని అన్నారు. వేయక వేయక ఉద్యోగాల నోటిఫికేషన్ వేసిన ప్రభుత్వ యే పేపర్ లీకేజీ లకు పాల్పడి నిరుద్యోగుల జీవితాలు రోడ్డున పడేలా చేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తుందని, కేసీఆర్ నౌకరీ పోతేనే నిరుద్యోగులకు నౌకర్లు వస్తాయని పొన్నం అన్నారు.

ఈ కార్యక్రమంలో పొన్నం తో పాటుగా సీపీఐ సిద్ధిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, సామాజిక సేవకురాలు మంజులా రెడ్డి, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు బస్వ రాజు శంకర్, మండల పార్టీ అధ్యక్షులు మంద ధర్మయ్య, సీపీఐ మండల కార్యదర్శి ముంజ గోపి, వరికొలు ఎంపిటిసి జయరాజు, మాజీ సర్పంచ్ లు శెట్టి సుధాకర్, దొమ్మాట జగన్ రెడ్డి, గౌరిట్యాల లక్ష్మణ్, భీం రెడ్డి మల్లా రెడ్డి, వకులా భరణం భాను ప్రకాష్, నారాయణ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకట స్వామి, ఎస్సీ సెల్ అధ్యక్షులు చింత కింది శంకర్, మైనార్టీ సెల్ మహమ్మద్ అంకూస్, కిసాన్ సెల్ అధ్యక్షులు భీం రెడ్డి తిరుపతి రెడ్డి, బందెల బాల కిషన్, గ్రామ శాఖల అధ్యక్షులు పున్నం సత్తయ్య, లింగాల కుమార్, పెరుక రామ చంద్రం, ప్రభాకర్ రెడ్డి, తాటిపాముల ప్రవీణ్ గౌడ్, బూద్గుల రమేష్, కరివేద చంద్రా రెడ్డి, తూటి రాజీ రెడ్డి, కోతి ఉదయ భాస్కర్, ఎండి నసీర్, జాప రాజిరెడ్డి, బోయినీ స్వామి, బండారి రవీందర్, బోయినీ సంపత్, బండారి శ్రీశైలం, పలు గ్రామ శాఖల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా..

- మంచి సేవకుడు.. మంచి నాయకుడు
- మంచి అంటే మెచ్చా.. మెచ్చా అంటే మంచి..!!
- ప్రజల ఆశీర్వాదం ఉంటే చాలు అంటూ.!
- రబ్బర్ స్టాంపు గుర్తుతో ప్రజల ముందుకు వస్తున్న..
- ఇండిపెండెంట్ అభ్యర్థి సురేష్ యాదవ్ అన్న..




**వరంగల్, నర్సంపేట, నవంబర్ 20,అక్షరం న్యూస్:**

ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తానని మన ముందుకు వస్తున్న నర్సంపేట నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తూ వస్తున్న సురేష్ యాదవ్ అన్నకి ప్రజలు అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తే ఆపద వచ్చిందని తెలిస్తే సహాయం అందిస్తా అంటు ఈ జేబులో నుండి అవతల వాని జేబులోకి వేయడమే తెలుసు గాని, అవతల వైపు నుండి పైసా ఆశించని సేవకుడిగా ఉంటూ మీ చిరునవ్వే నా స్వప్నం. ప్రజల చిరునవ్వే నా ఆయుధం కల్మషం లేకుండా ఏ ఒక్కరికి హాని చేయకుండా పగవానికైనా సహాయం చేసే మనసు నాది అంటూ.. యాదవ కుటుంబంలో పుట్టి పెరిగి..నర్సంపేట నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తూ ప్రజా ఆశీస్సులు అందుకుంటూ రథసారథిగా జనం చేత ప్రజల మనిషిగా మన్ననలు అందుకుంటున్నారు. వీరెవరో కాదండోయ్. మనందరి సుపరిచితుడు.

స్నేహశీలి, మృదుస్వభావి. చీమకైనా హాని తలవని నేత అతను. వీరేనండి మన నెక్కొండ మండలం తోపానపల్లి గ్రామ ముద్దు బిడ్డ నర్సంపేట నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తూ ప్రజల ఆశీస్సులతో వస్తున్న సురేష్ యాదవ్ అన్న. వీరు ప్రజల హృదయాలలో నిలిచి అభివృద్ధి తన లక్ష్యంగా మన ముందుకు వస్తున్నారు.ప్రజ ఆశీస్సులతో..నర్సంపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు శరవేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు వస్తున్నరు. మన ఇండిపెండెంట్ అభ్యర్థి సురేష్ యాదవ్ అన్న

ప్రజల కోసం తన ప్రాణాన్ని సైతం లెక్క చేయకుండ ప్రజల కోసం సేవలందించడానికి వస్తున్నారు.

ప్రజా క్షేత్రములో ప్రజా సమస్యలను గుర్తిస్తూ ఇచ్చిన ఇవ్వని హామీలను నేరవర్చడానికి నర్సంపేట నియోజకవర్గంలో ఎందరికో

ఆదర్శంగా నిలుస్తూ ప్రజల ఆధారణ అందుకుంటూ కృషి పట్టుదలతో మొక్క వంగని దీక్ష వలె నిరంతరం శ్రమిస్తూ.. అడుగడుగున ప్రజల ఆదరాభిమానాలను చొరగొంటు, తిరిగి

యుద్ధానికి సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే ప్రచార రథాన్ని సైతం సిద్ధం చేసుకున్నారు. నర్సంపేట నియోజకవర్గం పెద్ద మొత్తంలో గిరిజన గ్రామాలు ఉన్నప్పటికీ.. గిరిజన గ్రామాలలో ప్రధాన సమస్యలను తీర్చడానికి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ప్రజల ఆశీస్సులు ఉంటే చాలు అభివృద్ధి చేసి చూపిస్తా అని కోరుకుంటూన్నారు.. నర్సంపేట నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నా సురేష్ యాదవ్ అన్న కి తను ప్రజల కోసం పడుతున్న కష్టానికి ఫలితం దక్కుతుందో లేదో ప్రజల ఆధారణ ఉంట్టుందో లేదో వేచి చూడాల్సందే మరి..!

## బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే బహుజన సమాజ్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలి



**దుబ్బాక/సిద్దిపేట్, నవంబర్ 20, (అక్షరం న్యూస్ )**

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల పరిధిలోని పెద్దగుండవెల్లి, రాజక్కపేట,ఎల్లాపూర్,మల్లయిపల్లి, చెల్లాపూర్,హాసన్ మీరా పూర్,పలు గ్రామాల్లో బహుజన సమాజ్ పార్టీ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి సాల్కమ్ మల్లేష్ యాదవ్, బహుజన సమాజ్ పార్టీ దుబ్బాక నాయకులు కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక లో ఎమ్మెల్యే గా రెడ్డిలు, వెలమ లదే నడుస్తుంది అని ఇప్పుడు బీసీలు పోటీలో ఉంటున్నారని ఇప్పుడైనా బహుజన బిడ్డలను ఆదరించాలని కోరారు.బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే బహుజన సమాజ్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.బహుజన వాదాన్ని ముందుకు తీసుకుపోవాలని సూచించారు.ప్రజల నుండి మంచి జన ఆదరణ వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం అసెంబ్లీ అధ్యక్షులు జింక సంజీవ్,జీడిపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శి బొల్లం రాజేష్,ఇంచార్జ్ సంజీవ్,కోశాధికారి ఎడ్ల శంకర్,దుబ్బాక మండల అధ్యక్షులు రాజు, తొగుట మండల ఆధ్యక్షుడు జీడిపల్లి రాజు,, తదితరులు పాల్గొన్నారు.

## నేడు అక్కన్నపేట లో హరీష్ రావు రోడ్ షో

- నాయకులు,కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలి
- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెసరు సాంబరాజు

**అక్కన్నపేట/సిద్దిపేట నవంబర్ 21 (అక్షరం న్యూస్)**

హుస్నాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీష్ కుమార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మద్దతుగా మంగళవారం రోజున సాయంత్రం 04.00 గంటలకు అక్కన్నపేట మండల కేంద్రంలో రోడ్ షో నిర్వహించనున్న రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్ రావు, మాజీ మంత్రివర్యులు ఇనుగాల పెద్దిరెడ్డి, వొడితల సతీష్ కుమార్ కార్యక్రమాన్ని పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అక్కన్నపేట మండల ప్రజలు హాజరై రోడ్ షో ను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెసరు సాంబరాజు కోరాడు.



## సిపిఎం పార్టీ ఎన్నికల కార్యాలయం ప్రారంభం



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నంబర్ 20/ అక్షరం న్యూస్ :/**

పాలేరు నియోజకవర్గ సిపిఎం పార్టీ అభ్యర్థి తమ్మినేని వీరభద్రం గెలుపుని కాంక్షిస్తూ ఖమ్మం రూరల్ మండలం కైకొండాయిగూడెం గ్రామంలో ఎన్నికల కార్యాలయాన్ని సిపిఎం సీనియర్ నాయకుడు గద్దల పెంటయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ సంగయ్య మండల కమిటీ సభ్యులు ప్రతాప నేని వెంకటేశ్వరరావు గద్దల జనార్ధన్ గద్దల రత్తమ్మ చిన్నప్ప వెంకన్న వీరబాబు నరేష్ శ్రీను మహేష్ ఎల్లయ్య రాజు తదితరులు పాల్గొన్నారు.

## కందాల జోరు ప్రచార హెూరు..

**ఊరురా బిఆర్ఎస్ ముమ్మర ప్రచారం...**

**ప్రచారంలో దూసుకుపోతున్న కందాల..**

**బిఆర్ఎస్ లో కొనసాగుతున్న వలసల పర్వం...**

**..గెలుపే లక్ష్యంగా సాగుతున్న వైనం..**

ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 20 అక్షరం న్యూస్ :/

బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించింది మొదలు నేటి వరకు పాలేరులో గులాబీ గూటికి వలసలు కొనసాగుతూ ఉన్నాయి. నాలుగు మండలాల నుంచి వివిధ పార్టీల నాయకులు బిఆర్ఎస్ లోకి క్యు కడుతున్నారు. దీంతో కందాల క్యాంపు కార్యాలయం రద్దీతోసందడి నెలకొంది. ..ఎమ్మెల్యే కందాలకు మద్దతు తెలిపిన ఎరుకల కులస్తులు రాష్ట్ర అధ్యక్షుడు రాములు తెలంగాణ ఉద్యమకారుడు పాలకుర్తి కృష్ణ పూర్తి మద్దతు ప్రకటించారు. శనివారం ఎన్నికల ప్రచారం లో భాగంగా నేలకొండపల్లి మండలం లో రాయగూడెం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు మీరందరి కోసం పనిచేశా. బిఆర్ఎస్ ప్రభుత్వం రాకముందు గ్రామాలు ఎలా ఉన్నాయి ఇప్పుడు ఎలా ఉన్నాయో ఆలోచించుకోవాలని అన్నారు.



## పాలేరులో విముక్తి యాత్ర.



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 20/ అక్షరం న్యూస్ :/**

బహుజన సమాజ్ పార్టీ పాలేరు అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ అల్లిక వెంకటేశ్వర యాదవ్ పాలేరు విముక్తి యాత్రలో లో భాగంగా తిరుమలాయపాలెం మండలం లో బచ్చోడు తండా , బంధంపల్లి, తిమ్మాకపేట, గోపాలపురం, తిరుమలాయపాలెం గ్రామాలు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన రాజ్యాధికారం ద్వారానే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నాయకులు పీసీ వీరస్వామి,బుర్ర ఉపేందర్, ఉప్పల మంజుల,అనిత నియోజకవర్గం నాయకులు ఎన్నబోయిన రమేష్, పాలేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ స్వేరో బచ్చలకూరి , మన్సూర్, పోలే పొంగు శ్రీకాంత్, బాలరాజు, గోపి, కొమ్ము పులే, రాజీవ్, గణేష్, తదితరు నాయకులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.....

## నల్లూరి ఉదయ లక్ష్మి కార్తీక మాసం సందర్భంగా వనవాసికి బియ్యం వితరణ



భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ నవంబర్ 20ు- గుంటూరు వాస్తవ్యులు నల్లూరి ఉదయ లక్ష్మి (కీర్తిశేషులు నల్లూరి సుబ్బారావు) సతీమణి కార్తీక మాసం మొదటి సోమవారాన్ని పురస్కరించుకొని కుమారులు కోడళ్ళు నల్లూరి బాబ్జి ఉమా నాగార్జున శ్రీదేవి లు వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యాలయమునకు గొట్టిపాటి ఉషారాణి పోలిన రమాదేవి ల ద్వారా 25 కేజీల బియ్యం మరియు విద్యార్థులకు స్వీట్లు పండ్లను ను అందజేశారు. దాతలకు నిలయ కమిటీ సభ్యులు హృదయ పూర్వకమైన కృతజ్ఞతాభినందనలు తెలియజేశారు.

# మూడు గంటలు కరెంట్ ఇచ్చే కాంగ్రెస్ కావాలా..? రైతన్నను కడుపులో పెట్టుకునే బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలా. -చల్లా ధర్మారెడ్డి.





హనుమకొండ,ఆత్మకూర్, నవంబర్ 20,అక్షరం న్యూస్.

కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మళ్లీ కరెంట్ కష్టాలు తప్పవని, ఒకనాడు రైతులు కరెంట్ కోసం ఎంతో గోస పడ్డారని, మళ్లీ ఆ కష్టాలు రాకూడదని పరకాల బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం ఆత్మకూరు మండలం చౌళ్ళపల్లి ,అగ్రహంపాడ్ , అక్కంపేట నాగయ్య పల్లి పెద్దపూర్, గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా మాట్లాడుతూ..3 గంటల కరెంట్ ఇచ్చే కాంగ్రెస్ కావాలో, 24 గంటల కరెంటు ఇచ్చే రైతులను ఆదుకొనే బీఆర్ఎస్ కావాలో ప్రజలు ఆలోచించాలని సూచించారు. కాంగ్రెస్ కు ఓటేసి 60 ఎండ్లు పడ్డ గోస మళ్లీ పడొద్దని అన్నారు. కాంగ్రెస్ని నమ్మిన కర్ణాటక ప్రజలు, రైతులు ఆగమైయితున్నారని అన్నారు.

కరెంటు లేక పంట లెండుతున్నయ్

3 గంటల్లో 30 సార్లు ట్రిప్పులు

ఆ పరిస్థితి మనం తెచ్చుకోవద్దని అన్నారు. బీఆర్ఎస్తోనే మరింత అభివృద్ధి సాధ్యమని, సీఎం కేసీఆర్ హయాంలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉందని అన్నారు.

కేసీఆర్ అంటే ఒక నమ్మకమని, ప్రజలకు కేసీఆర్ పట్ల విశ్వాసముందని, ప్రతి ఒక్క హామీని కూడా కేసీఆర్ అమలుచేశారని అన్నారు. ఓట్ల కోసం, ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్,బిజెపి పార్టీలు తీసుకొచ్చిన మ్యానిఫెస్టో జుటా మ్యానిఫెస్టో అని ధ్వజమెత్తారు. ఆ మ్యానిఫెస్టోను నమ్మితే కర్ణాటక ప్రజలకు పట్టిన గతే మనకూ పడుతుందని హెచ్చరించారు.కేసీఆర్ భరోసాలో పొందుపరిచిన హామీలు నెరవేర్చే దమ్ము కేసీఆర్ కే ఉందని అన్నారు.

.'కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుండి బిఆర్ఎస్ లో చేరికలు":

పరకాల నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై ఆత్మకూరు మండలం చౌళ్ళపల్లి గ్రామానికి చెందిన వారు కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు రాజీనామా చేసి పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. పార్టీలో చేరిన వారికి చల్లా ధర్మారెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారు...



అదరసాని రంజిత్, పోలెంక హేమంత్,ఆదరసాని మోహన్ రావు,అల్లం గోపి, అల్లం నవీన్,నకినపెల్లి ప్రశాంత్,శ్రీకాంత్, బోళ్ళ రాజేష్,కోరే భరత్,కొక్కరకొండ అఖిల్,కుక్కముడి ఉమేష్, శాంసన్,బీరతి మహేష్,మోరే సుశాంత్,రజినీకాంత్, మామిడాల రాజు, బోళ్ళ రాకేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షకార్యదర్శి లెతాకుల సంజీవరెడ్డి, బొల్లోజు కుమారస్వామి, రైతు కోఆర్డినేటర్ ఏంకతాల రవీందర్, జిల్లా నాయకులు దుప్పలపల్లి బుచ్చిరెడ్డి, మార్కెట్ చైర్మన్ బొల్లబొయిన రాధా రవి యాదవ్, వేముల నవీన్, పెద్దపూర్ సర్పంచ్ కమలా రాజేశ్వరరావు, అగ్రంపాడు సర్పంచ్ మాదాసి అన్నపూర్ణ రాజు ,సొసైటీ వైస్ చైర్మన్ అంబటి రాజస్వామి, కో ఆప్షన్ నెంబర్ ఎండి అంకుష్, మండల ముఖ్య నాయకులు, యూత్ నాయకులు ప్రజాప్రతినిధులు,బి.ఆర్.ఎస్.నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వసనీయతకు మారుపేరు బీఆర్ఎస్.

## అభివృద్ధి సంక్షేమ పథకాల రథసారధి కేసీఆర్. రెండుసార్లు ఆశీర్వదించారు. అభివృద్ధి చేశా మూడోసారి పట్టం కట్టండి. ప్రజలే నా బలం బలగం. వొడితెల సతీష్ కుమార్. హుస్నాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి.

కరీంనగర్/సైదాపూర్,నవంబర్20(అక్షరం న్యూస్):

విశ్వసనీయతకు మారుపేరు బీఆర్ఎస్ పార్టీ అని,అభివృద్ధి సంక్షేమ పథకాల రథసారధి కేసీఆర్ అని, రెండుసార్లు నన్ను హుస్నాబాద్ ఎమ్మెల్యేగా ఆశీర్వదించారని, అభివృద్ధి చేశాననిమూడోసారి పట్టం కట్టండని,ప్రజలే నా బలం బలగం అనిహుస్నాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థివొడితెల సతీష్ కుమార్ అన్నారు.సోమవారం మండలంలోని ఎలబోతారం, అనుబంధ గ్రామం చింతలపల్లి,రాములపల్లి, రామచంద్రాపూర్,అనుబంధ గ్రామం కురుమపల్లి,జాగీర్ పల్లి,సైదాపూర్ వెన్కేపల్లి గ్రామాలలో హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి సతీష్ కుమార్,హుస్నాబాద్ బీఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జ్ మాజీమంత్రి పెద్దిరెడ్డి తో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.నవంబర్ 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ హుస్నాబాద్ ఎమ్మెల్యేగా మూడవసారి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ప్రతి గ్రామంలో సతీష్ కుమార్ ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తున్నది, మహిళలు,యువకులు, వృద్ధులు,ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలుకుతున్నారు.మహిళలు మంగళ హారతులతో,బొట్టు పెట్టి స్వాగతం పలుకుతున్నారు.ఈ సందర్భంగా వొడితెల సతీశ్ కుమార్ మాట్లాడుతూ... ఉమ్మడి రాష్ట్రంలో 2014 కంటే ముందు పరిస్థితులు ఏ విధంగా ఉండే,గడిచిన తొమ్మిదిన్నర సంవత్సరాలలో ఏ విధంగా అభివృద్ధి చెందిందని,ప్రజలు గమనించాలని,ఎలక్షన్ల అప్పుడే కనబడే ప్రతిపక్ష పార్టీల నాయకుల మాటలు నమ్మవద్దని,మీ వాడిని,మీలో ఒకడిని,అడిగిన ప్రతి పని చేస్తూ నియోజకవర్గాన్ని సాగునీరు,త్రాగునీరు,విద్య, వైద్య,మౌలిక సదుపాయాల రంగాలలో అభివృద్ధి చేశానని ముందు నియోజకవర్గ అభివృద్ధిపై స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళుతున్నానని,ప్రతిపక్ష పార్టీల నాయకులకు అధికారం పై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదని నియోజకవర్గ ప్రజలు తెలివైన వారు,ఉద్యమకారులు, విజ్ఞానవంతులు,మంచి,చెడు తెలిసినవారని అభివృద్ధిని చూసి మరొకసారి బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తెచ్చుకోవాలని హుస్నాబాద్ ఎమ్మెల్యేగా తనను భారీ









మెజారిటీతో గెలిపించాలని సతీష్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఇక్కడ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య,ఎంపిపి సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొండ గణేశ్,పాక్స్ చైర్మన్ లు కొత్త తిరుపతి రెడ్డి,బిళ్ల వెంకటరెడ్డి,బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు ఓరుగంటి దేవేంద్ర,సర్పంచులు,ఎంపిటిసిలు,బిఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# కొత్త పరిశ్రమలు తెచ్చి స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తాం

**-పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహిస్తాం**

**-817, 727 సర్వే నెంబర్లకు రిజిస్ట్రేషన్లు పునరుద్ధరించి, యాజమాన్య హక్కు కల్పిస్తాం**

**-బీఎస్పీ కొత్తగూడెం నియోజకవర్గం అభ్యర్థి యెర్రా కామేష్**

భద్రాద్రి జిల్లా/పాల్వంచ/నవంబర్ 20/అక్షరం న్యూస్ :

పారిశ్రామిక ప్రాంతాలైన కొత్తగూడెం పాల్వంచలోని ఎక్కువ శాతం యువత ఉద్యోగావకాశాల కోసం వలస వెళ్తున్నారని ఇది శోచనీయమని బీఎస్పీ కొత్తగూడెం నియోజకవర్గ అభ్యర్థి యెర్రా కామేష్ అన్నారు.మన కొత్తగూడెం మన కామేష్ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన పట్టణంలోని వేంకటేశ్వర హిల్స్ కాలనీ,హమాలీ కాలనీ,నెహ్రూ నగర్,కాంట్రాక్టర్స్ కాలనీ, నెహ్రు నగర్, బాపూజీ నగర్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.పాల్వంచలో తెల్లవారుజామునే వెళ్లి విద్యుత్ కళాభారతి వద్ద వ్యాయామం, వాకింగ్ చేస్తున్న వారిని కలిసి తనకు మద్దతు ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా పాల్వంచ కేటీపీఎస్ ఉద్యోగులను కలిసి వారి మద్దతును కోరారు. స్వచ్ఛభారత్ కార్మికులను కలుసుకొని వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ పారిశ్రామిక ప్రగతి పేరుతో చిన్నచిన్న ప్రాంతాలే అభివృద్ధి బాట పడుతుంటే ఎన్నో ఏళ్ల క్రితం పారిశ్రామిక ప్రాంతమైన పాల్వంచ పట్టణం రోజు రోజుకి కుంచించుకుపోతుందని అన్నారు. కొత్తగూడెంలో బొగ్గు ఉత్పత్తి జరుగుతుందని పాల్వంచలో విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని పాల్వంచ రూరల్ ప్రాంతంలో కిన్నెరసాని ఉందని అన్నారు. వీటన్నిటిని కలుపుకుంటూ నూతన పారిశ్రామిక ప్రగతి కోసం చర్యలు తీసుకుంటే ఎన్నో కొత్త పరిశ్రమలు వచ్చేయమన్నారు ఆ దిశగా గతంలో ఎన్నిక కాబడ్డవారు ప్రస్తుతం ఎన్నికైన వారు ఏ విధమైన చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకొని వెళ్లాలంటే స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. పాల్వంచలో నూతన పరిశ్రమలను నెలకొల్పి యువతకు ఉద్యోగం కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు జరిగేలా తప్పకుండా చర్యలు తీసుకొని అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానని హామీ ఇచ్చారు. పాల్వంచ పట్టణంలో సర్వేనెంబర్ 817,727 లకు రిజిస్ట్రేషన్లు పునరుద్ధరించి, యాజమాన్య హక్కు కల్పిస్తామని ఆ దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చారు. నాలుగుసార్లు గెలిచానని చెప్పుకునే ప్రస్తుత బీఆర్ఎస్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాల్వంచకు చేసింది ఏమీ లేదని ఆరోపించారు. అదేవిధంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఎమ్మెల్యేగా గెలిచిన జలగం సైతం చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. విభజిత తెలంగాణ ఏర్పడక ముందు ఎమ్మెల్యేగా ఉన్న కూనంనేని సాంబశివరావు



కూడా కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు ఏమాత్రం న్యాయం చేయలేదని ఆ విషయం ప్రజలకు తెలుసునని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీళ్ళందరూ మళ్ళీ పోటీ చేసేందుకు ఏ ముఖం పట్టుకొని వచ్చారో అర్థం కావడం లేదని అన్నారు.గడిచిన అనేక సంవత్సరాలుగా ప్రజల పక్షాన బీఎస్పి పార్టీ తరపున తాను అనుక్షణం ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ ప్రజల పక్షాన ఉండే వారికి అండగా ఉంటారని ఆ రకంగా బీఎస్పీని గెలిపించుకొని తీరుతారని స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్, జిల్లా మహిళ అధ్యక్షురాలు బండి రమణి, అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్, అసెంబ్లీ మహిళ అధ్యక్షురాలు కేతిని కుమారి, కోలా మల్లికా తదితరులు పాల్గొన్నారు

# ఆరు గ్యారంటీలపై హస్తం పార్టీ ముమ్మర ప్రచారం



హన్మకొండ/ఎల్కతుర్తి/నవంబర్ 20 (అక్షరం న్యూస్):

ఆరు గ్యారెంటీలపై హస్తము నేతలు ప్రచారం ముమ్మురంగా కొనసాగిస్తున్నారు.ఎల్కతుర్తి మండలం వీరనారాయణపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పుల్లూరి శ్రీదర్ రావు ఆధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. హుస్నాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ ని గెలిపించుకోవాలని గ్రామస్తులను కోరారు. గతంలో అమలు చేసిన సంక్షేమాన్ని గుర్తుచేస్తూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమాన్ని వివరించారు.గడప గడపకు బీఆర్ఎస్ ప్రభుత్వ వైపల్యాలను ప్రజల్లోకి తీసుకెళుతున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

కేసీఆర్ ప్రభుత్వం నాలుగు విడతలుగా రుణమాఫీ చేస్తామని చెప్పి ఐదు యేండ్లు గడిచినప్పటికీ కూడా ఇంకా రుణమాఫీ పూర్తి చేయలేదని మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలైన మహిళలకు మహాలక్ష్మి, రైతు భరోసా,గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత ఆరు గ్యారెంటీ పథకాల గురుంచి వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందించడానికి కాంగ్రెస్ ముందుకు వస్తుందని వెల్లడించారు.

ఇందిరమ్మ రాజ్యం తిరిగి రావాలంటే సామాన్యుడు కడుపునిండా అన్నం తినాలన్నా, కంటి నిండా నిద్ర పోవాలన్న కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు.

తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ కి అండగా ఉండి ఒక్కసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని గ్రామస్థులను కోరారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ గౌరవ అధ్యక్షుడు నార్లగిరి మొగిలి, ఉపాధ్యక్షుడు నార్లగిరి రవీందర్, పుల్లూరి నర్సింగారావు, ప్రధాన కార్యదర్శి చదిరం సారంగం, సహాయ కార్యదర్శి, మండ ఆనందం, బీసీ సెల్ అధ్యక్షుడు నార్లగిరి ఆనందం,ఎస్సీ సెల్ అధ్యక్షుడు చదరం శ్రవణ్, కోశాధికారి వంగ రవి,నార్లగిరి నర్సింగం, మండ రాజయ్య, యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా జనరల్ సెక్రెటరీ మండ సుమన్ గౌడ్,మండ రాజ్ కుమార్, యూత్ నాయకుడు దగ్గు రఘుపతిరావు, మండసారంగం గౌడ్, మండ కుమారస్వామి, మండ వెంకటేశ్వర్లు, మండ సదానందం, చదిరం ఆనందం, చదిరం మొండయ్య, గడ్డం మల్లయ్య,నార్లగిరి సాంబయ్య, నార్లగిరి మొగిలి,మండ వెంకటేష్, నార్లగిరి వెంకటేష్, చదిరం సంపత్, మండ నాగయ్య, చదిరం సారంగం, పుల్లూరి మాధవరావు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నిజాన్ని గమనించిన న్యాయమూర్తి కి తెలుగుదేశం పార్టీ ఋణపడి ఉంటుంది

సూర్యాపేట/నేరేడుచర్ల/నవంబర్ 20 (అక్షరం న్యూస్):-



నిజాన్ని గమనించిన న్యాయమూర్తి కి తెలుగుదేశం పార్టీ ఋణపడి ఉంది ,నేడు కుట్ర చేసిన వారికి గానీ రాబోయే రోజుల్లో రాజకీయ కుట్ర చేసే వారికి చెంప దెబ్బ అని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కి బెయిల్ మంజూరు అయిన విషయమై నల్లగొండ పార్లమెంటు సీనియర్ నాయకులు, నేరేడుచర్ల మండల పార్టీ అద్యక్షుడు ఇంజమూరి వెంకటయ్య పేర్కొన్నారు. ముఖ్యంగా ఉన్నత హోదాలో గల వివిధ శాఖల అధికారులు ఇలాంటి తప్పుడు కేసులు పెట్టడం శోచనీయమనీ దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి గానీ, ఏ రాజకకీయ నాయకులు అనుభవించని మానసిక క్షోభను మా అధినేత అనుభ వించాడని అందుకు కారణమైన వారికి రెట్టింపు అనుభవించాల్సి ఉంటుందని , భగవంతుడు శిక్ష వేయాలి తప్పితే మనిషి శిక్షిస్తే అది జరుగదనీ చంద్రబాబు పై వేసిన పథకమే ఉదాహరణ అని వారు గుర్తుచేశారు. తెలుగుదేశం పార్టీ చంద్రబాబు రానున్న ఎన్నికల్లో దేశ స్థాయిలో కీలక పాత్ర పోషిస్తడనే అక్కసుతో ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్ర పాలకులు కేంద్ర ప్రభుత్వ పాలకులు చేసిన కుట్రకు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని వారు ఆవేదన వ్యక్తంచేశారు.

# సోమారం గ్రామ పంచాయతీ తాత్కాలిక బిల్ కలెక్టర్ పై చర్యలు తీసుకోవాలి



సూర్యపేట/నేరేడుచర్ల/నవంబరు 20(అక్షరం న్యూస్):-

సోమారం గ్రామపంచాయతీలో కామాటీగా పనిచేస్తున్న ఒక వ్యక్తిని తాత్కాలిక బిల్ కలెక్టర్ గా నియమించారని అది మొదలుకొని అతను ఒక రాజకీయ పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తున్నందున అతనిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు స్థానిక తహసిల్దారుకు, ఆర్డీవోకు బహిరంగ విజ్ఞప్తి చేశారుసోమవారం నాడు ఆయన నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ లో పాత్రికేయుల తో మాట్లాడుతూ,గ్రామపంచాయతీలో కామాటిగా పనిచేస్తున్న ఒక వ్యక్తిని తాత్కాలికంగా బిల్ కలెక్టర్ గా నియమిస్తే, అతను తన తాహతు కు మించి ప్రవర్తిస్తున్నారని, గ్రామంలో అనేక ఇళ్లకు వెళ్లి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే పెన్షన్లు బంద్ అవుతాయని ఆసరా పెన్షన్ దారులను బెదిరిస్తున్నారని, కాంగ్రెస్కు ఓటేస్తే దళిత బంధు రాదని, కాంగ్రెస్కు ఓటేస్తే రైతుబంధు రాదని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని, తక్షణమే అతనిపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని, కొత్తగా వచ్చిన బిల్ కలెక్టర్ కు, రికార్డ్స్ కూడా అందించకుండా అనేక తిప్పలు పెట్టాడని అలాంటి వారిని ప్రజలు తో పాటు అన్ని రాజకీయ పక్షాలు కూడా వ్యతిరేకించాలని, అతడికి ఇచ్చిన బాధ్యతలను సమర్థవంతగా నిర్వహించాలే తప్ప రాజకీయ వ్యవహారాలలో వేలు పెట్టరాదని, నేరేడుచర్ల మండలం నుంచి కాకుండా హుజూర్నగర్ ప్రాంతం నుంచి ఒకరిని ఎంక్వయిరీ కి పంపించి చిత్తశుద్ధితో విచారణ జరిపించి అతనిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.గతంలో అతడు గ్రామపంచాయతీలో ఏ విధులు నిర్వహించేవాడో తిరిగి అదే విధులకు అతడిని అప్పగించాలనిఎన్నికల అధికారులను కోరారు..ఆయన తో పాటు నేరేడుచర్ల మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షుడు రేఖ ఉపేందర్ ఉన్నారు

# గడపగడపకు బీఎస్పీ అభ్యర్థి ఉష ప్రచారం

పెద్దపల్లి టౌన్ నవంబర్ 21 అక్షరం న్యూస్

పెద్దపల్లి పట్టణం 8వ వార్డ్ లో బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష గారులి గడప గడపకు ప్రచారం నిర్వహించి ఇంటింటికి బీఎస్పీ మ్యానిఫెస్టో లోని సంక్షేమ పథకాలను వివరిస్తూ మేనిఫెస్టో కరపత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు యువకులు, తదితరులు పాల్గొన్నారు.బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి హనుమయ్య గారి ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణ కౌన్సిలర్ రాజం మహంతా కృష్ణ మరియు గంగుల సతీష్ ఆధ్వర్యంలో నేడు లింగంపల్లి కరుణాకర్ (అడ్వకేట్) బిజెపి రాష్ట్ర హిందూ పరిషత్ జిల్లా జనరల్ సెక్రెటరీ గారు నేడు బీఎస్పీలో చేరగా వారికి కండువా కప్పి దాసరి హనుమయ్య గారు పార్టీలోకి ఆహ్వానించారు.



# ఒక్క అవకాశం ఇవ్వండి

- మీ సేవకుడిగా పని చేస్తా.
- బెల్ట్ షాపులను రద్దు చేస్తాం.
- కేంద్రంలో రాష్ట్రంలో బీజేపి ఉంటేనే అభివృద్ధి.హుస్నాబాద్ బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి.

కరీంనగర్/సైదాపూర్,నవంబర్20(అక్షరం న్యూస్): ఒక్క అవకాశం ఇవ్వండిమీ సేవకుడిగా పని చేస్తానని, బెల్ట్ షాపులను రద్దు చేస్తామని,కేంద్రంలో రాష్ట్రంలో బీజేపి ఉంటేనే అభివృద్ధి సాధ్యమని హుస్నాబాద్ బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి తన ప్రచార కార్యక్రమం లో అన్నారు.సోమవారంమండలంలోని ఆకునూరు, ఘణపూర్,రాయికల్ బొమ్మకల్,అమ్మనగుర్తి, గుండ్లపల్లిలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మ శ్రీరాం చక్రవర్తి మాట్లాడుతూ.. గ్రామాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం లేదని, బీజేపి అధికారంలోకి వచ్చిన వెంటనే నాణ్యమైన విద్యను అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు.గ్రామాల్లో గల్లి,గల్లికో బెల్ట్ షాపులు పెట్టి యువత భవిష్యత్తును కేసీఆర్ నాశనం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే గ్రామాల్లోని





బెల్ట్ షాపులను రద్దు చేస్తానని ప్రజలకు ఆయన భరోసా ఇచ్చారు.పేపర్ లీకేజీలతో పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించలేని బీఆర్ఎస్ సర్కారును గద్దె దింపాలని ఆయన పిలుపునిచ్చారు. కేసీఆర్ ఇంటికి ఉద్యోగం ఇస్తానని విద్యార్థులను నిరుద్యోగులను మోసం చేశారని వారికి ఓటుతోని తగిన బుద్ధి చెప్పాలని ఆయన కోరారు.

బీజేపి10 అంశాలతో సకల జనుల సౌభాగ్య తెలంగాణ పేరుతో మేనిఫెస్టో అమీత్ షా విడుదల చేశారన్నారు.వరికి మద్దతు ధర రూపాయలు 3100 ఇస్తామని అన్నారు.చిన్న,సన్నకారు రైతులు,ఎరువులు విత్తనాలు, కొనుక్కునేందుకు రూపాయలు 2500 ఇస్తామని ఆయన తెలిపారు.ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులన్నీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే భర్తీ చేస్తామన్నారు. సైదాపూర్ మండలంలో రోడ్లన్నీ గుంతల మయంగా మారాయని ఆయన ధ్వజమెత్తారు.బీజేపి గెలిస్తే బీసీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆయన పేర్కొన్నారు.డిగ్రీ విద్యార్థినులకు ఉచితంగా ల్యాప్ టాప్స్ అందజేస్తామన్నారు.కేంద్రంలో మోడీ సర్కార్ ఉందని రాష్ట్రంలోనూ మోడీ సర్కార్ రావాలని అప్పుడే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. తెలంగాణలో అన్ని పార్టీలకు అవకాశం ఇచ్చారు.ఈ ఒక్కసారి బీజేపికి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. బొమ్మ వెంకన్న తనయుడిగా నేను మీ ముందుకు వచ్చానని ఆశీర్వదించి గెలిపిస్తే మీ సేవకుడిగా పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు,నాయకులు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కేటీఆర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి

### రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్

రాజన్న సిరిసిల్ల బ్యూరో/నవంబర్ 20 (అక్షరం న్యూస్): మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతోనే సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు, పట్టణాభివృద్ధికి మహర్ధశ కలిగిందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయిన్పల్లి వినోద్కుమార్ వివరించారు. సోమవారం సిరిసిల్ల తెలంగాణభవన్లో సిరిసిల్ల పట్టణ బుత్ కమిటీల సమావేశంనిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్కుమార్ హాజరై ప్రసంగించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బూత్ స్థాయి కమీటీలు అనుసరించిన విధి విధానాలను వివరించారు. బూత్ స్థాయి సభ్యులు ఇంటింటికి వెళ్లి సిఎం కేసిఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను వివరించాలని సూచించారు.

గడప గడపకు కేసిఆర్ సంక్షేమపథకాలు అందాయని లబ్ది పోందని ఇళ్లు లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రచారాని కి వస్తున్న తరుణంలో తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ఇచ్చిందని కల్లబొల్లిమాటలను త్రిప్పికోట్టాలని అన్నారు. తెలంగాణ వస్తే అంధకారం అవుతుందని నాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి అన్నారని కేసిఆర్ నాయకత్వంలో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో 24 గంటల నిరంతర విద్యుత్ అందిస్తున్నామని వివరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఇవ్వలేదని గులాబీ జెండా దండుగా కదిలి తెలంగాణ ను సాధించుకున్నామని అన్నారు.వ్యవసాయంపై కనీస అవగాహన లేని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి మూడు గంటల కరంటు చాలంటూ ఇంగిత జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నా రని విమర్శించారు. పదిహెచ్చి మోటార్లు వ్యవసాయానికి వినియోగిస్తారా అంటూ ఎద్దేవా చేశారు. తెలంగాణకు కరంటు కావాలా, కాంగ్రెస్ కావాల అంటూ అడిగారు.

తెలంగాణకే తలమానికంగా మంత్రి కేటీఆర్ సిరిసిల్లను తీర్చిదిద్దారని అన్నారు. సిరిసిల్లలోని నేతన్నకు ఉపాధి కల్పించడానికి బతుకమ్మ చీరెలతో ఉపాధి కల్పిస్తున్నారని అన్నారు. నాడు ఉరిసిల్లగా ఉన్న సిరిసిల్ల నేడు సిరులఖి ల్లాగా వర్దిల్లుతోందని మంత్రి కేటీఆర్ చొరవతో సిరిసిల్లకు బతుకమ్మ చీరల తయారీ ఆర్డర్లు వచ్చాయన్నారు.రానున్న కాలంలో కార్మికులను



యజమానులుగా చూడాలన్న లక్ష్యంతో వర్క్ టు ఓనర్ పథకంలో బాగంగా షెడ్లను రెండవ బైపాస్ రోడ్డులోని అపెరల్ పార్కులో ఏర్పాటు చేస్తున్నారని వివరించారు. సీఎం కేసీఆర్ అపర భగీరథ ప్రయత్నంతో గోదావరి జలాలను సిరిసిల్లకు ఎదురెక్కించి తంగళ్ల పల్లి – సిరిసిల్ల వంతెన కింద శాశ్వత జల కళను తెచ్చారని, తంగళ్లపల్లి మండలం చీర్లవంచ శివారులో ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఆక్వాహబ్ కేంద్రంను ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ అక్వాహబ్లో ఆ ప్రాంత వాసులకు ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు మంత్రి కేటీఆర్ వెల్లడించినట్లు తెలిపారు మంత్రి కేటీఆర్ ప్రత్యేకొ చొరవతో సిరిసిల్లడివిజన్ కేంద్రం జిల్లా కేంద్రంగా మారిందని,ప్రజలకు పాలనను చేరువ చేసి ప్రగతి ఫలాలను అందిస్తు.. దీనిలో బాగంగానే విశాలమైన ప్రాంగణంలో కలెక్టరేట్ భవనాన్ని, జిల్లా పోలీసు కార్యాలయాలు నిర్మించి అందు బాటులోకి తెచ్చారని అన్నారు.

మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో సిరిసిల్ల ఎడ్యుకేషన్ హబ్ గా మారిందని దీనిలో బాగంగానే ఒకప్పుడు వరంగల్, హైదరా బాద్ వంటి మహానగరాలలో మాత్రమే అందుబాటులో ఉన్న ఇంజనీరింగ్, మెడికల్ విద్య నేడు సిరిసిల్లలో ఏర్పాటు చేసి మన పిల్లలకు ఉన్నత విద్య అవకాశాలను అందిస్తున్నారని, వీటితో పాటు నర్సింగ్ కాలేజి, వ్యవసాయ, వ్యవసాయ పాలిటెక్నిక్, ఐటిఐ వంటి కాలేజిలను గంభీరావుపేటలో రాష్ట్రానికి తలమానికంగా కేజీ టూ పీజీ విద్యాల యాల సముదాయాన్ని ఎర్పాటు చేశారని గుర్తు చేశారు. సిరిసిల్ల – కరీంనగర్ – కామారెడ్డి రహదారులను విస్తరించి సెంటర్ లైటింగ్ను ఏర్పాటుచేసి సిరిసిల్లకే వన్నె తెచ్చారని పేర్కొన్నారు. అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ పార్టీ వెంటే ప్రజలు ఉన్నారని వారి మద్దతు ఎల్లవేళాల కేసీఆర్, కేటీఆర్లకు ఉంటుందని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజల్లోకి వెళుతున్న క్రమంలో కాంగ్రెస్ మ్యానిపెస్టో పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని అన్నారు. నాడు ఏట్లుంటే సిరిసిల్ల, నేడు ఎట్లా అభివృద్ధి సాధించిందో మన కళ్ల ముందే కనిపిస్తుందని అన్నారు. గతపాలకుల హయంలో వస్త్ర పరిశ్రమకు సరైన విద్యుత్ లేక దుర్భరమైన పరిస్థితి ఉండేదని అన్నారు. నాడు పవర్లూంలు ఎలా ఉండేవనినేడు ఎలా ఉన్నాయో మీరే అర్థం చేసుకోవాలని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎర్పాటు తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అందిస్తున్న నిరంతర విద్యుత్ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో వెలుగులు నిండుకున్నాయని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక నూతన పరిశ్రమలు ఎర్పాటు అవుతున్నాయని అన్నారు. రాబోయే ప్రభుత్వంలో మంత్రి కేటీఆర్ సాకారంతో సిరిసిల్లలో లా కాలేజీ ఎర్పాటు చేస్తామని హామి ఇచ్చారు. తెలుపు రేషన్కార్డుదారులకు కేసీఆర్ బీమా పథకం ఎంతో దోహదంచేస్తుందని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేష్ హన్మంత్ షిండే ఆధ్వర్యంలో పార్టీలో చేరుట

మద్నూర్ / నవంబర్ 20(అక్షరం న్యూస్ – కామారెడ్డి)జుక్కల్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బి. ఆర్. ఎస్. పార్టీలో చేరడం జరుగుతుంది. మద్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా రమేష్ రెండు సంవత్సరాల నుండి (మాజీ ఎమ్మెల్యే గంగారాం ) వర్గంగా పార్టీకి సేవాలు అందించడం జరిగింది. సోమవారం రోజున బి. ఆర్. ఎస్. పార్టీ అభ్యర్థి హన్మంత్ షిండే, గ్రామ సర్పంచ్ సురేష్, పార్టీ మండల అధ్యక్షుడు బన్సీ పటేల్ ఆధ్వర్యంలో పార్టీలో చేరడం జరిగింది. హన్మంత్ షిండే స్వయంగా రమేష్ ఇంటికి వెళ్లి గులాబీ కండువా వేసి స్వాగతం పలికారు. మాజీ సర్పంచ్ వాటనల్ వార్ సాయన్న తో పాటు 150మంది కార్యకర్తలు హన్మంత్ షిండే ఆధ్వర్యంలో పార్టీలో చేరడం జరిగింది. హన్మంత్ షిండే మాట్లాడుతూ జుక్కల్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బి. ఆర్. ఎస్. పార్టీ సంక్షేమ పథకాలు, ప్రజలకు అందుతున్న పాలనా చూసి ఆయా పార్టీల వారు



స్వయంగా పార్టీలో చేరడం సంతోష కరమైన విషయం అని తెలిపారు. పార్టులో చేరిన రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి నిరంతరం సేవాలు చేసిన మాజీ ఎమ్మెల్యే గంగారాం కు కాంగ్రెస్ పార్టీ అడిష్టానం టికెటు కేటాయించలేక అసంతృప్తి తో బి. ఆర్. ఎస్. పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అనేక వర్గాలకు సంక్షేమ పథకాలు, జుక్కల్ ఎమ్మెల్యే గా హన్మంత్ షిండే చేసినటువంటి అభివృద్ధి ఫలాలకు ఆకర్షితులై బి. ఆర్. ఎస్. పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. ఎన్నికల్లో హన్మంత్ షిండే విజయం కోసం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో అభ్యర్థి హన్మంత్ షిండే, పార్టీ మండల అధ్యక్షుడు బన్సీ పటేల్, సర్పంచ్ సురేష్, ఉప సర్పంచ్ విట్టల్, మాజీ సొసైటీ చైర్మన్లు పండిత్ రావు పటేల్, పాకల్ వార్ విజయ్, మైనారిటీ నాయకులు మొయిన్ పటేల్, సొలే మియా, సుల్తాన్, గఫ్ఫార్, మొహమ్మద్ పటేల్, మండల ప్రధాన కార్యదర్శి గోవింద్, తైదల్వార్ రాజు, సుధీర్ వాగ్మారె తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైరా నియోజవర్గంలో దివ్యాంగులకు బ్యాలెట్ పత్రంపై ఇంటి వద్దనే ఓటు వేసే విధానాన్ని ప్రారంభించిన రిటర్నింగ్ అధికారి అడిషనల్ కలెక్టర్ సత్యప్రసాద్



ఖమ్మం/ వైరా నవంబర్ 20 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గంలో దివ్యాంగులకు ఓటు వినియోగించుకునేందుకు బ్యాలెట్ పత్రంపై ఇంటి వద్దనే ఓటు వేసే విధానాన్ని రిటర్నింగ్ అధికారి అడిషనల్ కలెక్టర్ సత్య ప్రసాద్ ప్రారంభించారు. నియోజకవర్గంలోని వైరా కొనిజర్ల ఏనుకూరు జూలూరుపాడు కారేపల్లి ఐదు మండలాల్లో 230 మంది దివ్యాంగులను ఎన్నికల అధికారులు గుర్తించారు. ఎన్నికలను సక్రమంగా నిర్వహించేందుకు 50 మంది పోలింగ్ ఆఫీసర్లు పోలీస్ సిబ్బందిని రిటర్నింగ్ అధికారి నియమించారు. గ్రామీణ ప్రాంతాలలోని ప్రతి ఇంటికి వెళ్లి దివ్యాంగులతో ఓటింగ్ చేయించేందుకు పోలింగ్ సిబ్బంది. ప్రత్యేక ఏర్పాట్లు చేశారు పోలింగ్ సిబ్బందికి ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసి ఎన్నికల సామాగ్రిని అందజేశారు. వైరాలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో మొట్టమొదటి ఓటును దివ్యాంగుడు షేక్ ఇబ్రహీం కుటుంబ సభ్యుల సహకారంతో ఓటును వినియోగించుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో పోలింగ్ ఏజెంట్లు ఎన్నికల అధికారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తగూడ మండలంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన పోలీస్‌లు



మహబూబాబాద్ /కొత్తగూడ/నవంబర్ 20/అక్షరం న్యూస్ :–త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు ప్రశాంతంగా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలిసు శాఖ సర్వసన్నద్ధం గా ఉందని గూడూరు సిఐ ఫణీదర్ తెలిపారు సోమవారం కొత్తగూడ మండలం కొనాపురం,సాదిరెడ్డిపల్లి,పొగుళ్ల పల్లి గ్రామాల్లో పోలీసులు పారామిలటరీ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు, ఈ సందర్భంగా సిఐ ఫణిదర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతున్న ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా తమకు నచ్చిన రాజకీయ పార్టీ అభ్యర్థి కి ఓటు వేసుకునే హక్కు దేశ రాజ్యాంగం కల్పించిందని ప్రజలు రాజ్యాంగం కల్పించిన హక్కు మేరకు తమ ఓటుహక్కు వినియోగించుకోవాలని ప్రశాంత వాతావరణం లో ఎన్నికలు జరిగేందుకు తమ శాఖ సర్వసన్నద్ధంగా ఉందని సిఐ ఫణిదర్ ప్రజలకు భరోసా ఇచ్చారు, ఈ కార్యక్రమం లో కొత్తగూడ ఎస్ ఐ నగేష్ గంగా రం ఎస్ ఐ దిలీప్ లతో పాటు పారామిలాటరీ బలగాలు పాల్గొన్నాయి.

## డాక్టర్ కావ్యాచంద్ యాలముడికుపురస్కారం...

- డాక్టర్ కావ్యాచంద్ ను శాలువాతో సత్కరించిన జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్..
- నెల నెల వెన్నెల సాంస్కృతిక కార్యక్రమంలో డాక్టర్ కావ్య చంద్రకు ప్రశంసల వెలువ...



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 20 (అక్షరంన్యూస్) మధుమేహం, ఎండోక్రైనాలజి, థైరాయిడ్,జనరల్ మెడిసిన్,స్త్రీల సమస్యలుపలు వైద్యవిభాగాలలో విశేషసేవలుఅందిస్తూ. .అనేక పురస్కారాలు పొందిన ఏకైక తొలి మహిళా వైద్యురాలిగా రాణిస్తున్న...కావ్య హాస్పిటల్స్ ఖమ్మం సీఈవో డాక్టర్ కావ్యాచంద్ యాలముడికి ప్రశంసలు వెల్లువ వెల్లువెత్తి%శీ%ది..ఆదివారం రాత్రి ఖమ్మం నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో నెల నెల వెన్నెల సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా జరిగిన కార్యక్రమంలో ఓ ప్రైవేటు కార్యక్రమానికిలి లిఖమ్మం జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.. అదే వేదికపై ప్రముఖ వైద్యురాలు,కావ్య హాస్పిటల్స్ ఖమ్మం సీఈవో డాక్టర్ కావ్యా చంద్ యాలముడిని ఖమ్మం జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ శాలువాతో ఆమెను ఘనంగా సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. ఈకార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు... ఖమ్మంకళాపరిషత్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు డాక్టర్ నాగబత్తిని రవి, వేల్పుల విజేత, నెల నెల వెన్నెల కార్యక్రమ నిర్వాహకులు సుబ్రమణ్య కుమార్, జగన్ మోహన్ రావు, కావ్య హాస్పిటల్ చైర్మన్ రవీందర్ యాలముడి, ప్రసూన పారుపల్లి హర్షం వ్యక్తం చేశారు.

## తాపీ మేస్త్రీ గ్రామ పంచాయతీకి సీలింగ్ ఫ్యాన్ల బహూకరణ



సంగెం, నవంబర్ 20,అక్షరం న్యూస్. మండలంలోని మొండ్రాయి గ్రామానికి చెందిన లక్క రాజు అనే నిరుపేద రోజువారి కూలి తాపీ మేస్త్రీ మొండ్రాయి ,గొల్లపల్లె గ్రామాల డ్వాక్రా గ్రూప్ మహిళలు నెలనెల మీటింగ్ లు, గ్రామ సభలు ఇతర సభలు సమావేశాలు జరుగుతున్నా, గ్రామ పంచాయతీహాల్ లో ఫ్యాన్లు లేకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్నిగ్రామ పంచాయతీ బాధ్యులను పలు గ్రామ సభల్లో గ్రామ పంచాయతీ హాలులో ఫాన్లు ఏర్పాటు చేయాలని మహిళా డ్వాక్రా సంఘాలు, గ్రామస్తులు సంవత్సరాల తరబడి ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకపోవడంతో విషయాన్ని యువత గ్రూప్ లో మొండ్రాయి సేవా సమితికి చెందిన కక్కెర్ల వీరస్వామి , లక్క నరేష్ లు పోస్ట్ చేసారు.

దీనికి వెంటనే లక్క రాజు స్పందించారు.నెలకు మూడు మీటింగ్ లు ఇతర సమావేశాలు జరుగుతున్నప్పుడు మేము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వి ఏవో కద్దూరి ప్రేమలత తెలిపారు.వారి బాధలకు చలించి గొప్ప మనసుతో వెంటనే 4000 వేల విలువ గల క్రాంప్టన్ సీలింగ్ ఫ్యాన్లను మన ఊరి ఆడబిడ్డల సౌకర్యార్థం తెప్పించి గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిత కి మండల సిసి గుండేటి కుమారస్వామి,లైన్ మెన్ దార బాబురావు, ప్రేమలత సుభాష్ చంద్ర బోస్ వివో మహిళా అధ్యక్షురాలు అనుముల శ్రీలత కార్యదర్శి యారా సుగుణ సమక్షంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో లక్కనరేష్, గుర్రం సుమన్, కారోబార్ రాజు, కక్కెర్ల వీరస్వామి తో పాటు 20 డ్వాక్రా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు కు రెగ్యులర్ బెల్‌తో న్యాయం గెలిచింది



**న్యాయవ్యవస్థ పై గౌరవం పెరిగింది - వంచ శ్రీనివాసరెడ్డి**

కరీంనగర్ జిల్లా బ్యూరో,20 నవంబర్ (అక్షరం న్యూస్):

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు కి స్కిల్ డెవలప్మెంట్ కేసులో రెగ్యులర్ బిల్ రావడంతో తెలుగుదేశం పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం తరఫున అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఏ తప్పు చేయని చంద్రబాబు నాయుడు ని అక్రమంగా 53 రోజులు జైలు పాలు చేసి ఇబ్బందులు గురి చేసిన విషయాన్ని యావత్ ప్రపంచం చూసిందని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సైకో జగన్ పాలన అందరూ అర్థం చేసుకున్నారని, ఇకనైనా సైకో జగన్ రెడ్డి బుద్ధి మారాలని, మార్చుకోవాలని న్యాయం దృష్టిలో అందరూ సమానమేనని అన్నారు. చంద్రబాబు నాయుడు కు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడం పట్ల ప్రజలకు న్యాయవ్యవస్థ పై నమ్మకం, గౌరవం పెరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యం అని అన్నారు. చంద్రబాబు నాయుడు ని అక్రమంగా అరెస్టు చేయించి ప్రజల దృష్టిలో జగన్ దోషి గా నిలబడ్డారని విమర్శించారు. త్వరలో ఆ భగవంతుని ఆశీస్సులతో సుప్రీంకోర్టులో కూడా స్కిల్ డెవలప్మెంట్ కేసు స్క్వాష్ కావాలని ఆశిస్తున్నాము అని వంచ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షులు టిడిపి పార్లమెంట్ నియోజకవర్గం కరీంనగర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# పిఓపిఓ లకు ఈవిఎం యంత్రాల పనితీరు పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి వల్లూరు క్రాంతి



గద్వాల్ జిల్లా/అయిజ మండల/నవంబర్20/అక్షరం న్యూస్:- మండల పరిధిలో

ఎన్నికలను ప్రశాంతంగా పారదర్శకంగా నిర్వహించేందుకు పిఓపిఓ లు ఈవిఎం యంత్రాల పనితీరు పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి వల్లూరు క్రాంతి అన్నారు. సోమవారం ఎర్రవల్లి ఏకశిలా పాటశాల నందు పిఓపిఓ లకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులకు కలెక్టర్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణా కార్యక్రమాల్లో శిక్షణ పొందుతున్న పిఓపిఓ లు ఈవీఎం, వివి ప్యాట్లు, హ్యాండ్ బుక్, పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడం మాక్ పోలింగ్ నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పోలింగ్ మొదలు కొని పూర్తి అయ్యే వరకు బాద్యత గా ఉండాలని శిక్షణ తరగతులను అర్థం చేసుకుని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై పరిపూర్ణమైన అవగాహనను ఏర్పర్చుకోవాలని తెలిపారు. ఈవిఎంల కనెక్షన్ సరిగా చేయాలని 13మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున ఒక బ్యాలెట్ యూనిట్ లు ఉంటుందని బ్యాలట్ యూనిట్ కు వీవీప్యాట్ కి కన్నెక్ట్ చేయాలని, వీవీప్యాట్ కంట్రోల్ యూనిట్ కు కన్నెక్ట్ చేయాలని తెలిపారు. పోలింగ్ ప్రారంభానికి కంటే 90 నిమిషాల ముందు ఏజెంట్ల సమక్షంలో మాక్ పోల్ నిర్వహించాలని, మాక్ పోలింగ్ ను ఉదయం 5:30 గంటలకు చేపట్టాలని ఏజెంట్ల మాక్ పోల్ కి హాజరు కానపుడు 15 నిమిషాలు ఆగి లేనిపక్షంలో మైక్రో ఓబ్సేర్వేర్ కు సమాచారామిచ్చి స్టార్ట్ చేయాలని ముందుగా సియు లో క్లియర్ బటన్ ప్రెస్ చేసి సియు లో అందరు అభ్యర్థులకు 0 ఓట్లు ఉన్నాయని ఏజెంట్లకు చూపించాలని ,మొత్తం 50 ఓట్లు పోల్ అయ్యాక సియు లోని క్లోజ్ బటన్ ప్రెస్ చేసి క్లియర్ చేయాలన్నారు. మాక్ పోల్ సర్టిఫికేట్ లో నమోదు చేయాలన్నారు. మాక్ పోల్ నిర్వహించి తప్పనిసరిగా ఇన్ఫర్మేషన్ మొత్తం క్లియర్ చేసుకోవాలని తెలిపారు. ఉదయం 7:00 గంటలకు పోలింగ్ స్టార్ట్ చేయాలనీ తెలిపారు. 29 నా డిస్ట్రిబ్యూషన్ సెంటర్స్ మార్కెట్ యార్డ్ ఆలంపూర్ నందు సేక్టర్ వారిగా సంబంధించిన పోలింగ్ స్టేషన్ లకు ఈవిఎం లను అందచేస్తామని లిస్టు ప్రకారం గా ఈవిఎం లు సీరియల్ నెంబర్ పోలింగ్ స్టేషన్ కరెక్ట్ ఉన్నదో లేదో చెక్ చేసుకోవాలని తెలిపారు.ఓటర్లను ఐడి కార్డు ద్వారా గుర్తించాలని ఎలాంటి సమస్యలు రాకుండా జాగ్రతగా పోలింగ్ నిర్వహించేలా ఉండాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ల నందు 100 శాతం వెబ్ కాస్టింగ్ ఉంటుందని తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో ఎస్డి సి సుబ్రహ్మణ్యం, తహసిల్దార్లు మంజుల వెంకటేష్ ,శిక్షణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల పోటీలో అభ్యర్థులు, ఖర్చులకు బ్యాంకు క్యాష్, క్రెడిట్ రికార్డులను చూయించాలి

**ఎన్నికల వ్యయ పరిశీలకులు సమీర్ కుమార్ ఝ ఆదేశించారు.**




గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్20/అక్షరం న్యూస్:-మండల పరిధిలో

ఎన్నికల పోటీలో నిలబడ్డ అభ్యర్థులు, ఖర్చులకు సంబంధించిన బ్యాంకు, క్యాష్, క్రెడిట్ రికార్డులను రెండు రోజుల్లో సబ్ మిట్ చేయాలని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎన్నికల వ్యయ పరిశీలకులు సమీర్ కుమార్ ఝ ఆదేశించారు. సోమవారం ఆలంపూర్ నియోజక వర్గం మార్కెట్ యార్డుసమావేశము హాలు నందు రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల వ్యయ పరిశీలకులు సమీర్ కుమార్ ఝ తొలి పరిశీలనా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలంపూర్ అసెంబ్లీ ఎన్నికల పోటీలో నిలబడ్డ 13 మంది అభ్యర్థుల ఎన్నికల ఖర్చులకు సంబంధించిన రిజిష్టర్లను ఆయన తనిఖీ చేశారు. అన్ని పార్టీల ప్రతినిధులు, అభ్యర్థుల రికార్డులను పరిశీలించి,రిజిష్టర్ లలో అన్ని ఖర్చుల నమోదు తప్పనిసరి అని అన్నారు. సభలు, సమావేశాలు, ప్రచారానికి సంబంధించిన క్యాప్,ఖండువాలు,జెండాలు, ప్రచురణ కరపత్రాలు,కుర్చీలు, పూల దండలు,టీ కాఫీ, బిస్కట్స్ వంటి వాటి లెక్కలు వారిని అడిగి తెలుసుకున్నారు. నగదుకు సంబంధించిన లెక్కలు ప్రత్యేక రిజిష్టర్ లో నమోదు చేయాలని,చెక్ డిపాజిట్ లు,విత్ డ్రాలకు మరో రిజిష్టర్ ఉండాలన్నారు. రిటర్నింగ్ అధికారి సంతకంతో నామినేషన్ సమయంలో అభ్యర్థులకు అందించిన ఏ,బీ,సీ రిజిష్టర్లలో ఎన్నికల ఖర్చుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని అన్నారు.

అనంతరం స్ట్రాంగ్ రూమ్ ను ఎన్నికల మేటిరియాల్ రూమ్ ను పరిశీలించారు. ఈ సమావేశానికి ఆలంపూర్ రిటర్నింగ్ అధికారి చంద్రకళ , జిల్లా ఉద్యానవన అధికారి అక్బర్,ఎన్నికల వ్యయ అధికారులు, వివిధ రాజకీయ ప్రతినిధులు పాల్గొన్నారు...

# తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ బి. ఆర్. ఎస్. ప్రభుత్వం ఏర్పడటం ఖాయం : మహేమూద్ అలీ

- ముస్లిం ఆత్మీయ సభలో పాల్గొన్న మహేమూద్ అలీ.
- కెసిఆర్ సహకారం తో ముస్లింలకు సంక్షేమాలు.
- ముస్లిం లకు పెద్ద పిటా వేసిన పోచారం శ్రీనివాస్ రెడ్డి.
- విద్య హాబ్ గా బాన్సవాడ పట్టణం
- ఉర్దూ డిగ్రీ కళాశాలతో ముస్లిం విద్యార్థులకు ఉన్నత విద్య.
- మైనారిటీ గురుకులతో ఉచిత విద్య.
- అభివృద్ధి ప్రదాత పోచారం వైపు అన్ని వర్గాలు.
- భారీ మెజారిటీతో పోచారం శ్రీనివాస్ రెడ్డి గెలుపు ఖాయం.
- షాదీ ముబారక్ ద్వారా ముస్లింలకు కొండంత మనోధైర్యం.
- ముస్లిం ఆత్మీయ సభలో భారీ సంఖ్యలో ముస్లింలు
- మైనారిటీలా సంక్షేమం పై కెసిఆర్ దృష్టి.
- రాష్టంలో లేని అభివృద్ధి బాన్సవాడలో.
- ఒక్కరి గెలుపుతో ముగ్గురు సేవాలు చేస్తారు.





మద్నూర్ / నవంబర్ 20 (అక్షరం న్యూస్ - కామారెడ్డి

కామారెడ్డి జిల్లా బాన్సవాడ నియోజక వర్గం ముస్లిం ఆత్మీయ సభ బాన్సవాడ కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ సభకు నియోజక వర్గంలోని బాన్సవాడ, బీర్కూర్, నసురులాబాద్, కొటగిర్, పోతంగల్, రుద్రూర్, వర్ని, చందూర్, మోస్రా మండలాలనుండి వేల సంఖ్యలో ముస్లిం మైనారిటీలు, మహిళలు పాల్గొన్నారు. ఈ సభకు ముఖ్యతిథిగా రాష్ట్ర హోమ్ మంత్రి మహేమూద్ అలీ, జహిరాబాద్ పార్లమెంటు సభ్యుడు బిబి పాటిల్, బి. ఆర్. ఎస్. అభ్యర్థి పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి జిల్లా డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, పోచారం సురేందర్ రెడ్డి పాల్గొన్నారు. ముస్లిం ఆత్మీయ సభలో మహేముద్ అలీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి బంగారు తెలంగాణ కు రూపు మార్చడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఉన్నపుడు మైనారిటీ ముస్లింలకు మేలు కల్పించినటువంటి సంక్షేమ పథకాలు అమలు చేయలేదని తెలిపారు. ముస్లిం విద్యార్థులు కూడా ఆంగ్ల విద్య ఉచితంగా నాణ్యమైన విద్య నేర్చాలని మైనారిటీ బాలురు, బాలికల గురుకుల పాఠశాలలు 205 ప్రారంభించి అందరికి ఉచిత విద్య కల్పించడం జరుగుతుందని తెలిపారు. మైనారిటీ గురుకులాలు ప్రారంభం తో టీచర్ ట్రైనింగ్ పూర్తి చేసి నిరోద్యోగులుగా ఉన్న ముస్లింలకు ఈ గురుకులాల ద్వారా ఉపాధి కల్పించిన విషయం సభ ముఖంగా తెలియ జేశారు. మైనారిటీలా అభివృద్ధి కొరకు వారి సంక్షేమం కొరకు మౌజం, ఇమామ్ లకు ప్రతి నెల 5( ఐదు ) 5 వేల రూపాయలు ఆర్థిక సహకారం అందిస్తున్న విషయాన్నీ తెలియజేశారు. బాన్సవాడ పట్టణం లో కామారెడ్డి లో లేని ఉర్దూ డిగ్రీ కళాశాల మంజూరు చేసి విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. ముస్లిం బాలురు, బాలికలు దూర ప్రాంతాలకు వెళ్ళ కుండా, స్థానికంగా బాన్సవాడ కేంద్రంలోనే ఉర్దూ డిగ్రీ ఉన్నత విద్య నేర్చుకోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కు తెలియ జేసీ పోచారం శ్రీనివాస్ రెడ్డి బాన్సవాడ కు ఉర్దూ డిగ్రీ కళాశాల తో పాటు జి. యన్. యం. (నర్సింగ్ ) కాలేజీ, వ్యవసాయా విద్య కాళశాల మంజూరు, బీర్కూర్ లో మహాత్మ జ్యోతిబా పూలె, బాన్సవాడ కేంద్రంలో మైనారిటీ బాలిక పాఠశాల, జూనియర్ కాళశాల, కోటగిర్ లో మైనారిటీలకు బాలుర గురుకులం మంజూరు చేసి మైనారిటీ విద్యార్థులు 100% శాతం విద్య నేర్చుకునే విధంగా విద్య హాబ్ గా మార్చిన మహనీయుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి యొక్క సేవాలను ముస్లిం లు మర్చిపోకుండా తప్పకుండ నవంబర్ 30న కారు గుర్తుకు ఓటు వేసి మరో సారి భారీ మెజారిటీతో గెల్పించాలని మహేమూద్ అలీ ముస్లింలను కోరడం జరిగింది. రాబోయే ఎన్నికల్లో మళ్ళీ బి. ఆర్. ఎస్. ప్రభుత్వం ఏర్పడి వరుసగా ముఖ్యమంత్రి కెసిఆర్ గా ప్రమాణం చేసి రాష్ట్ర ప్రజల అభివృద్ధి కొరకు మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేసి లబ్ధిచేకూర్చడం జరుగుతుందని మహేమూద్ అలీ సభలో తెలియజేశారు.

బాన్సవాడ బి. ఆర్. ఎస్. అభ్యర్థి పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముస్లిం మైనారిటీ వర్గాల కొరకు బి. ఆర్. ఎస్. ప్రభుత్వం ప్రత్యక దృష్టి వహించడం జరిగిందని తెలిపారు. పేదరికం లో ఉన్న ప్రతి ముస్లిం కుటుంబాలకు షాదీ ముబారక్ సంక్షేమ పథకం వారికీ కొండంత మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగిందని తెలిపారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ సంక్షేమం ద్వారా అడా బిడ్డ పెళ్లి కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో జరుకునే విధంగా వారికీ 1,00116(ఒక లక్ష నూట పదహారు ) రూపాయలు పెళ్లి తల్లి బ్యాంకు అకౌంట్ లో చెక్కు ద్వారా అందె విధంగా సహకారం అందించిన విషయాన్నీ తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ, బీజేపీ పార్టీ కేవలం వారు ఎన్నికల్లో డబ్బులు వేద జల్లి అమాయక ప్రజలకు మద్యానికి బానిస చేసి కుటుంబాలు విచ్చిన్నం అయ్యే విధంగా మాయ మాటలతో ప్రజలకు మభ్య పెట్టడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు ముస్లింలకు కాంగ్రెస్ పార్టీ చేసిన సంక్షేమం లేదని తెలిపారు.

ఇప్పటి యుగంలో ప్రవేటు పాఠశాలలో అధిక ఫీజులు ఉండటం మూలంగా పేదరికంలో జీవనా విధానం గడుపుతున్న ముస్లిం కుటుంబాల పిల్లలు కూడా అందరితో సమానం ఆంగ్ల మద్యమం లో నాణ్యమైనా ఉచిత విద్య బాలురకు, బాలికలకు బి. ఆర్. యస్. ప్రభుత్వం అందించిన విషయాన్నీ తెలియజేశారు. నేను మీ కుటుంబం సభ్యున్ని స్థానికంగా ఉండి 40 సంవత్సరాలు బాన్సవాడ నియోజక వర్గం ప్రజలకు పార్టీ సేవాలు అందిస్తూ అన్ని వర్గాల వారి యొక్క ఆశీర్వాదం తో నియోజక వర్గం అభివృద్ధి తో పాటు బాన్సవాడ పట్టణానికి ఒక జిల్లా స్థాయిగా హంగులతో రూపు రేఖలు మర్చి ప్రజలకు సేవాలు అందించడం జరిగిందని తెలిపారు. స్థానికంగా నేను మీకు సేవాలు అందించడానికి నా కుమారులు పోచారం భాస్కర్ రెడ్డి, పోచారం సురేందర్ రెడ్డి నిరంతరం ప్రజల సేవాలలో ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎల్లారెడ్డి నుండి బీజేపీ పార్టీ అభ్యర్థి ఎండల లక్ష్మి నారాయణ నిజామాబాద్ ఇతర నియోజక వర్గాల నుండి వచ్చి ఇక్కడికి నియోజక వర్గం ప్రజలకు ఇబ్బందులు పెట్టడానికి రావడం జరిగిందని తెలిపారు. నాలో స్వాశ ఉన్నంతవరకు బాన్సవాడ నియోజాకా వర్గం ప్రజలకు అందుబాటులో ఉండి సేవాలు చేయడానికి నిరంతరం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ఎన్నికలు నవంబర్ 30న నియోజాకా వర్గంలో అన్ని వర్గాల వారు మరో సారి కారు గుర్తుకు ఓటు వేసి నా విజయంలో భాగస్వామ్యం కావాలని కోరారు. సభలో ముస్లింలు పోచారం జిందాబాద్, కారు గుర్తుకే మన ఓటు అని సభ ప్రాంగణం దద్దరిల్లింది. భారీ మెజారిటీతో పోచారం శ్రీనివాస్ రెడ్డికి విజయాన్ని అందించి సంక్షేమం కొరకు పాటుపడటం జరుగుతుందని తెలిపారు.

జహిరాబాద్ పార్లమెంట్ సభ్యుడు బిబి పాటిల్ మాట్లాడుతూ పోచారం శ్రీనివాస్ రెడ్డి తో పాటు వారి యొక్క ఇద్దరు కుమారులు కూడా బాన్సవాడ నియోజాకా వర్గం అభివృద్ధి కు పాటుపడటం జరిగిందని తెలిపారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్ని వర్గాల వారికీ సమూచిత స్థానం కల్పించి అందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందె విధంగా దృష్టి వహించడం జరిగిందని తెలిపారు. ఈ ఎన్నికల్లో మరో సారి పోచారం శ్రీనివాస్ రెడ్డి గెలుపు ఒక దీపావళి పండుగ ప్రకాశవంతంగా భారీ మెజారిటీతో గెల్పించి అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మరియు బీజేపీ పార్టీల యొక్క మాయ మాటలకు లోనుకాకుండా అభివృద్ధి ప్రదాత పోచారం కు ఆశీర్వదించి మైనారిటీలా సంక్షేమం అభివృద్ధి జరిగే విధంగా కారు గుర్తుకు ఓటు వేసి గెల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మహేమూద్ అలీ, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ బి.బి పాటిల్, ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, పోచారం సురేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గంగాధర్, మైనారిటీ నాయకులు అజాజ్, బాబా, హకిమ్, నియోజక వర్గం మైనారిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని బొంద పెట్టే పార్టీలను ఓడించండి..

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 20 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని బొంద పెట్టే పార్టీలైన బిజెపి, బీ ఆర్ ఎస్ ఎంఐఎం లను ఓడించండి అని సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా సత్తుపల్లి నియోజకవర్గం అభ్యర్థి బీరెల్లి లాజర్ అన్నారు.




సోమవారం నాడు తల్లాడ మండలంలో సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా ఎన్నికల ప్రచారంలో భాగంగా సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి బీరెల్లి లాజర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని బొంద పెట్టే పార్టీలైన బిజెపి, బీ టీం అయిన బీ ఆర్ ఎస్, ఎంఐఎంలను ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బిజెపి తొమ్మిదిన్నర ఏండ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్నారు. వీరు కార్పొరేట్ లాబీ ఆదాని అంబానీ లకు దేశ వనరులను లక్షల కోట్లు అప్పనంగా అప్పజెబుతున్నారు ముడికణిజాలు పెట్రోలు గ్యాస్ నిక్షేపాలు ఓడరేవులు విమానయానం కీలకమైన ప్రభుత్వ రంగాలను కారు చౌకగా వారికి అప్పగించారు.

### దేశ ఆర్థిక రంగానికి గుదిబండగా మారింది

జిఎస్టి తో లక్షలాది చిన్న పరిశ్రమలను ఉసురుబోసుకున్నారు. ప్రజలకు ఆహార వినియోగంపై పెద్ద ఎత్తున పన్ను విధించి పిండుకున్నారు. బిజెపి దాని మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ లు దేశంలో ప్రజల సమైక్యతకు పెద్ద ఎత్తున దెబ్బతీస్తున్నాయి మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నాయి మతం దేవుడు మూఢనమ్మకాలు ఆచార వ్యవహారాలు వారి అధికారానికి ఓటింగ్కు సాధనాలుగా మారాయి. దేశం వివిధ జాతుల సమూహాహారం అనే స్థానంలో ఒకే జాతి ఒకే ఎన్నిక ఒకే నేత ఒకే పార్టీ అంటూ నిరంకుశ నియంతృత్వ రాచరిక సిద్ధాంతాలను తీసుకువస్తున్నారు. పౌర స్వేచ్ఛలు హక్కులు అడిగే ప్రజాస్వామిక వాదులను రచయితలను జర్నలిస్టులను ఉద్యమకారులను సైతం రూప చట్టం పేరుతో అక్రమంగా దుర్మార్గంగా విచారణ చేపట్టకుండా జైల్లో కుక్కుతున్నారు. అందుకే బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఫ్యాసిస్టు ప్రభుత్వం మతోన్మాద మధ్యయుగాల చాందసవాద ఉన్మాద భరితం రాజ్యాంగాన్ని ధ్వంసం చేసే రాజ్యాంగ వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నది విద్యారంగాన్ని కాశాయికరిస్తున్నది చరిత్రలను వక్రీకరిస్తున్నది హిట్లర్ హున్మాద జాతి అహంకారాన్ని అనుసరిస్తున్నది ఏకచక్రాధిపత్య పాలనకు తెర లేపుతున్నది బిజెపి మతోన్మాద ఫ్యాసింజం దేశానికి అత్యంత ప్రమాదకరం అన్ని మతాల కులాల జాతుల ప్రాంతాల సమాహారం భారతదేశంలో మనుషులమే పరస్పర గౌరవం ఉండాలి అందుకే మతోన్మాద ఫాసిస్ట్ బిజెపిని ఎన్నికల్లో ఓడించాలని పిలుపు.

మన రాష్ట్రంలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలతో

గత 15లాగా క్రితం అధికారంలోకి వచ్చిన నాటి టిఆర్ఎస్ నేటి టిఆర్ఎస్ తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు తుంగలో తొక్కి మాటల గారెడితో ప్రజలను వంచిస్తున్నది పరమ నిరంకుశ పాలనను సాగిస్తున్నది ఇంతే కాకుండా టిఆర్ఎస్ పార్టీ బిజెపితో సయోధ్యతో నడుస్తున్నది పార్లమెంటులో బిజెపి తెచ్చిన నల్ల చట్టాలను ప్రజా వ్యతిరేకత చట్టాలన్నింటిని బలపరిచింది ప్రస్తుత క్విడ్ ప్రోకో పద్ధతిలో బంధం కుదిరింది రాష్ట్రంలో మరో ప్రతిపక్ష కాంగ్రెస్ను బలహీనం చేయడానికి బిజెపి బిఆర్ఎస్ల మధ్య వైర్యం ఉన్నట్లు చిత్రీకరించారు వీరి పథకంలో ఎంఐఎం కూడా భాగస్వామి పార్టీగా కొనసాగుతున్నది. అందుకే బిజెపి ఫ్యాసిటీ విధానాలకు టిఆర్ఎస్ పార్టీ కూడా నిరంకుశ విధానాలతో జత నడుస్తున్నదని మనం గుర్తించాలి ఈ ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని దాన్ని జతగాల్లుగా ఉన్న టిఆర్ఎస్ను, ఎంఐఎంలను ఓడించాలని లిసత్తుపల్లి నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బీరెల్లి లాజర్ కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వారు ఓటరుని కోరారు.

ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపందా జిల్లా కార్యవర్గ సభ్యులు

ఎస్.కె లాల్మియా తల్లాడ మండల నాయకులు జానీ వీరభద్రం పుల్లమ్మ నాగేశ్వరరావు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అయిజ యువమోర్చా అయిజ మండల అధ్యక్షుడు తుంకుంట అంజి పదవికి రాజీనామా



గద్వాల్ జిల్లా/అయిజ మండల /నవంబర్20/అక్షరం న్యూస్:-మండల పరిధిలో

భారతీయ జనతా పార్టీ యువమోర్చా అయిజ మండల అధ్యక్షుడు తుంకుంట అంజి పదవికి రాజీనామా చేస్తున్నాను అని సోమవారం పత్రి ప్రకటన చేశారు. అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ అలంపూర్ నియోజకవర్గం లో బీజేపీ పార్టీ కి 5 సంవత్సరాల పాటు పని చేస్తే నాయకత్వ లోపం ఉండడం వలన కనీసం ఎమ్మెల్యే అభ్యర్థి ఇంతవరకు మండలాలలో ప్రచారం చేయడం లో పూర్తి స్థాయి పని చేయక పోవడం తో కార్యకర్తలలో నిరుత్సాహం పెరగడం తో మనస్థాపానికి గురై పదవికి రాజీనామా చేశాను అని వారు తెలిపారు.

## మాలోత్ రాందాస్ గెలుపు కోసం సైదులు నాయక్ ప్రచారం...



ఖమ్మం/వైరా నవంబర్ 20 (అక్షరంన్యూస్)

కాంగ్రెస్ పార్టీ వైరా నియోజకవర్గ అభ్యర్థి మాలోతు రాందాస్ నాయక్ గెలుపు కోసం ఆ పార్టీ నాయకులు, లంబాడ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాధావత్ సైదులు నాయక్ సోమవారం ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏన్కూరు మండలంలోని జన్నారం గ్రామంలో ఆయన రాందాస్ తో కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందన్నారు. స్థానికుడు, సౌమ్యుడు అన్ని వర్గాల ప్రజలకు సుపరిచితులు రాందాస్ నాయక్ కు చేతి గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు బాబురావు, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులారా డేట్ పోయిన ఇన్సూరెన్స్ కాపీలను చూసి మోసపోవద్దు

- చేనేత కార్మికులను కాపాడుకుంటాం
- టిపిసిసి కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్20/అక్షరం న్యూస్:-మండల పరిధిలో

చేనేత కార్మికులారా డేట్ పోయిన ఇన్సూరెన్స్ కాపీలను చూసి మోసపోవద్దు. చేనేత కార్మికులను కాపాడుకుంటాం. టిపిసిసి కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి. అనంతరం బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే చేనేత కార్మికులకు రావాల్సిన ఇన్సూరెన్స్ రాదని డేట్ అయి పోయిన ఇన్సూరెన్స్ కాపీలను చూయించి బ్లాక్ మెయిల్ చేస్తున్న టిఆర్ఎస్ నాయకుల మాటలను నమ్మొద్దని వారు చెప్పేది అబద్ధమని పిసిసి అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి సోమవారం అయిజ పట్టణం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. చేనేత కార్మికులను ఏలాంటి కష్టం వచ్చినా కాంగ్రెస్ పార్టీ కంటిరెప్పల కాపాడుకుంటుందని హామీ ఇచ్చారు. ఇంతేగాక వృద్ధులకు వితంతువులకు పెన్షన్లు కట్ అవుతాయని బెదిరిస్తున్న టిఆర్ఎస్ నాయకులకు తేల్చి చెప్పండి. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం అని రాబోయే ప్రభుత్వంలో సుభిక్షమైన ఇందిరమ్మ పాలన కొనసాగుతుందని తేల్చి చెప్పారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఉత్తనూరు జయన్న బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పాండురంగ సీనియర్ కాంగ్రెస్ నాయకులు దొడ్డప్పలు పాల్గొన్నారు.

## తెల్కపల్లి లో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి ఇంటి ఇంటి ప్రచారం...

నాగర్ కర్నూల్ జిల్లా /తెల్కపల్లి /నవంబర్ 20 (అక్షరం న్యూస్)



నాగర్ కర్నూల్ జిల్లా తెల్కపల్లి మండల కేంద్రము మండల పరిధిలోని గోలగుండం లక్నారం గ్రామాల్లో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి సోమవారం ఇంటి ఇంటి వెళ్ళి తనకు ఓటు వేసి మూడోసారి ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్ల ను కోరారు నాగర్ కర్నూల్ ను ఎంతో అభివృద్ధి చేశానని మరోసారి గెలిపిస్తే నాగర్ కర్నూల్ కు ఇంజినీరింగ్ కళాశాల పాలిటెక్నిక్ కళాశాల ఐటి హబ్ వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసి వ్యవసాయానికి మరింత అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన ఓటర్ల కు హామీ ఇస్తూ పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు బిఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ఇస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు ప్రజలకు భరోసా ఇస్తూ ఈసారి కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు ముఖ్యంగా ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నటువంటి గులాబీ జెండా ప్రతి ఒక్కరి గుండెల నిండా ఉందని ఓటు ద్వారా నిరూపించాలని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమం లో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి తోపాటు ఆయన సతీమణి . కుమారుడు . బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# ప్రజా ఆశీర్వాదా సభను విజయవంతం చేయండి..

- మూడవసారి బిఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయం ..
- ఆరు గ్యారంటీలు చెప్పె వారికే వారెంటీ లేదు..
- విలేకరుల సమావేశంలో ఎంపీ నామ నాగేశ్వరరావు



ఖమ్మం/ వైరా నవంబర్ 20 (అక్షరంన్యూస్)

వైరా లో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను ఎంపీ నామ నాగేశ్వరరావు ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్, వైరా నియోజకవర్గ బీఆర్ యస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ మాజీ ఎమ్మెల్యే పార్టీ అభ్యర్థి పరిశీలించారు .ఈ సందర్భంగా ఎంపీ నామానాగేశ్వరరావు మాట్లాడుతూ నవంబర్ 21న వైరా లో అయ్యప్ప స్వామి ఆలయం సమీపంలో జరిగే ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ప్రజా అశీర్వద సభను విజయవంతం చేయాలని అన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చడం ధ్యేయంగా పనిచేస్తున్నారు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వచ్చే ఎన్నికలలో ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి అధికారం చేపట్టడం ఖాయం అని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పెట్టిన ఆశీర్వాద సభలు విజయవంతం అయ్యాయి సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందాయని అన్నారు .రాబోయే ఎన్నికల సందర్భంగా బీఆర్ యస్ మేనిఫెస్టో పథకాలు పేదలకు మధ్యతరగతి వారికి ఎంతో ఉపయోగం ఉంటుందని అన్నారు. రైతుబంధు పథకం 16,000 మహిళలకు సంక్షేమం కోసం 400 రూపాయలు కె గ్యాస్ పథకం .ప్రతి నెలా సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా 3000,మరెన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. కేంద్రంలో పరిపాలించేది బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా ఇక్కడ సంక్షేమ పథకాలు ఇస్తామంటున్నారు వారు పరిపాలించే రాష్ట్రాలలో సంక్షేమ పథకాలు అమలు కావడం లేదు, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను పెట్టి ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తుంది 55 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ అప్పుడు పేదలకు సంక్షేమ పథకాలు ఎందుకు ఇవ్వటం లేదు మన రాష్ట్రాన్ని మనమే పరిపాలించుకోవాలి మన రాష్ట్రాన్ని మనమే అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు.అరు గ్యారంటిలు చెప్పె వారికే వారెంటీ లేదు అని అన్నారు,ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదించి పంపిన వైరా నియోజకవర్గ బీఆర్ యస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ ను బారి మెజారిటీ తో గెలిపించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ ,వైరా నియోజకవర్గ బీఆర్ యస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల అభ్యున్నతి కోసమే పని చేశా..

- మీ ప్రేమ చూర గొన్న కాబట్టే నన్ను రెండు సార్లు గెలిపించారు..
- దళితుల ఆత్మీయ సమావేశంలో ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ...



ఖమ్మం/తల్లాడ నవంబర్ 20 (అక్షరంన్యూస్)

ఖమ్మంలో ఎమ్మెల్యే మంత్రిగా పని చేసిన కాలమంతా దళితుల అభ్యున్నతి కోసమే పని చేశానని ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.

ఆదివారం ఖమ్మం నగర దళితుల అధ్వర్యంలో ఎర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పువ్వాడ మాట్లాడుతూ..మీ ఆశీర్వాదంతో ఇక్కడ గెలిచిన నాటి నుండి బడుగు బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా పని చేశానని అన్నారు.నేను అంబేద్కర్ వాదిని.. కాబట్టే మీ ప్రేమను చురగోన్న అని అన్నారు.

ఖమ్మం జడ్పీ సెంటర్ లో చిన్న విగ్రహం స్థానంలో అంబేద్కర్ 14అడుగుల కాంస్య విగ్రహాన్ని అక్కడ ప్రతిష్టించి అభివృద్ధి చేశానని, నాకు ఎవరు చెప్పలేదు... నా సొంతంగా నేనే పూనుకొని జెడ్పీ సెంటర్ ను అంబేద్కర్ సెంటర్ గా నామకరణం చేయడం జరిగిన విషయం గుర్తు చేశారు.నేను జవాబుదారిగా ఉంటా అని, మీ కోసం మీ సంక్షేమం కోసం పని చేస్తున్నా.. ఇప్పటి వరకు నేను అత్యధిక పనులు చేసిన వారిలో అధికంగా పేదలే ఉన్నారని అన్నారు.అజయ్ అన్న మీ వాడు.. మీ బిడ్డ.. నన్ను ఆదరించండి. మీ చుట్టూ తీరికే బిడ్డకు అండగా నిలవాలి.. ఎవరో బయట నుండి వచ్చిన వారి పట్ల అప్రమత్తంగా ఉండాలి.. నేను ఇక్కడే ఉంటా.. కాంగ్రెస్ అభ్యర్థి రాత్రి అయితే సత్తుపల్లి పోతాడు. అలాంటి నాయకుడు మనకు అవసరమా అని అన్నారు.

డా.బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తి తో సమ సమాజ స్థాపన కోసం కేసీఅర్ దళిత జాతి ఉద్ధరణ కోసం దేశంలోనే ఏక్కడ లేని విధంగా దళిత బందు అనే అద్భుత పథకం కు రూపకల్పన చేసి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నారని అన్నారు.

వారి పై ఉన్న ప్రేమ అభిమానంతో 125 అడుగుల విగ్రహాన్ని సెక్రటేరియట్ పక్కనే నిర్మించి నూతన సచివాలయం కు డా. బిఆర్. అంబేద్కర్ పేరు పెట్టిన ఘనత కేసీఅర్ కే సాధ్యమైంది అన్నారు.

అనేక సంవత్సరాలుగా దళితులు కేవలం ఓట్ల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరించింది అని విమర్శించారు.. వారి పట్ల ప్రేమ కనబర్చిన కేసీఅర్ ఆచరణలో చూపారని పేర్కొన్నారు.కేసీఅర్ లాంటి వాడు దేశ ప్రధాని అవుతే దళిత సమాజం మరింత ముందుకు వస్తుంది అని అన్నారు..

రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేకంగా 1001 స్కూల్స్ పెట్టీ ప్రతి విద్యార్థి పై లక్షా ఇరవై ఐదు వేలు ప్రభుత్వం ఖర్చు చేస్తున్నారని అన్నారు.ఖమ్మం నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో దళిత బందు పెట్టాలని సీఎం కేసీఅర్ కి విజ్ఞప్తి చేసి మరి తీసుకొస్తామని హామీ ఇచ్చారు.తొలి విడతలో ఖమ్మంకు వచ్చిన 100 యూనిట్స్ దళిత బందును ఈర్లపుడి గ్రామంలో 100 కుటుంబాలకు ఇవ్వడం జరిగిందన్నరు.ఖమ్మంలోని అంబేద్కర్ భవనం అభివృద్ధి, ఆధునీకరణ కోసం కేటిఆర్ ఇచ్చిన రూ.100 కోట్ల నిధుల నుండి రూ.కోటి రూపాయలు ఇప్పటికే కేటాయించడం జరిగింది అని, అది త్వరలో పనులు ప్రారంభం అవుతాయని అన్నారు.

నాకు కులం లేదు.. మతం లేదు.. ప్రజలే నా కులం కాబట్టి నన్ను ప్రజలు రెండు సార్లు ఆదరించి అక్కున చేర్చుకున్నారు అని అన్నారు.నగరంలోని 4వ డివిజన్ నుండి బీజేపీ నుండి కృష్ణవేణి, %ాస ంఆ% బాబురావు, మాజీ కౌన్సిలర్ కుక్కల రాములు, మనోహర్, చంద్ర శేఖర్ రావుతో 100 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

వారికి పువ్వాడ అజయ్ కుమార్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.నాయకుడు విజయ్ కలాం అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చెరుకుపల్లి రాంబాబు, కంచర్ల దయాకర్, బుర్రి వినయ్ కుమార్, కుక్కల రాములు, కుక్కల కృష్ణ, బాబు రావు, మంద విజయ్, పెనుగూరి నాగేశ్వర రావు, మాచర్ల రామకృష్ణ, శ్రీను, దాసరి చంద్రశేఖర్, అద్దంకి శ్రీను, రంజిత్, వీరన్న, కొత్తూరు ఉపేందర్, దుద్దేల్లి సైదులు, కుక్కల రామకృష్ణ, దాసరి తిరుపయ్య, కుక్కల జనకిరాములు తదితరులు ఉన్నారు.

# వనమాకు పట్టం కట్టండి

- పల్లెలు మెరవాలి... ప్రగతి ఆగొద్దు..
- అభివృద్ధికి ఓటెయ్యండి..
- తెలంగాణ గొంతుక కేసీఆర్..
- బి ఆర్ ఎస్ తోనే రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం..
- ఎన్నికల ప్రచారంలో వనమా వెంకటేశ్వరరావు...

భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/పాల్వంచ/నవంబర్ 20/అక్షరంన్యూస్ :

అభివృద్ధి ప్రదాతను పేద ప్రజల ఆపద్బాంధవుడను పిలిస్తే పలికే నాయకుడను ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ తరఫున పోటీ చేస్తున్న తనకు ఓటేసి పట్టం కట్టాలని కొత్తగూడెం నియోజకవర్గ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం పాల్వంచ మండల పరిధిలోని యానం బైలు, కిన్నెరసాని, పూసల తండా, కోడిపుంజుల వాగు, పుల్లాయి గూడెం, పునుకుల, బంజారా కాలనీ, కరకవాగు, సీతారాంపట్నం, ఎస్సీ కాలనీ, ప్రియదర్శిని కాలనీలలో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారాన్ని నిర్వహించేందుకు వెళ్లిన వనమా వెంకటేశ్వరరావుకు ప్రజలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. డప్పు వాయిద్యాలు నృత్యాల మధ్య తోడుకొని వెళ్ళగా వివిధ ప్రాంతాలలో జరిగిన సభల్లో వనమా మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధి అగొద్దోంటే బి ఆర్ ఎస్ గెలవాలన్నారు. ప్రగతిని గెలిపియాలని తద్వారా పల్లెలు మెరుస్తాయన్నారు. అభివృద్ధిని చూసి ఓటేయాలని పిలుపునిచ్చారు. మోసపూరితపు హామీ మాటలతో డబ్బు సంచులతో ప్రజలను మోసం చేసేందుకు వస్తున్న పార్టీలను నమ్మొద్దని సూచించారు. బి ఆర్ స్ పార్టీ తోనే రాష్ట్ర అభివృద్ధి అని తెలంగాణ గొంతుక అయిన కెసిఆర్ తిరిగి మూడోసారి ముఖ్యమంత్రి కావాలని అందుకు తనను ఈ నియోజకవర్గం నుంచి గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు. బిఆర్ఎస్ తోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణను ఉంచేందుకు ముఖ్యమంత్రి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. బి ఆర్ ఎస్ అధికారంలోకి రాగానే 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు 3000 రూపాయల పెన్షన్ను అందించనున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా గ్యాస్ సైతం 400కే ఇవ్వడం జరుగుతుందన్నారు. 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశానని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో బి ఆర్ ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.









# మాయమాటలు చెప్పే కేసీఆర్ ను తరిమేయాలి..పొంగులేటి

- తెలంగాణ ఇచ్చింది సోనియమ్మ,తెచ్చి కాంగ్రెస్..
- విహెచ్ హనుమంతరావు

ఖమ్మం/తల్లాడ నవంబర్ 20 (అక్షరంన్యూస్)
తిరుమలాయపాలెం..తెలంగాణ రాష్ట్రం కోసం 1200వందలమంది విద్యార్థులు ఆత్మ బలిదానాలు చేసుకుంటే చలించిపోయిన కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు సోనియ గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని,తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది, తెచ్చింది మేమె అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వీహెచ్చు హనుమంతరావు అన్నారు.కాంగ్రెస్ పార్టీ పాలేరు ఎమ్మెల్యే అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో కలిసి ఆయన తిరుమలాయపాలెం మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా పొంగులేటి, హనుమంతరావు మాట్లాడుతూ..మాయమాటలు చెప్పి అధికారం చెదక్కించుకునే ముఖ్యమంత్రి కేసీఆర్ ను రాష్ట్ర ప్రజలు ఓటు ద్వారా తరిమికొట్టాలని అన్నారు.గత ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి మీరు గెలిపించిన ఎమ్మెల్యే,



అభివృద్ధి పేరు చెప్పి పార్టీ మారాను అని చెప్పాడు,
మీ గ్రామంలో ఏం అభివృద్ధి చేశాడని అన్నారు.అధికార పార్టీలో చేరి డబుల్ బెడ్ రూం ఇల్లు,దళిత బందు, కొత్త రేషన్ కార్డులు ఎన్ని ఇప్పించడాని ప్రశ్నించారు.ఆయన వ్యక్తిగత స్వలాభం కోసం బీఆర్ఎస్ పార్టీలో చేరి కేసీఆర్ కు తొత్తుగా మారాడని ఆరోపించారు.డబ్బుమదంతో,అధికార మదంతో విర్రవీగుతున్న ఆపద్ధర్మ ప్రభుత్వానికి, ఇందిరమ్మ రాజ్యానికి,ప్రజా పరిపాలన కు యుద్ధం జరుగుతుందని అన్నారు.ఈ యుద్ధం లో ప్రజలు బాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు.రెండు సార్లు తెలంగాణా ప్రజలకు మాయమాటలు చెప్పి కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాడనీ,తెలంగాణా బిడ్డలకు ఇచ్చిన వాగ్దానాలు ఏ వక్కటైన నెరవేర్చలేదని మండిపడ్డారు.కేసీఆర్ మళ్లీ ప్రజాక్షేత్రం లోకి వచ్చి, రెండు పర్యాయాలల్లో అభివృద్ధి చెయ్యలేకపోయాను, ఇప్పుడు మళ్లీ గెలిపిస్తే అద్భుతాలు చేస్తాను మాయమాటలు చెపుతునన్నాడని విమర్శించారు.ఇలాంటి మాయమాటలు చెప్పే కేసీఆర్ ను ప్రజలు నమ్మవద్దని, తెలిపారు.ప్రజాపాలన కోసం, ఇందిరమ్మ రాజ్యం కోసం,మీ శ్రీనన్న గెలుపుకోసం, మీరందరూ యుద్ధం చేసి, హస్తం గుర్తుపై ఓటు వేసి కేసీఆర్ చెంప చెళ్లు మనే సమాధానం చెప్పాలని పొంగులేటి కోరారు.నాయకులు బెల్లం శ్రీనివాస్,ఎంపీపీ బోడ మంగీలాల్, రామసహాయం నరేశ్ రెడ్డి,చావా శివరామకృష్ణ, కొప్పుల అశోక్,శ్యాం సుందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ మద్దతు..డాక్టర్ కెవి కృష్ణారావు

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 20 (అక్షరంన్యూస్)
కూసుమంచి: తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి కృష్ణారావు పాలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి మద్దతుగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ కెసిఆర్ కు రెండు సార్లు అధికారాన్ని కట్టబెట్టిన తెలంగాణ ప్రజల ప్రయోజనాలను గాలికి వదిలేశారు.ఉద్యమకారులను పూర్తిగా విస్మరించారు. కెసిఆర్ పాలనలో లాండ్ మాఫియా, లిక్కర్ మాఫియా, కాళేశ్వరం ప్రాజెక్ట్ మాఫియా, మీషన్ భగరిథ మాఫియా, హరితహారం మాఫియా, మద్యం మాఫియా, డ్రగ్స్ మాఫియా, ఇసుక మాఫియా %డ% పారిశ్రామిక మాఫియా ఈ విధంగా పలు రకాల మాఫియా రూపంలో కెసిఆర్ కుటుంబం తెలంగాణ ఖజానాను ఖాళీ చేసి రాష్ట్రాన్ని 5 లక్షల కోట్ల రూపాయలు అప్పుల పాలు చేశారు. దీని ఫలితంగా ప్రతి పౌరుడి నెత్తిమీద ఒక లక్షా పాతిక వేల రూపాయల అప్పు భారం పడుతుంది. కాబట్టి



తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ కు కృతజ్ఞతగా ప్రజా తెలంగాణ కోసం ప్రతి ఉద్యమకారుడు తనవంతుగా పది ఓట్లు కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు వేపియ్యలని మరియు కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేయాలనీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యమకారుల ఫోరమ్ కన్వీనర్ బచ్చాల పద్మాచారి, జిల్లా ఉద్యమకారుల ఫోరమ్ నాయకులు భూక్యా రాంబాబు నాయక్,భూక్యా శ్రీనివాస్ నాయక్, బట్టు రాజేందర్ నాయక్, బెల్లంకొండ నాగేశ్వరావు,యాదగిరి చారి, సంగయ్య , సైదులు దొడ్డ శ్రీనివాసరెడ్డి, షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# డిసిసిబి డైరెక్టర్, పొంగులేటి ప్రధాన అనుచరుడు మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో..

**ఎంపీటీసీ, వార్డు మెంబర్ బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శి మండల నాయకులు పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక..**

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 20 (అక్షరంన్యూస్)
కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన ఎంపీటీసీ గుగులోత్ గబ్రు నాయక్, వార్డు మెంబర్ గడ్డికొప్పుల నారాయణరెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ లాల్య తండా గ్రామ శాఖ అధ్యక్షులు గుగు లోత్ భద్రయ్య, కార్యదర్శి
భూక్య మంగీలాల్, కామేపల్లి కి చెందిన మాజీ బి ఆర్ ఎస్ కార్యదర్శి ముత్తెబోయిన రామ్మూర్తి , పాప్యా నాయక్, మండలం నాయకులు కాట్రాల వీరబాబు, ఇమ్మడి రామనాదం,తాళ్లూరి కృష్ణ, మొరిమేకల గురవయ్య తో పాటు దాదాపు 50 కుటుంబాలు బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ ఆధ్వర్యంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి కండువా కప్పుకున్నారు.
నిరంకుశత్వ కెసిఆర్ పాలనలో బడుగు బలహీన వర్గాల వారికి, రైతులకు తీరని అన్యాయం జరిగిందని, అదే తరహాలో ఇల్లందు ఎమ్మెల్యే ఒంటెద్దు పోకడలతో విసిగి వేసారి పోయామని, చేరిన వారు ఆవేదన వ్యక్తం చేశారు.



ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమని, ఎవరికి ఏ కష్టం వచ్చినా నా ఇంటి తలుపు తట్టవచ్చని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లాల్య తండా సర్పంచ్ రామచంద్రనాయక్, జక్కుల నాగేశ్వరరావు మొరిమేకల శ్రీను, ఈర్ల సురేష్ రాసాల హనుమంతు, రాసాల రామనాథం తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి నియోజకవర్గంలో గెలుపు మాదే ప్రజలందరి ఆశీర్వాదం మాకే ఉంది..

భాజాపా సత్తుపల్లి నియోజకవర్గ అభ్యర్థి నంబూరి రామలింగేశ్వరరావు
ఖమ్మం/ తల్లాడ నవంబర్ 20 (అక్షరంన్యూస్)
భారతీయ జనతా పార్టీ తల్లాడ మండల శాఖ ఆధ్వర్యంలో జనసేన బలపరిచిన భారతీయ జనతా పార్టీ అభ్యర్థి నంబూరి రామలింగేశ్వర రావు విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం తల్లాడ మండలంలోపలు గ్రామాలలో నూతనకల్ గూడూరు రామచంద్రాపురం బిల్లుపాడు గాంధీనగర్ తండా మంగాపురం పినపాక వెంకటాపురం కేశవాపురం మొద్దునూరు కలకొడుమా కుర్నవల్లి గ్రామాలలో అభ్యర్థి రామలింగేశ్వర రావు జనసేన నాయకులతో కలిసి విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు.ఈ ప్రచార కార్యక్రమంలో అభ్యర్థి నంబూరి రామలింగేశ్వర రావు మాట్లాడుతూ ప్రజలందరకి సమన్యాయం జరగాలంటే బిజెపిని గెలిపించాలని బిజెపికి ఓటు వేయాలని అభ్యర్థిస్తూ రామ మందిరం నిర్మాణం చేసినటువంటి పార్టీ అని నిరుద్యోగులకు ఉద్యోగం ఇచ్చే పార్టీ అని ఇది ప్రజా పార్టీ అని ఇది కుటుంబ పార్టీ కాదని కుటుంబ పార్టీని అంతం చేయాలంటే భాజపాకు ఓటు వేయాలని భాజాపాకు ఓటు ద్వారానే మన పరిపాలనను మనం పరిపాలించుకునే రోజు వస్తుందనిఇది మన అందరి పార్టీ అని నరేంద్ర మోడీ పార్టీ అని ప్రచారం చేస్తూ ఓటర్లను అభ్యర్థిస్తూ కమలం గుర్తుపై మీ ఓటు వేసి అభ్యర్థి అయిన నన్ను గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ
విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో భాజాపా నాయకులు మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావురాయల రమేష్ ఎల్లంకి సుధాకర్, వేముల వెంకటరామయ్య, బత్తుల పవన్ కుమార్, నరుకుల్ల నవీన్, జనసేన నాయకులు తెనాలి దినేష్, వేణు, నూతల అనూష, సంగీతం, సాయి, చందు, వలపుల నాగబాబు, తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం పొంగులేటి పిఆర్ ఓ పై అసత్య వార్తలు ప్రచారం చేస్తున్నారు. ...

ఖమ్మం/తల్లాడ నవంబర్ 20 (అక్షరంన్యూస్)
అతను జాతీయస్థాయి పత్రికలలో పనిచేసిన అ నుభవం గలవాడు. ఒకనాడు ఖమ్మం పోలీస్ బాస్ అతని వార్తలు చూసిబెదిరించడం కూడా జరిగినది.వార్తలు విషయంలోనిక్కచ్చి నిజాయితీ గల వ్యక్తిపొంగులేటి పిఆర్ఓ.. కట్టలు దాచుకున్నట్లుగా వార్తలు ప్రచురిస్తున్నారు. అతనులైసెన్సు లేకోకుండా పత్రికలు నడిపేవారుబెదిరింపులకు పాల్పడితేఎంతవరకు సబబు... మీడియాలోచిన్న పెద్ద తేడా లేకుండా నిబద్ధతతో అందర్నీ కలుపుకొని పోతున్న వ్యక్తిని కించ పరచ దంసరైన పద్ధతి కాదు. మీకు ఆర్ఎన్ఐ లేకుండా ఏపీ టెల్ లేకున్నా మీ పత్రికలను గౌరవించి యాడ్స్ ఇవ్వడం జరుగుతున్నది. ఈ విషయాన్నిమీడియా మిత్రులు గమనించగలరు.. మీరు పేపర్ ఇస్తా రీతిగా మేము పెద్ద చానలు పెద్ద పేపర్ అని చెప్పుకుంటూ మీ కు సరైన డబ్బు రావట్లేదని పి ఆర్ ఓ పై అబండాలు వేయడం సరైన పద్ధతి కాదు.. ప్రతి మీడియా కు చెందిన వ్యక్తి రిజిస్ట్రేషన్.. వ్యక్తుల మనుగడలు.. ఎవరు అక్రమార్కులో ఎరిగిన వ్యక్తి సురేష్ అతను పై వార్తలు రాయలేని వారు కూడా అసత్య ప్రచారాలు చేస్తున్నారు దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాము..

# ఫిర్యాదులపై స్పందించి చర్యలు తీసుకునేందుకు అందుబాటులోకి పోలీస్ అబ్జర్వర్లు..

ఖమ్మం /తల్లాడ నవంబర్ 20( అక్షరంన్యూస్)
అసెంబ్లీ సాధారణ ఎన్నికల దృష్ట్యా ఖమ్మం జిల్లాలోని (ఖమ్మం, పాలేరు) నియోజకవర్గాలకు సంబందించిన ఫిర్యాదులు ఏమైనా ఉన్నట్లైతే తమకు తెలియజేయాలని ఐపిఎస్ అధికారి సాధారణ ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ బ్రిజేష్ కుమార్ రాయ్ , అదేవిధంగా (మధిర,వైరా, సత్తుపల్లి) నియోజకవర్గాలకు సంబందించిన ఫిర్యాదులు ఏమైనా ఉన్నట్లైతే ఐపిఎస్ అధికారి సాధారణ ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ హెచ్.మంజునాథ్ స్వయంగా స్వీకరించడానికి ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలీస్ గెస్ట్ హౌజ్ లో (పాత పోలీస్ కమిషనర్ క్యాంపు ఆఫీస్ జూబ్లీపూరా, ఖమ్మం) అందుబాటులో ఉంటామని సోమవారం ఓ ప్రకటనలో వారు తెలిపారు.
అయా నియోజకవర్గాలకు సంబంధించి తమకు వచ్చే ఫిర్యాదులపై స్పందించి చర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు. ఎవరైనా ఫిర్యాదు చేయదలచిన వారు స్వయంగా గాని లేదా ఫోన్ ద్వారా గాని ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు.( ఖమ్మం, పాలేరు) నియోజకవర్గాలకు సంబందించిన ఫిర్యాదులు
పోలీస్ అబ్జర్వర్ బ్రిజేష్ కుమార్ రాయ్ ఫోన్ నెంబర్ 8919085511 ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని,అలాగే (మధిర,వైరా, సత్తుపల్లి) నియోజకవర్గాలకు సంబందించిన ఫిర్యాదులు ఏమైనా ఉన్నట్లైతే ఐపిఎస్ అధికారి పోలీస్ అబ్జర్వర్ హెచ్.మంజునాథ్ ఫోన్ నెంబరు 6304447259 కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

## 50 ఏండ్ల పాలనలో కాంగ్రెస్ చేసిందేమీ లేదు..!

**తీన్మార్ మల్లన్న పై మండిపడ్డ జడ్పీ చైర్మన్**



హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 20(అక్షరం న్యూస్):
కాంగ్రెస్ 50 ఏళ్ల పాలన కంటే, గత 10 ఏళ్ల బి ఆర్ ఎస్ పాలన మెరుగ్గా ఉందని హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారెపల్లి సుధీర్ కుమార్ అన్నారు. ఆదివారం పొన్నం ప్రభాకర్ ప్రచారంలో తీన్మార్ మల్లన్న మాట్లాడిన వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సోమవారం జడ్పీ చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్టుకు నీళ్లు తెచ్చిన ఘనత బి.ఆర్.ఎస్ పార్టీ దేనని,తెలిసి తెలియని మాటలు మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు. తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ మాట్లాడే పద్ధతి మార్చుకోవాలని సూచించారు.మాకు నోరు ఉందని, మేము మాట్లాడగలమని, సంస్కారంతో కూడిన వ్యాఖ్యలు చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కొల్లగొట్టే వ్యక్తులను, కాంగ్రెస్ నాయకులు పక్కన చేర్చుకొని సతీష్ కుమార్ పై అసత్య ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారని స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమాన్ని ఓర్వలేక, కాంగ్రెస్ పార్టీ దొంగలను, లంగలను తీసుకువచ్చి అబద్దాలు సృష్టిస్తూ లేని పోని ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. తీన్మార్ మల్లన్నకు ఈ ప్రాంతం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. మల్లన్న కి గ్యారెంటీ లేదు.. కాంగ్రెస్ కు గ్యారెంటీ లేదని ఎద్దేవా చేశారు. గ్యారెంటీ లేని వ్యక్తులు, కాంగ్రెస్ పార్టీలో ఉన్నారని పేర్కొన్నారు. తీన్మార్ మల్లన్న ఏ పార్టీ లో ఉంటారో, ఆయనకే తెలియదన్నారు. బిజెపి, బిఎస్పి, ఇప్పుడు కాంగ్రెస్ అంటూ పూటకో పార్టీ మారుతూ, సపోర్ట్ చేస్తున్న మల్లన్న కాంగ్రెస్ ప్రచారంలో బి ఆర్ ఎస్ ను విమర్శించడం విచిత్రంగా ఉందన్నారు.పాలు, నీళ్లు ఏంటో తెలుసుకోవాలని ప్రజలకు సూచించారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను చూసి సతీష్ కుమార్ ను మూడవసారి భారీ మెజార్టీ తో గెలిపించుకోవాలని కోరారు.

# సిసిఐ కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి..మార్కెట్ కమిటీ కార్యదర్శి ఆర్ ప్రసాద్



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 20 (అక్షరంన్యూస్)
తల్లాడలో సిసిఐ కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వైరా మార్కెట్ కమిటీ కార్యదర్శి ఆర్ ప్రసాద్ కోరారు. సోమవారం తల్లాడ లోని భాగ్యలక్ష్మి జిన్నిగ్ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం మార్కెట్కు పత్తిని తీసుకొచ్చిన రైతును బయ్యర్ పీ. శ్రీనివాస్ కార్యదర్శ సన్మానించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన పత్తిని తీసుకువస్తే నిబంధనల ప్రకారం మద్దతు ధర కలుపుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సీనియర్ అసిస్టెంట్ గీతాబాయి, ప్రభుదాసు, పాషా, బీ రయ్య, మిల్లు సిబ్బంది పాల్గొన్నారు.

# యాదవ కురుమల అభివృద్ధిని గుర్తించిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి...

**డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు**



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 20 (అక్షరంన్యూస్)

ఈనెల 22న ఖమ్మం- ఎస్ ఆర్ కన్వెన్షన్ హాలు నందు జరుగు యాదవ కురుమల ఆత్మీయ సమ్మేళనమును జయప్రదం చేయాలని, గతంలో యాదవ కురుమలను గుర్తించి ఫెడరేషన్ ఏర్పాటు చేసి,నిధులు మంజూరు చేసిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం పాండురంగాపురం, జూబ్లీ పుర ప్రాంతాలలో యాదవ కురుమల ఆత్మీయ సమ్మేళనం కొరకు సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వర్లు మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ కార్పొరేషన్ విలీన గ్రామాలలో గొర్రెలకు బదులు పాడి గేదెలు ఇస్తామని ఇచ్చిన హామీతో కెసిఆర్ కు పాలాభిషేకం చేయడం జరిగిందని, కానీ గేదెలు ఇవ్వకపోగా గొర్రెల కొరకు డీడీలు కట్టించుకుని మోసం చేశాడని మాట తప్పిన కేసీఆర్ కు , మాట ఇస్తే కట్టుబడి ప్రాణాల్ని సైతం లెక్కచేయని యాదవ కురుమల సత్తా చూపాల్సిన అవసరం వచ్చిందని, నాడు యాదవ కురుమల అవస్థలు చూసి గొర్రెల సంఘాలుగా గుర్తించి,ఫెడరేషన్ ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వ మేనని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఎన్సీడీసీ పథకాన్ని అడ్డుపెట్టుకొని గొర్రెల పంపిణీ పథకం కింద పేరు మార్చి పథకాన్ని దుర్వినియోగం చేశాడని, మళ్లీ కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ఖమ్మం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత తుమ్మల నాగేశ్వరరావుని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ%శీ% లో కాల్వ నరసింహారావు మూడుముంతల గంగరాజు , బమ్మిడి శ్రీనివాస్, మేడబోయిన చిన్న మల్లేశం పోలునేటి నేటి కృష్ణ, కెంచా సత్యనారాయణ కోటి, మల్లెబోయిన లక్ష్మణ్ జక్కుల ప్రకాష్, ఉదయ్ కుమార్ తోడేటి వెంకన్న బోళ్ల కోటి, పరమేష్, బింగి నాగమ్మ, జట్ట,కృష్ణయ్య దెయ్యాల నాగేశ్వరరావు, మిరాటి బీ రేష్ ఎద్మి రామకృష్ణ, నారి శ్రీను, రేగు రవీందర్, కాటం. సంపత్ బంటు శ్రీశైలం , దెయ్యాల ఐలయ్య,బండ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ లో 80 కుటుంబాలు చేరిక..

- వైరా మున్సిపాలిటీ 8 వార్డు లో 20 కుటుంబాలు చేరిక..
- ఆటో యూనియన్ ఆధ్వర్యంలో 60 కుటుంబాలు బీఆర్ యస్ లో చేరిక..
- పార్టీ కండవ కప్పి ఆహ్వానించిన బాణోత్ మదన్ లాల్



ఖమ్మం/ వైరా నవంబర్ 20 (అక్షరంన్యూస్)

వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ సమక్షంలో సోమవారం 80 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బాణోత్ మదన్ లాల్ వారికి పార్టీ కండవ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డులో జయమ్మ ఆధ్వర్యంలో 20 కుటుంబాలు, కొణిజర్ల ఆటో స్టాండ్ సంబంధించిన 60 కుటుంబాలు బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా బాణోత్ మదన్ లాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కేసీఆర్ సంక్షేమాన్ని వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేసే నన్ను గెలిపించాలని ప్రతి ఇంట కేసీఆర్ సంక్షేమ పథకాలు వివరించాలని తెలిపారు.అన్ని వర్గాల అభివృద్ధి ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేశారు.పార్టీ లోకి వచ్చిన వారికి అండగా ఉంటా అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ రావాలి...



**రాజన్న సిరిసిల్ల/ వీర్నపల్లి మండలం/ నవంబర్ 20 (అక్షరం న్యూస్):**

వనపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో సిరిసిల్ల నియోజకవర్గం అభ్యర్థి కేటీ రామారావును భారీ మెజారిటీతో గెలిపించాలని సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం మరోమారు రావాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి భూల సంతోష్ నాయక్ మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి కేటీఆర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కళావతి సురేష్ నాయక్ జిల్లా జడ్పి కోఆప్షన్ సభ్యుడు చాంద్ పాషా సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, మండల కో ఆప్షన్ సభ్యుడు ఉస్మాన్ యూత్ మండల అధ్యక్షుడు దేవరాజు, హిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల నేపథ్యంలో శాంతియుత వాతావరణంలే ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలి

**పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు..ఏఎస్ఐ కిషన్ రావు**

రాజన్న సిరిసిల్ల జిల్లా /వీర్నపల్లి మండలం/నవంబర్19(అక్షరం న్యూస్): గర్జనపల్లి గ్రామం ఎస్సై నవత ఆధ్వర్యంలో ప్రజలు కు గ్రామస్తులకు యువకులకు ఎన్నికల నేపథ్యంలో శాంతియుత వాతావరణంలే ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలి ఫేస్బుక్ ట్విట్టర్ వాట్సప్ లలో పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని ఏఎస్ఐ కిషన్ రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అక్కడ ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భుల శ్రీనివాసన్, యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొంగు తిరుపతి, కాంతయ్య ,మల్లేశం, తిరుపతి, గ్రామ యువకులు కానిస్టేబుల్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ అభ్యర్థి మాచర్ల భారతి తల్లాల్లో విత్రృత ప్రచారం..



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 20 (అక్షరంన్యూస్)

సిపిఎం పార్టీ సత్తుపల్లి నియోజకవర్గం అభ్యర్థి మాచర్ల భారతి తల్లాడలో విస్తృతంగా పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా మాచర్ల భారతి మాట్లాడుతూ ప్రస్తుతం పోటీలో ఉన్న బిఆర్ఎస్, కాంగ్రెస్ బిజెపి అభ్యర్థులకు ఆమె ఒక సవాలు విసిరారు. ప్రస్తుతం మీరు ఇస్తున్న హామీలన్నీ బాగానే ఉన్నాయి కానీ వీటితో పాటు ప్రజలకు ఇంకొక హామీ కూడా కోరుకుంటున్నారు. అది ఏమిటో అనుకుంటున్నారా ఆ విషయం మీరిచ్చే హామీలతో పాటు మీరు ఏ పార్టీ అయితే గెలుస్తారో ఆ పార్టీ తరఫున నిలకడగా ఐదు సంవత్సరాలు ఉండి ప్రజల పక్షాన ఉండగలుగుతారా అని ఆమె సవాల్ విసిరారు. అంతేకాకుండా ప్రజల పక్షన విద్యార్థి యువజనల పాట్ల రైతులు వ్యవసాయ కూలీలు యువతీ యువకుల సమస్యల పట్ల 24 గంటలు స్పందించే సిపిఎం పార్టీకి అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ మాదినేని రమేష్, మండల కార్యదర్శి అయినల రామలింగేశ్వర రావు, సీనియర్ నాయకులు శీలం సత్యనారాయణ రెడ్డి, మండల నాయకులు శీలం పకీరమ్మ, తమ్మిశెట్టి నాగమణి, చల్ల నాగేశ్వరావు, సత్తెనపల్లి నరేష్, మస్తాన్, నల్లమోతు మోహన్, రావు పులి వెంకట నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను,మేనిఫెస్టోను గడపగడపకు తీసుకువెళ్లాలి..

- ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కర్ణాటకలో మాదిరిగానే తెలంగాణలో మేనిఫెస్టో అమలు చేస్తాం.
- ఎం. రూపకళా, శాసన సభ్యురాలు, కోలార్ గోల్డ్ నియోజకవర్గం, కర్ణాటక రాష్ట్రం




**కరీంనగర్ జిల్లా బ్యూరో,20 నవంబర్ (అక్షరం న్యూస్):**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు పరుస్తామని కర్ణాటక రాష్ట్రంలోని కోలార్ గోల్డ్ ఫీల్డ్ నియోజకవర్గం శాసన సభ్యురాలు ఎం రూపకళ అన్నారు, జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో శ్రీను సైన్యం కో ఆర్డినేటర్స్ పవన్, ఖిజర్ లు ఏర్పాటుచేసిన నగరంలోని 60 డివిజన్లకు సంబంధించి డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, కర్ణాటక రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లో మేనిఫెస్టోలోని అంశాలు అమలు చేస్తున్నామని, అలాగే తెలంగాణ రాష్ట్రంలో కూడా అమలుచేస్తామని, కర్ణాటక లో పెట్టిన మాదిరిగానే తెలంగాణలో మేనిఫెస్టో పెట్టడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలు అయినా మహా లక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం,చేయూత,గ్యారంటీలను మేనిఫెస్టోను గడపగడపకు తీసుకువెళ్లాలని, దీన్ని సోషల్ మీడియా ద్వారా ఉదృతంగా ప్రచారం చేయాలని, స్థానికంగా ఉన్న సమస్యలను గుర్తించి, ప్రభుత్వం ఏర్పడిన వెంటనే, పరిష్కరిస్తామని ప్రజలకు వివరించాలని, కాంగ్రెస్ పార్టీ గెలవాలి పేద ప్రజలు బాగుపడాలి అన్నారు.

# దమ్ముంటే దళితుల పేరు చెప్పకుండా బిఆర్ఎస్ పార్టీ గెలవాలి

**తెలంగాణ అంబేద్కర్ సంఘ కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి అమర్ నాథ్**



కరీంనగర్ జిల్లా బ్యూరో,20 నవంబర్ (అక్షరం న్యూస్):

తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ బిఆర్ఎస్ పార్టీ దళితుల పేరు చెప్పి దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి దళితులకు ప్రతి కుటుంబానికి మూడు ఎకరాల వ్యవసాయ భూమి ఇస్తానని ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తానని నిధులు నియామకాలు చేపడతానని చెప్పి దళితులను మోసం చేసి అధికారం లోకి వచ్చి బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పుడు జరగబోయే ఎన్నికల్లో మళ్లీ దళితుల పేరు చెప్పుకుంటూ దళిత బంధువు ఇస్తానని చెప్పుకుంటూ వారు పబ్బం గడుపుతున్నారు. అమాయకులైనటువంటి నా దళితుల్ని మోసం చేసి మళ్లీ అధికారంలోకి రావడం కొరకు శత విధాల ప్రయత్నం చేస్తున్నటువంటి బిఆర్ఎస్ పార్టీకి దళితులు తగిన బుద్ధి చెప్పాలని, బిఆర్ఎస్ పార్టీ ఇస్తున్నటువంటి దళిత బంధు అనుటకు ఏ కోణంలో ఆ పేరు కరెక్ట్ కాదని, నా దళిత బంధువులందరికీ ఇచ్చేటువంటి పతక మైతేనే దానిని దళిత బంధువు అంటారని బిఆర్ఎస్ పార్టీ ఇచ్చే దళిత బంధు పథకం కేవలం వారి కార్యకర్తలకు మాత్రమే ఇచ్చే పార్టీని దానిని దళిత బంధు అనరాదని దానిని బిఆర్ఎస్ పార్టీ బందు అనడం న్యాయంగా ఉంటదని, అంటారని దళితులను మోసం చేస్తే కొరకే అది దళిత బంధువు అని వారి ఓట్లు సాధించి మళ్లీ ఒకసారి మోసం చేస్తానన్న ఉద్దేశంతోనే కెసిఆర్ ఈ దళిత బంధు అని దానికి పేరు పెట్టడం జరిగింది. నిజానికి విషయంపై వివిధ రాజకీయ పార్టీలు, రాష్ట్ర స్థాయి దళిత సంఘాలు బి ఆర్ఎస్ పార్టీ మీద ఎన్నికల కమిషన్కు మరియు హైకోర్టులో కేసు వేసే అవసరం ఉందని ఈ సందర్భంగా ఈ పథకాన్ని చూసి దళితులు ఎవరు మోసపోవద్దని అది కేవలం బి ఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఇస్తారని దాని కొరకు వివిధ రాజకీయ పార్టీలో ఉన్నటువంటి దళితులకు ఈ బంధు వర్తించద ని వారు వీరికి ఇవ్వరని దళితులు గ్రహించాలని వారు దళిత సమాజానికి బిఆర్ఎస్ పార్టీ దళితులకు క్షమాపణ చెప్పాలని తెలంగాణ, దళితుల మీద చిత్తశుద్ధి ఉంటే బి ఆర్ఎస్ పార్టీ దళిత బంధు అన్ని రాజకీయ పార్టీలలో ఉన్నటువంటి దళితుల అందరికీ ఇస్తామని ప్రకటన చేయాలని అంబేద్కర్ సంఘం కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి అమర్ నాథ్ పార్టీని డిమాండ్ చేయడం జరిగింది.

# "108" వాహనంలో ప్రసవం

**తల్లి, బిడ్డ క్షేమం**



హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 20 (అక్షరం న్యూస్):

అంబులెన్స్ లో ఓ గర్భిణీ పండంటి బిడ్డకి జన్మనిచ్చిన ఘటన సోమవారం కొత్తకొండ గ్రామంలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామానికి చెందిన అరికెల్ల లక్ష్మీ అనే గర్భిణీకి నెలలు నిండాయి. ఈ క్రమంలో సోమవారం ఉదయం పురుటి నొప్పులు వచ్చాయి. అందుబాటులో ఎలాంటి వాహనాలు లేకపోవడంతో 108 అంబులెన్సుకు సమాచారం ఇచ్చారు. 108 లో గర్భిణీని ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యలో ప్రసవం జరిగి, లక్ష్మీ ఆడబిడ్డకు జన్మనిచ్చింది. 108 లో ప్రసవం సురక్షితంగా జరగడంతో 108 సిబ్బంది ఈఎంటీ పులి శ్రీధర్ కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం అదే అంబులెన్స్ లో తల్లి, శిశువును సురక్షితంగా హుజురాబాద్ ప్రభుత్వ అసుపత్రి కి తీసుకెళ్లగా వైద్యులు వైద్య పరీక్షలు చేయగా తల్లీ బిడ్డలు ఆరోగ్యవంతంగా ఉన్నట్లు తెలిపారు. గర్భిణీ పురిటి నొప్పులు ఎక్కువ అవుతున్నాయని గమనించి అంబులెన్సులోనే సమయస్ఫూర్తితో ప్రసవం చేసిన సిబ్బందిని పలువురు అభినందించారు.

# పొన్నం ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ముదిరాజులు...



కరీంనగర్/సైదాపూర్, నవంబర్20 (అక్షరం న్యూస్ ): హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి,మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ సమక్షం లో సైదాపూర్ ముదిరాజ్ సంఘ అధ్యక్షులు నెల్లి రావుులు, గొుళ్ళ సాంయ్య్య, నెల్లి సదానందం,గుళ్ళ రమేష్,బోళ్ల దేవరాజ్,నెల్లి శంకర్,బోళ్ల హరీష్,గుళ్ళ హరీష్,మద్దిరాజు,బోళ్ల శ్రీకాంత్,గుళ్ళ సురేష్,కాంగ్రెస్ పార్టీ లో చేరారు.పొన్నం ప్రభాకర్ ముదిరాజులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.ఇక్కడ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కర్నకంటి మంజుల రెడ్డి,సైదాపూర్ మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు,ముదిరాజ్ సంఘ నాయకులు,సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## తెలంగాణాకు దారి కేసీఆర్ చూపిస్తే.. నేడు ఢిల్లీ గద్దలు వచ్చి వాలాలని చూస్తున్నాయి...

- ఆగం కాకండి..ఆలోచించండి..
- పనిచేసే బి.ఆర్.ఎస్.ప్రభుత్వానికి మద్దతు తెలపండి..
- బి.ఆర్.ఎస్.పార్టీ అభ్యర్థి,ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి.



పరకాల/ హనుమకొండ/ నవంబర్ 20,అక్షరం న్యూస్.

తెలంగాణలో అమలులో ఉన్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బి.ఆర్.ఎస్ ప్రభుత్వమే రావాలని పరకాల బి.ఆర్.ఎస్.పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం నడికూడ మండలం కంటాత్మకూర్, రామకృష్ణాపురం గ్రామలలో అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ దేశంలోని పేదలకు సంక్షేమ ఫలాలు అందాలి. వ్యవసాయం, పారిశ్రామికం అభివృద్ధి చెందాలి.. భారత్‌ను ప్రపంచ ఆహార మార్కెట్‌గా మార్చాలన్నదే కేసీఆర్ సంకల్పమని అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో తమదే విజయమని, ఖచ్చితంగా అధికారంలోకి వస్తామని, మూడోసారి కేసీఆర్ ముఖ్యంమత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. పదేండ్ల బి.ఆర్.ఎస్.ప్రభుత్వ పాలనలో తెలంగాణ సుభిక్షంగా ఉందని అన్నారు. ప్రతి పక్షాల మాటలను నమ్మి ప్రజలు మోసపొవద్దని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ముఖ్యమంత్రి ఎవరనేది వారికే స్పష్టత లేదన్నారు. ఆరు నెలలకు ఒక సీఎం మారుతాడని అలాంటి కాంగ్రెస్ పార్టీని ఇంటింటి పంపించాలని కోరారు. టీఆర్ఎస్ పార్టీ పెట్టి 14 ఏండ్లు కొట్లాడితే తెలంగాణ వచ్చింది. ఈ 14 సంవత్సరాల్లో కూడా తెలంగాణ ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. టీఆర్ఎస్ పార్టీని చీల్చేందుకు కుట్రలు చేసింది. తెలంగాణ వచ్చినంక బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చింది. ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసింది. విధి వంచితులకు రూ.2 వేల ఆసరా పెన్షన్‌లు ఇస్తున్నం. లక్షల మందికి కంటి వెలుగు కార్యక్రమం కింద కంటి పరీక్షలు చేసినం. ప్రభుత్వ దవాఖానల పుట్టిన పిల్లలకు కేసీఆర్ కిట్ ఇస్తున్నం. అబ్బాయి పుడితే రూ.12 వేలు, అమ్మాయి పుడితే రూ.13 వేలు ఇస్తున్నాము, ఆడపిల్ల పెండ్లికి కళ్యాణలక్ష్మి పేరుతోటి లక్ష రూపాయలిస్తున్నం. చేనేత కార్మికులకు 50 శాతం ధరకే నూలు, రంగులు ఇచ్చి ఆదుకుంటున్నం. గీత కార్మికులను ఆదుకుంటున్నం. ముదిరాజ్ బిడ్డలను, చేపలు పట్టే గంగపుత్రులను కాపాడుకుంటున్నం,యాదవ సోదరులకు లక్షలాదిగా గొర్రెలను పంపిణీ చేసినం. రైతులపై పన్నులు వేయడం లేదు. రైతుబంధు ఇస్తున్నం. కరెంటు ఇస్తున్నం. రైతు చనిపోతే రూ.5 లక్షల బీమా ఇస్తున్నం. రైతులు పండించిన వడ్లను ప్రభుత్వమే కొంటున్నది. ఇవన్నీ మీరు గమనించాలె' అని ఎమ్మెల్యే కోరారు.50 ఏండ్ల కాంగ్రెస్ పాలనల తెలంగాణాకు ఎంత అన్యాయం జరిగిందో,ఎలా ఉంధో గుర్తు చేసుకోవాలని అన్నారు.ఆగంకాకండి ఓటు వేసే ముందు 10 ఏండ్లు బి.ఆర్.ఎస్.ప్రభుత్వం చేసిన అభివృద్ధి,సంక్షేమాన్ని గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బి.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి తోనే యువతకు భవిష్యత్ -మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి...



హనుమకొండ/అత్మకూర్, నవంబర్ 29,అక్షరం న్యూస్.

బిజెపి పార్టీతోనే యువతకు బంగారు భవిష్యత్తు అని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి అన్నారు. సోమవారం పరకాల నియోజకవర్గం లోని ఆత్మకూర్ మండలానికి చెందిన ముదిరాజ్ సంఘం యూత్ ప్రెసిడెంట్, బిఆర్ఎస్ నాయకులు గుండెబోయిన మధు ఆధ్వర్యంలో గుండెబోయిన అజయ్, భాష బోయిన రాజేందర్ ,బయ్య శ్రీకాంత్ ,మౌటమ్ శ్రీకాంత్ ,నాగెల్లి శ్యామ్ , చిరంజీవి ,నాగరాజు ప్రశాంత్, మధుకర్ రాకేష్ రాంబాబు, కరుణాకర్, రంజిత్ లు కాంగ్రెస్ , బిఆర్ఎస్ పార్టీ లకు రాజీనామా చేసి బిజెపి లో చేరారు. వారికి మాజీ ఎమ్మెల్యే మొలుగూరి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను చూసి యువకులు ఆకర్షితులవుతున్నారని అన్నారు. రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రి పరకాల నియోజవర్గంలో బీసీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళి ప్రసాద్ ల గెలుపు కై ప్రతి కార్యకర్త ఓటరు ఇంటింటికి వెళ్లి బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను తెలుపుతూ.. బిజెపి చేసి సంక్షేమ పథకాలను ప్రచారం చేసి బిజెపి పార్టీ నీ భారీ మెజార్టీ తో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చల్లా అంటే అభివృద్ధి...

### వెల్లంపల్లిలో ప్రచారం నిర్వహించిన ఎమ్మేల్యే చల్లా సతీమణి జ్యోతి.

పరకాల/ హనుమకొండ/ నవంబర్ 20,అక్షరం న్యూస్.



తొమ్మిదేండ్లలో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పరకాల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి శ్రీమతి చల్లా జ్యోతి అన్నారు. సోమవారం పరకాల మండలం అలియాబాద్, వెల్లంపల్లి గ్రామలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహిళలు మంగళ హారతులతో బ్రహ్మరథం పట్టారు.ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే రాష్ట్రం చీకటి అవుతుందని, మళ్లీ పాతరోజులు వస్తాయన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మవద్దన్నారు. పరకాల నియోజకవర్గం ఇప్పటికే ఎంతో అభివృద్ధి చెందిందని, మూడోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని, మంచి వ్యక్తి ధర్మారెడ్డిని మరోసారి ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, గ్రామ ముఖ్య నాయకులు, నాయకులు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మరెడ్డికి ఓటు అడిగే నైతిక హక్కు లేదు...

- రేడ్డి ఎమ్మెల్యే అభ్యర్థులతో బీసీ బిడ్డకు పోటీ....
- బిజెపి గెలుస్తుంది డబుల్ ఇంజన్ సర్కార్ వస్తుంది...
- వరి పండించిన రైతులకు బిజెపి 3100 మద్దతు ధర....
- బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం బిజెపి..
- అన్ని సర్వేలు బిజెపి వైపు.....
- బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళి ప్రసాద్..




పరకాల/ హనుమకొండ/ నవంబర్ 20,అక్షరం న్యూస్.

అత్యధిక స్థానాలు గెలుపొందేది బిజెపి పార్టీ అని అన్ని సర్వేలు బిజెపి వైపే ఉన్నాయని పరకాల బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళి ప్రసాద్ రావు అన్నారు. సోమవారం పరకాల పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, పరకాల బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళి ప్రసాద్ రావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కాళీ ప్రసాద్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఉన్నతికి మాటపై కట్టుబడి ఉన్న ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం అని, మాదిగ రిజర్వేషన్ కోసం నరేంద్ర మోడీ హైదరాబాద్ కు వచ్చి మందకృష్ణ మాదిగకు మాట ఇచ్చాడని, దళిత బిడ్డలు అందరు బిజెపితోనే ఉన్నారని బిజెపి గెలుపుకై మందకృష్ణ మాదిగ ఆదేశం మేరకు దళిత వర్గాలు అందరూ బిజెపికి సపోర్ట్ చేస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ దళితులను మోసం చేసిన పార్టీ అని కెసిఆర్ దళిత ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేసిన విషయం ఎవరు మర్చిపోలేదని ఎద్దేవ చేశారు. బిఆర్ఎస్ గెలిస్తే వెలమాలు, కాంగ్రెస్ గెలిస్తే రెడ్డిలు ముఖ్యమంత్రి అయితారు కానీ ఒక బీజేపీకి పార్టీ గెలిస్తే మాత్రం బీసీ బిడ్డ ముఖ్యమంత్రి అవుతాడని అన్నారు. నిరుద్యోగులకు, యువతకు అండగా ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. పరకాల బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లకు ఓటు అడిగే నైతిక హక్కు లేదని ఓట్లు మావి పోరాటం మాది అధికార మాత్రం వెలమలు రెడ్లు అనుభవిస్తున్నరని ఇక బడుగు బలహీన వర్గాల పార్టీ బిజెపి పార్టీ భారీ మెజారితో గెలుస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీది గ్రాఫ్ పెరిగి పెరిగి ఒకేసారి కింద పడ్డదని, బిఆర్ఎస్, కాంగ్రెస్ రోజు దగ్గర పడిపోయానని, రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీ ఘనవిజయం సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దేవునూరి మేఘనాథ్, ఆర్పీ జయంత్ లాల్, దుబాసి వెంకటస్వామి, బెజ్జంకి పూర్ణ చారి ,మేకల రాజవీరు, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సరైన నాయకుడిని ఎన్నికుంటేనే రాష్ట్ర అభివృద్ధి

### 55 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ ఏం చేసింది

### మానకొండూర్‌లో ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్



కరీంనగర్, నవంబర్20(అక్షరం న్యూస్.

మానకొండూర్: దేశానికి స్వాతంత్ర్య వచ్చి 75 ఏండ్లు పూర్తయిన రావాల్సినంత ప్రజాస్వామ్య పరిణతి రాలేదని సీఎం కేసీఆర్ అన్నారు. ప్రజాస్వామ్య పరిణతి వచ్చినప్పుడే ప్రజలకు మేలు జరుగుతదని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మానకొండూర్‌లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ ప్రసంగించారు. ఎన్నికలు వచ్చినప్పుడు ప్రజలు ఆగమాగం కావద్దని అన్నారు. ఓటేసుడుతోటే దుకాణం ఒడిసిపోదని, అక్కడే కథ మొదలైతదని చెప్పారు. మీరు గెలిపించిన ఎమ్మెల్యే వెనుక ఉన్న పార్టీ అధికారంలోకి వస్తదని చెప్పారు. కాబట్టి బాగా ఆలోచించి ఆచీతూచీ ఓటేయాలని సూచించారు. 'దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు పూర్తయినా రావాల్సినంత ప్రజాస్వామ్య పరిణతి రాలేదు. ప్రజాస్వామ్య పరిణతి వచ్చినప్పుడే ప్రజలకు మేలు జరుగుతది. విచక్షణతోటి బాగా ఆలోచించి మంచి అభ్యర్థికి, మంచి పార్టీకి ఓటెయ్యాలి. మాయ మాటలు నమ్మి ఆషామాషీగా ఓటు వేయొద్దు. అమెరికా లాంటి దేశాల్లో ఇట్ల సభలు పెట్టి ఓట్లడుగరు. టీవీలల్లనే ప్రచారం చేస్తరు. మన దేశంల కూడా ఆ రోజులు రావాలె. ఏ పార్టీకి ఓటేస్తే మంచి జరుగుతది.. ఏ పార్టీకి ఓటేస్తే చెడు జరుగుతది..? అనేది ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటు వేయగలగాలె. ప్రజలకు ఉన్న ఒకే ఆయుధం ఓటు. ఆ ఓటును సక్రమంగా వినియోగించుకోవాలె' అని సీఎం చెప్పారు. 'పార్టీల చరిత్ర, నడవడిక చూసి ఓటు వేయాలె. బీఆర్ఎస్ పార్టీ చరిత్ర ఏందో మీకు తెలుసు. బీఆర్ఎస్ పార్టీ పుట్టిందే తెలంగాణ ప్రజల కోసం. తెలంగాణ అభివృద్ధి కోసం. తెలంగాణ ఏర్పాటైనంక బీఆర్ఎస్ పార్టీ ఎంత బాగా అభివృద్ధి చేసిందో మీరందరూ చూస్తున్నరు. మరె 50 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఏం చేసింది..? అడుగడుగునా తెలంగాణను మోసం చేసింది. కాంగ్రెస్ పాలనలో ఎక్కడ చూసిన కరువు కాటకాలే ఉండె. పత్తికాయలు పగిలినట్లు రైతులు గుండెలు పగిలి చనిపోయింద్రు. అదీ కాంగ్రెస్ పరిపాలన' అని సీఎం ఎద్దేవా చేశారు.

కాంగ్రెస్ పరిపాలనలో పత్తికాయలు పగిలినట్లు రైతుల గుండెలు పగిలి ఆత్మహత్య చేసుకున్నారని ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారు. మానకొండూరు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని రసమయి బాలకిషన్‌కు మద్దతుగా ప్రసంగించారు. బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ ప్రజలు, హక్కుల కోసం. ఈ రాష్ట్రాన్ని 50 ఏండ్లు పాలించింది కాంగ్రెస్ పార్టీ. ఇల్లంతకుంటతో పాటు పలు మండలాల్లో పత్తి కాయ పగిలినట్లు మావోళ్లు గుండెలు పగిలిపోయి చనిపోయారని బాలకిషన్ గుర్తు చేశారు. పత్తికాయలు పగిలినట్టు రైతుల గుండెలు పగిలి ఆత్మహత్య చేసుకున్నది అప్పులపాలైంది కాంగ్రెస్ రాజ్యంలో అని కేసీఆర్ తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం తెస్తామని అంటున్నారు. అన్నమే లేకుండే.. తిన్నోడు తిన్నడు తిననోడు తినలేదు. ఇందిరమ్మ రాజ్యం బాగుంటే ఎన్టీ రామరావు పార్టీ ఎందుకు పెట్టాల్సి వచ్చింది. ఇందిరామ్మ రాజ్యం బాగుంటే.. ఎన్టీ రామారావు 2 రూపాయాలకే కిలో బియ్యం ఎందుకు పెట్టాల్సి వచ్చింది. ఇవన్నీ ఆలోచించాలి. ఆ బియ్యం పెట్టిన తర్వాత పేదల కడుపు నిండింది. అప్పటిదాకా సగం తిని సగం పడుకున్న వాళ్లు ఉండ్రి. ఇది నిజం కదా..? ఇందిరమ్మ రాజ్యం సక్కగా ఉంటే హైదరాబాద్, బొంబై, భీవండి ఎందుకు వలసపోయారు. కూలినాలీ చేసుకునే గతి ఎందుకు పట్టింది. ఇందిరమ్మ రాజ్యం అంటే ఎమర్జెన్సీ. అందర్నీ పట్టుకుపోయి జైల్లో వేసుడు. ప్రభుత్వాలు కూలగొట్టుడు. అది ఇందిరమ్మ రాజ్యం అంటే. ఉన్నోడు ఉండే లేనోడు లేకనే ఉండే. మళ్లా ఆ రాజ్యం తెస్తమని మాట్లాడుతున్నారు ఎవర్ని గోల్ చేయడానికి. ఉన్న తెలంగాణను ఊడగొట్టింది ఇదే కాంగ్రెస్ పార్టీ కదా..? 58 ఏండ్లు కొట్లాడి బయటపడ్డాం. ఎంతో గోస పోసుకున్నారు. ఇల్లంతకుంటలో నా క్లాస్‌మేట్స్, స్నేహితులు ఉండే, సిద్దిపేటలో చదివినోళ్లు. పెళ్లిళ్లకు కూడా వచ్చాను. ఎక్కడ చూసినా దుబ్బలే ఉండే. ఏం లేకుండే, మన్ను కూడా లేకుండే, బతక లేకుండా ఉండే. వానాకాలం పంట పండితే పండినట్టు. చివరకు గడ్డి లేక పశువులను అమ్ముకున్న దయనీయ పరిస్థితి అని కేసీఆర్ పేర్కొన్నారు.

## ఇరవై ఏండ్ల కింద ఎట్లుంది, ఇప్పుడెట్లుంది : బోయినపల్లి వినోద్ కుమార్

కరీంనగర్, నవంబర్20అక్షరం న్యూస్

ఇరవై ఏండ్ల కింద తెలంగాణ ఎట్లా ఉండేది, ఇప్పుడు ఎలా ఉందో ప్రజలు ఆలోచన చేయాలని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. సోమవారం మానకొండూరు నియోజకవర్గంలో నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం సాధించాక ముఖ్యంగా నీరు, కరెంట్ వంటి సమస్యలను సీఎం కేసీఆర్ ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ దేశంలోనే తెలంగాణను ఎంతో అభివృద్ధి చేశారన్నారు. తెలంగాణ తెస్తామని మాట తెచ్చినం. ఇరవై నాలుగు గంటలు కరెంట్ ఇస్తామని చెప్పి ఇచ్చినం. కోటి ఎకరాలకు సాగు నీరందించి కేసీఆర్ చరిత్ర సృష్టించారన్నారు. రాష్ట్రాన్ని ఇంకా మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. అందుకు వచ్చే ఎన్నికల్లో మానకొండూరులో రసమయి బాలకిషన్‌ను, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని మరోసారి ఆశీర్వదించాలన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609